ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-6-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 133 పేజీలు: 8+4 వెల: 6.50

## నేటి నుంచి ప్రధాని విదేశ పర్యటన
5లో

## కేన్సర్ మందులు, వ్యాక్సిన్లపై ధరలు 50 శాతం పెంపు



శుక్రవారం విశాఖలో 'డిజి100ఎక్స్ ఆంధ్రప్రదేశ్' ముగింపు సదస్సులో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

# వికసిత్ భారత్‌కు నైపుణ్యమే పునాది

## యువతకు అవకాశాల కోసం 22 పారిశ్రామిక క్లస్టర్లు: మంత్రి లోకేష్

**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త:** వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, నైపుణ్యం కలిగిన మానవ వనరుల ద్వారానే దేశం, రాష్ట్రం పోటీ సామర్థ్యాన్ని పెంచుకోగలవని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్లో నిర్వహించిన 'డీజీ 100ఎక్స్ ఆంధ్రప్రదేశ్' సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రపంచం వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిశ్రమల స్వరూ పాన్ని మార్చేస్తోందని మంత్రి తెలిపారు. భూమి, సహజ వనరులు లేదా మూలధనం >>2

# 2047కు స్వర్ణాంధ్ర సాధన

### ఎమ్మెల్యేలు ప్రజా సేవకులే.. పెత్తందారులు కాదు
### ఎవరు తప్పు చేసినా వదలను..
### ప్రధాని మోడీ, పవన్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం
### రెండేళ్ల విజయోత్సవ సభలో సిఎం చంద్రబాబు



విజయోత్సవ సభకు పెద్దఎత్తున హాజరైన ప్రజలు



శుక్రవారం తిరుపతిలో జరిగిన రెండేళ్ల విజయోత్సవ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు, కూటమి నేతలు

**తిరుపతి,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ప్రతినిధులు పెత్తందార్లుగా కాకుండా ప్రజా సేవకులుగా మెలగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సరిగ్గా రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటైందని, ప్రధాని మోదీ, జనసేనాని పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని ఇచ్చిన పిలుపునకు రాష్ట్ర ప్రజలు మద్దతు పలికారన్నారు. 57శాతం ఓట్ షేర్‌తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని సిఎం అన్నారు. 164 సీట్లతో ఎన్‌డిఎకు అధికారాన్ని అందించారని, 2024 ఫలితాలను గెలుపుగా కాదు రాష్ట్రపుఃనర్నిర్మాణానికి అప్పజెప్పిన బాధ్యతగా భావించి సేవ చేస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుపతి రూరల్ చంద్రగిరి నియోజకవర్గం దామినేడులో రెండేళ్ల పాలనపై జరిగిన విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌కల్యాణ్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, అనిత, అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, పార్థసారధి ఇతర మంత్రులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 2019-24 మధ్య కాలంలో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారని, అన్నీ >>2

# ఎపి పోలీసుకు జాతీయ గుర్తింపు

**విజయవాడ,జూన్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పోలీసులకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి దేశవ్యాప్తంగా కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గుర్తింపుగా కేంద్రవిదేశాంగ మంత్రిత్వశాఖ ఏపీ పోలీస్ విభాగానికి ప్రతిష్టాత్మక 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ ఫర్ స్టేట్ పోలీస్' పురస్కారాన్ని ప్రకటించింది. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పాస్‌పోర్టు సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సరికొత్త రికార్డు సృష్టించింది. పాస్‌పోర్ట్ దరఖాస్తుల పరిశీలన, పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసినందుకు ఏపీ పోలీసులకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది.ఈనెల 19న ఢిల్లీలో వైభవంగా జరగనున్న 'పాస్‌పోర్ట్ సేవాదివస్-2026'సందర్భంగా కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చేతుల మీదుగా డిజిపి హరీష్ కుమార్ గుప్తా పురస్కారాన్ని అందుకోనున్నారు. పాస్‌పోర్ట్ సేవా దివస్, పాస్‌పోర్ట్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ కార్యక్రమాలకు ఏపీ పోలీస్ శాఖను ప్రత్యేకంగా ఆహ్వా నించారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను కార్యక్రమానికి హాజరుకావాలని విదేశాంగ >>2

# రాష్ట్రమంతా తెరచుకొన్న బడులు



## అకడమిక్ క్యాలెండర్ విడుదల చేసిన విద్యాశాఖ

**విజయవాడ,జూన్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పాఠశాలల అనంతరం శుక్రవారం తెరుచుకున్నాయి. పాఠశాలలు పునః ప్రారంభ సందర్భంగా విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్వాగతం పలికారు.ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ సైతం విద్యార్థులకు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.బడి తెరచిన వెంటనే రెండవ శనివారం,ఆదివారం శెలవులు కావడంతో తొలి రోజు ఆయా పాఠశాలల్లో హాజరు శాతం తక్కువగా ఉంది.ఇక ఏపీ విద్యాశాఖ ఇప్పటికే అకడమిక్ క్యాలెండర్ విడుదల చేసింది. ఈ అకడమిక్ క్యాలెండర్‌లో ఈ విద్యా సంవత్సరంలో ఎన్నిరోజులు పాఠశాలలు పనిచేస్తాయి, ఎన్ని రోజులు సెలవులు ఉంటాయి, ఏ పండుగకు ఎన్ని రోజులు హాలీడేస్ వస్తాయనే వివరాలను పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 229 రోజులు పాఠశాలలు పని చేయనున్నాయి.అలాగే 87 రోజులు సెలవులు >>2

## గ్రామ సమస్యలను అక్కడే పరిష్కరించాలి: డి.సిఎం పవన్
2లో

## లక్ష కోట్లతో మిషన్ రాయలసీమ : మంత్రి లోకేష్

### రాష్ట్రానికి సంపద సృష్టిలో కలిసి పనిచేస్తున్నాం: బిజెపి చీఫ్ మాధవ్



# 2047కు స్వర్ణాంధ్ర సాధన

>> తాకట్టుపెట్టి అప్పులపాల్జేశారని అన్నారు. అలాంటి సమయంలో రాష్ట్రప్రజలు మంచి కోసం ఎన్‌డిఎ కూటమి పార్టీల అవసరాన్ని గుర్తించి ఓటేశారన్నారు. రెండేళ్ళలో పజల నమ్మకాన్ని పొందామని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామన్నారు.
గడచిన రెండేళ్ళలో ఎంతో చేశామని, మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తోందని, కేంద్ర సాయాన్ని, ప్రధాని మోదీ చేయూతను మరువలేమన్నారు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గెలుపుగా గాకుండా బాధ్యతగా భావిస్తూ పాలన మొదలు పెట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనపై ప్రజల్లో నమ్మకం కలిగింది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన కొనసాగిస్తామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో జరుగుతున్న కుట్రలపైనా అప్రమత్తంగా ఉండాలని సీఎం హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టే సమయానికి అన్ని రంగాల్లో సంక్షోభంవ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని,2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం 10 లక్షల కోట్ల అప్పుతో ముగిసిందన్నారు. కేంద్ర పథకాలను, సాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారని, పెట్టుబడిదారులను, పారిశ్రామికవేత్తలను వెంటాడి వేటాడి తరిమేశారన్నారు. యువత భవిష్యత్తును దెబ్బ తీశారని,ప్రశ్నించిన ప్రజలను వేధించారని గుర్తుచేశారు. తనపై ఎఫ్ఐఆర్ కూడా లేకుండా తనను అక్రమంగా జైల్లో పెట్టారని, పవన్ కల్యాణ్ ను ఇబ్బందులు పెట్టారన్నారు. రాష్ట్ర దుస్థితిని చూసి భయపడకుండా ఏడు శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు తెలియచేశామన్నారు. ప్రజలు చూపిన విజ్ఞతతో డబుల్ ఇంజన్ సర్కార్ గెలిచిందన్నారు. రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజలు విజ్ఞత చూపారని,ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామన్నారు. ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

2019-24 మధ్య కాలంలో ఐదేళ్ల పాటు ఏపీ అవకాశాల్ని పోగొట్టుకుందని, విధ్వంసాన్ని సరి చేసేందుకు ఒక్కో అడుగూ కలసి ముందుకు వేస్తున్నామన్నారు.ప్రజల సేవకు పునరంకితం కావడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహించుకుంటున్నామని బాబు తెలిపారు. విమర్శలకు ఆధారాలతో సహా సమాధానం చెప్పే గుండె ధైర్యం ఎన్డీఏ ప్రభుత్వానికి ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలన ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చినట్టే పాలన అందిస్తున్నామన్నారు.సూపర్ సిక్స్ తో పాటు మేనిఫెస్టోలో హామీల అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని సాధించామని, ఎన్టీఆర్ భరోసా ద్వారా 65 వేల కోట్ల రూపాయలు పెన్షన్లు, తల్లికి వందనం ద్వారా చిన్నారులకు చదువు చెప్పిస్తున్నామన్నారు. స్త్రీశక్తి ద్వారా ఇప్పటి వరకు 71 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి 20 వేలు రూపాయలు ప్రతీ రైతుకూ అందించామని, 24 గంటల్లోనే ధాన్యం కొనుగోళ్ల డబ్బులు చెల్లిస్తున్నామని బాబు వెల్లడించారు. గీత కార్మికులు, వడ్డెర్లు, అర్చకులు, ఇమామ్ లు, మోజన్లు ఇలా అందరినీ గుర్తుపెట్టుకుని మరీ సంక్షేమం అందిస్తున్నామని, ఎస్సీ,ఎస్టీ, బీసీల సహా అందరికీ సబ్సీడీపై సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. పీ4 ద్వారా సమాజంలో జీవన ప్రమాణాలు పెంపొందింపజేస్తున్నామని, విద్య వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ సంజీవని ప్రాజెక్టు చేపట్టామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది టీచర్ పోస్టుల భర్తీతో పాటు 5,757 మంది కానిస్టేబుళ్లను కూడా నియమించడం జరిగిందన్నారు. ఉద్యోగులకు 23 నెలల్లో 21 వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించామన్నారు. అప్పులు చేసే వ్యక్తికి, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిన వ్యక్తికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదని పరోక్షంగా విమర్శించారు. యావత్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన వ్యక్తికి రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత ఉందా..? మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలు ఆట ఆడిన వ్యక్తులకు ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదని బాబు పేర్కొన్నారు.
వందరోజుల్లోనే హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్ల తెచ్చానని, కల్యాణి డ్యామ్ కూడా పూర్తి చేసి శ్రీశైలం మల్లన్న నుంచి తిరుపతి వెంకన్న వద్దకు నీళ్ల తీసుకువస్తామని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేసి అపవిత్రం చేశారని, కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి పట్ల అపచారం చేసి మన అందరి మనోభావాలను దెబ్బతీసేలా గొడ్డలి పార్టీ ప్రవర్తించిందన్నారు. తిరుమల జోలికి బ్రిటీషర్లు కూడా వెళ్లలేదు. కానీ గొడ్డలి పార్టీ ఆ దుర్మార్గం చేసిందన్నారు. ప్రజలకు న్యాయం చేయాలన్నదే జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. అడ్డగోలుగా జిల్లాలను విభజించారని, దానిని సరిచేసి మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేశామన్నారు. దశాబ్దాలుగా వివాదంలో ఉన్న శెట్టిపల్లి గ్రామంలో భూ వివాదాలకు చెక్ పెట్టామన్నారు. తొలిసారి ట్రూ డౌన్ చేసి విద్యుత్ ఛార్జీలు తగ్గించామని, 4,668 కోట్ల భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరించిందని బాబు గుర్తుచేశారు.
పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా వివిధ అంశాల్లో కేంద్రం అండగా నిలిచిందని బాబు మరోసారి గుర్తుచేశారు. 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి విముక్తి కల్పించిన నేత ప్రధాని మోదీ అని, 1.46 లక్షల కిలోమీటర్ల జాతీయ రహదారులు, 160 ఎయిర్ పోర్టులు నిర్మించారన్నారు. అంతకుముందు రెండేళ్ల పాలన విజయోత్సవ సభ సందర్భంగా వివిధ పథకాల లబ్దిదారులు తాము పొందిన లబ్దిని సభా వేదిక మీద నుంచి వివరించారు.ఈ సభకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్రమంత్రులు నారా లోకేష్,అనగాని సత్యప్రసాద్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు, టిడిపి, జనసేన, బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.



శుక్రవారం టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నికైన ఎంపీలు

## మంత్రి లోకేష్‌ను కలిసిన కొత్త ఎంపీలు

**విజయవాడ,జూన్ 12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం అభ్యున్నతి దిశగా అడుగులు వేసేందుకు అవసరమైన రీతిలో పార్లమెంటులో స్పందించాలని నూతన ఎంపీలకు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ సూచించారు. అమరావతితో సహా రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పూర్తికి అవసరమైన నిధుల విడుదలకు కేంద్రాన్ని అన్ని విధాలుగా ఒప్పించాలని కోరారు.నూతనంగా రాజ్యసభకు ఎన్నికైన నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఉదయం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసిన చింతకాయల విజయ్, సానా సతీష్, భాష్యం రామకృష్ణ రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీలు చింతకాయల విజయ్, సాన సతీశ్, భాష్యం రామకృష్ణలను ఆయన అభినందించారు. పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున బలమైన గొంతుకగా నిలవాలని వారికి దిశానిర్దేశం చేశారు.ఈ భేటీకి సంబంధించిన వివరాలను లోకేశ్ తనఎక్స్ ట్విట్టర్ వేదికగాను పంచుకున్నారు. 'కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులను కలవడం సంతోషంగా ఉంది. వారికి నా అభినందనలు తెలిపాను. రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంటులో గట్టిగా గళం వినిపించాలని కోరాను' అని ఆయన పేర్కొన్నారు.

## లోకేష్‌ను కలిసిన చింతకాయల విజయ్

### రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తానని వెల్లడి

**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త:** ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన చింతకాయల విజయ్ రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు రాజ్యసభ సభ్యత్వం కల్పించి నమ్మకం ఉంచిన పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్ర ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలను పార్లమెంట్ వేదికగా సమర్థవంతంగా ప్రస్తావిస్తూ, తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని చింతకాయల విజయ్ పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కేంద్రం- రాష్ట్రం మధ్య సమన్వయానికి తోడ్పడుతూ, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని సాధించేందుకు కృషి చేయాలని, ప్రజల ఆకాంక్షలను రాజ్యసభలో బలంగా వినిపించాలని విజయ్‌కు సూచించినట్లు తెలిసింది.

## ఎపి పోలీసుకు జాతీయ గుర్తింపు

>> మంత్రిత్వ శాఖ ఆహ్వానం పంపింది. పాస్‌పోర్టు జారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన పోలీస్ వెరిఫికేషన్‌ను ఏపీ పోలీసులు సాంకేతికత జోడించి సులభతరం చేశారు. డిజిటల్ విధానాలు, ప్రత్యేక యాప్‌ల ద్వారా దరఖాస్తుదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, రికార్డు సమయంలో నివేదికలను వేగంగా పంపించడం వల్ల పాస్ పోర్టు జారీ ప్రక్రియ మరింత సులభతరం అయింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, డిజిటల్ విధానాల్లో వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించడం ద్వారా సేవల నాణ్యతను మెరుగుపరిచారు.



శుక్రవారం తిరుపతిలో రెండేళ్ల విజయోత్స సభను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న డి.సిఎం పవన్

## గ్రామ సమస్యలను అక్కడే పరిష్కరించాలి

### డి.సిఎం పవన్

**తిరుపతి కలెక్టరేట్, జూన్ 12 ప్రభాతవార్త :** దేశానికి రాష్ట్రపతి అయితే గ్రామానికి సర్పంచి కీలకమని, సర్పంచ్ హక్కులను కాలరాస్తే గ్రామం, నియోజకవర్గం, మండలం, జిల్లా, రాష్ట్రం దేశ అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం, రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సున్నిత వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల పాలనను పురస్కరించుకొని తిరుపతి దామినేడు ప్రాంతంలో విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన రెండేళ్ల పాలనలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. అయితే గ్రామ సమస్యలను సర్పంచ్ స్థాయిలోనే పరిష్కరించుకోవాలని, గ్రామ సమస్యలు గ్రామంలోని పరిష్కారం కాక ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చుట్టూ ప్రజలు తిరగాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ స్థాయిని చెక్ పెట్టి గ్రామ సమస్యలను గ్రామంలోనే పరిష్కరించుకునే విధంగా తొలి అడుగులు వేయనున్నట్లు తెలియజేశారు. ఈనెల తొమ్మిదవ తేదీ జరగాల్సిన ఈ విజయోత్సవ సభను వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో జరిగిన దుర్ఘటన సంఘటన చూసి సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి శుక్రవారం నాటికి వాయిదా వేసుకోవడం జరిగిందన్నారు. 2024లో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలే చరిత్రను తిరగరాస్తారన్న విషయాన్ని తెలుసుకోవడం జరిగిందని తెలియజేశారు. ప్రజల తీర్పుకు తిరుగు ఉండదని, ప్రజల అనుకుంటే గద్దె ఎక్కిస్తారని, లేకుంటే దించే శక్తి వాళ్ళకి ఉందని స్పష్టం చేశారు. జనసేనకు ప్రజలు 21 సీట్లు ఇచ్చిన ఎక్కడ మేము రాజీ పడలేదని పంచాయతీ అభివృద్ధిలో ఏపీని నెంబర్ వన్ స్థాయిలోకి తీసుకొని వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.
గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆ దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే క్రింద సర్పంచులు , ఎంపీటీసీలు తదితర విభాగాల్లో 600 మంది ప్రజాప్రతినిధులు ఉంటారని వారి వారి స్థాయిలోనే ప్రజల సమస్యలు పరిష్కారం అయితే దేశాభివృద్ధి రాకెట్ వేగంతో దూసుకుని వెళ్తుందన్నారు. ఇది ప్రజాస్వామ్య సూత్ర మని ఈ విషయాన్ని నేను ఈ రెండేళ్ల కాలంలో తెలుసుకు న్నానని పేర్కొన్నారు. గ్రామ వ్యవస్థలు బలంగా ఉంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలోకి వెళ్తుందన్నారు.

## రాష్ట్రానికి సంపద సృష్టిలో కలిసి పనిచేస్తున్నాం: బిజెపి చీఫ్ మాధవ్

**తిరుపతి,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి సంపద సృష్టిలో, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. సూపర్ సిక్స్, ప్రతి ఇంటికి నీటి కొళాయి, ఎల్ఈడీ లైట్లు , మరుగుదొడ్లు,గ్యాస్, తదితర అంశాలతో ప్రధాని ముఖ్యమంత్రి, మంత్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతిగడపకు చేరుకుంటున్నారన్నారు. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటనలో మరణించిన ఉద్యోగులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఎన్డీఏ కూటమి తరఫున ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నానన్నారు.శుక్రవారం తిరుపతి దామినేడులో జరిగిన రెండేళ్ళ ఎన్‌డిఎ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సభలో మాధవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 12 ఏళ్ళు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రస్తుతం రెండేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచం ఆశ్చర్యపోయేలా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 14 లక్షల కోట్ల రూపాయలుపెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ప్రపంచంలో ఏ మల్టీ నేషనల్ కంపెనీ కూడా తన స్వదేశంలో తప్ప మిగిలిన ఏ దేశాల్లోనూ పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టలేదని ఇందుకు భిన్నంగా విశాఖపట్నంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. ప్రపంచంలో స్టీల్ ప్లాంట్లలో మొదటి రెండు స్థానాల్లో గల ఆర్సినల్, నిబ్బాన్ స్టీల్ జాయింట్ వెంచర్ తో సుమారు లక్ష కోట్లు పెట్టుబడితో 10 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థం గల స్టీల్ ప్లాంట్ త్వరలో రానున్నదని తెలిపారు. ప్రపంచానికే ఆదర్శంగా ఉంటూ సుమారు 2 లక్షల కోట్ల రూపాయలతో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో రెన్యువల్ ఎనర్జీ క్యాపిటల్ గా నిలవనున్నదన్నారు. దీని ద్వారా క్రూడ్ ఆయిల్ పై ఆధారపడి పరిస్థితి మారుతుంది అన్నారు.

## వికసిత్ భారత్‌కు నైపుణ్యమే పునాది

>> కంటే ప్రతిభే భవిష్యత్ పోటీ సామర్థ్యానికి అసలైన బలమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నో దశాబ్దాలుగా ప్రపంచానికి అత్యుత్తమ ప్రతిభను అందిస్తోందని, రాష్ట్ర ప్రజలే తమ గొప్ప సంపద అని ఆయన అన్నారు.విద్య అంటే కేవలం డిగ్రీలు అందించడం కాదని, జీవితాంతం నేర్చుకునే ప్రక్రియకు పునాది వేయడమే లక్ష్యమని లోకేష్ చెప్పారు. ఈ నేపథ్యంలో మరో రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి పోర్టల్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఏఐ, సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఏరోస్పేస్ వంటి భవిష్యత్ రంగాలకు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు ప్రతిభ, పరిశోధన, ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాయని పేర్కొన్న మంత్రి, ఏఐ వల్ల ఉద్యోగాలు తగ్గవని, కొత్త అవకాశాలు మరింతగా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఏఐ ఆధారిత విద్య, పరిశోధన, పాలన, ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని చెబుతూ, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, బ్రాండ్ సీబీఎన్, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్" ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతలని వ్యాఖ్యానించారు. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, గాజు, డ్రోన్లు, ఉక్కు, ఆటోమొబైల్, ఫార్మా, డేటా సెంటర్లు వంటి అనేక రంగాల్లో భారీ పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు.యువతకు విస్తృత అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఫిషరీస్, ఆక్వాకల్చర్, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, ఏరోస్పేస్, డేటా సెంటర్లు, ఫార్మాస్యూటికల్స్ తదితర రంగాల్లో ఈ క్లస్టర్లు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. విద్యార్థులు అపజయాలకు కుంగిపోవద్దని సూచించిన మంత్రి, తాను తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఓడిపోయానని, అయితే దానిని పాఠంగా తీసుకుని కృషి చేసి విజయాన్ని సాధించానని గుర్తు చేశారు. యువత తమ లక్ష్యాల సాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీజీ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈవో హేమంత్ సహల్, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంగీత రెడ్డితో పాటు విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రమంతా తెరచుకొన్న బడులు

>> ఇస్తారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతీ వారంలోనూ 24 నుంచి 30 పీరియడ్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక సెలవుల సంగతికి వస్తే దసరాకు (విజయదశమి) పది రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించనున్నారు. అక్టోబర్ 12 నుంచి అక్టోబర్ 21వ తేదీ వరకూ దసరా సెలవులు ఉంటాయి. మైనారిటీ విద్యాసంస్థలకు అక్టోబర్ 15 నుంచి సెలవులు ఇస్తారు. ఇక మైనార్టీ విద్యా సంస్థలకు డిసెంబర్ 20 నుంచి డిసెంబర్ 27 వరకూ క్రిస్మస్ సెలవులు ప్రకటించారు.
సాధారణ స్కూళ్లకు డిసెంబర్ 25వ తేదీ క్రిస్మస్ హాలీడే ఉంటుంది. సంక్రాంతి పండుగ సెలవుల విషయానికి వస్తే జనవరి 11 నుంచి జనవరి 17వ తేదీ వరకూ స్కూళ్లకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. మైనారిటీ విద్యాసంస్థలకు మాత్రం జనవరి 13 నుంచి హాలీడేస్ ప్రారంభమవుతాయని ఏపీ విద్యాశాఖ ప్రకటించింది.పరీక్షల షెడ్యూల్‌కి సంబంధించి ఆగస్టు నుంచి ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆగస్టు 3 నుంచి 6 వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 1 , అక్టోబర్ 5 నుంచి 8వ తేదీ వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 2 , జనవరి 4 నుంచి 7 వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 3, ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 11 వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 4 పరీక్షలు నిర్వహిస్తారు.
సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల విషయానికి వస్తే నవంబర్ 9 నుంచి నవంబర్ 20వ తేదీ వరకూ సమ్మేటివ్ అసెస్‌మెంట్ 1, ఏప్రిల్ 3 నుంచి 17వ తేదీ వరకూ సమ్మేటివ్ అసెస్‌మెంట్ 2 పరీక్షలు ఉంటాయి.
పది విద్యార్థుల కోసం ప్రత్యేక షెడ్యూల్‌ను రూపొందించారు. ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకూ పదో తరగతి విద్యార్థులకు ప్రీఫైనల్ పరీక్షలు జరుగుతాయి. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 9వ తేదీ వరకూ పదో తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్టులు, 9వ తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ 2 పరీక్షలు ఉంటాయి. మార్చి 15 నుంచి మార్చి 31 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించేలా ఏపీ విద్యాశాఖ అకడమిక్ క్యాలెండర్ రూపొందించారు.

### వారం - వర్జ్యం

13-06-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, మృగశిర కార్తె
త్రయోదశి సా.4.04
కృత్తిక రా.1.15
వర్జ్యం : మ.2.40-సా.4.04
దు.తె.5.34 - 7.14
శుభసమయం : ఉ.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం:**నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. పాతమిత్రులను కలసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** జీవిత భాగస్వామితో విభేదాలు రాకుండా సామరస్యంగా ఉండేటట్లుగా మెలగడం చెప్పదగినది.

**మిథునం:** ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. ఆర్థికంగా చెప్పుకోదగిన ఇబ్బందులు ఉండవు.ఆత్మ విమర్శ చేసుకుంటారు.

**కర్కాటకం:** పెట్టుబడులకు తగిన ఫలితం దక్కుతుంది. కళారంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. వస్త్రలాభం.

**సింహం:** ఋణాలు తీరి ఊరట చెందుతారు. కొన్ని అవకాశాలు అను కోకుండా లాభిస్తాయి. క్రయ విక్రయాలలో లాభాలు.

**కన్య :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వ్యాపారంలో రోటేషన్ బాగుంటుంది. వాహనసౌఖ్యం.

**తుల :** ఆర్థికంగా లాభం కూర్చే వ్యవహారాలు అనుకూలిస్తాయి. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:**కాంట్రాక్టులు కొత్తవి వస్తాయి. చేస్తున్న వాటి పురోగతి బాగుంటుంది. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**ధనుస్సు:** కళాసాహిత్య రంగాలలోని వారికి నూతన అవకాశాలు పేరు, ప్రఖ్యాతి కలుగుతాయి. వివాహ యత్నాలు.

**మకరం :**చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు. ఇంటా బయట మీదే పై చేయిగా నిలుస్తుంది. వస్త్రలాభం.

**కుంభం:**చెప్పుడు మాటలు విని మంచి స్నేహితులను దూరం చేసుకునే అవకాశం వుంది. జాగ్రత్త వహించండి.

**మీనం:**అనేకాంశాలు అనుకూలంగా ఉంటాయి. అయితే మాట తీరు వలన నష్టపోయే అవకాశాలు ఉంటాయి.కొత్త మిత్రులు పరిచయమవుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# లక్ష కోట్లతో మిషన్ రాయలసీమ

### ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని

### అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ప్రభుత్వ విధానం: మంత్రి లోకేష్

**తిరుపతి,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో"మిషన్ రాయలసీమ' అమలు చేయనున్నట్లు రాష్ట్ర ఐటి ఉన్నతవిద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల పూర్తయిన సందర్భంగా తిరుపతిలో శుక్రవారం నిర్వహించిన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ఒక కుటుంబంలా పనిచేయాలని, చిన్న చిన్న సమస్యలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. గుజరాత్, ఒడిశా రాష్ట్రాల మాదిరిగా ప్రభుత్వ కొనసాగింపు వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని, పెట్టుబడులు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి లోకేశ్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. పెన్షన్‌ను రెండువేలరూపాయలనుండి ఒకేసారి 4వేల రూపాయలకు పెంచామని, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించామని, 16,347 డీఎస్సీ పోస్టులతో పాటు 6వేల కానిస్టేబుల్ పోస్టులు, జాబ్ క్యాలెండర్ ద్వారా మరో 10,060 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని వివరించారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం,,దీపం2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలతో జనరంజక పాలన అందిస్తున్నామన్నారు. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే ప్రపంచంలో భారత్‌కు గౌరవం పెరిగిందని లోకేశ్ అన్నారు. ఏపీలో ఉన్నది సాధారణ డబుల్ ఇంజన్ సర్కార్ కాదని, ఇది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని అభివర్ణించారు.కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రశాంతత నెలకొందని, గతంలో ఉన్నట్లుగా దాడులు, హత్యలు, రాజకీయ వేధింపులు, అసభ్య రాజకీయ సంస్కృతి ప్రస్తుతం కనిపించడం లేదన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా చంద్రగిరి గడ్డపై తాను చేసిన హెచ్చరికను గుర్తుచేస్తూ, తిరుమల వేంకటేశ్వర స్వామి వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని అప్పటి ప్రభుత్వాన్ని హెచ్చరించానని, దేవుడితో పెట్టుకున్నవారి పరిస్థితి ఏమైందో ప్రజలు ఆలోచించాలని అన్నారు.
ఎన్టీరామారావు రాయలసీమ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని, తెలుగు గంగ, గాలేరునగరి వంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేయడంతో పాటు మహిళల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం, నిత్య అన్నదానం వంటి కార్యక్రమాలు ప్రారంభించారని కొనియాడారు. ప్రస్తుత రాజకీయాల్లో చంద్రబాబు నాయుడుని విరాట్ కోహ్లీతో పోల్చిన లోకేష్, బౌలర్లు మారినా బ్యాట్స్‌మన్ ఒకరే అన్నట్లుగా అభివృద్ధి రాజకీయాల్లో చంద్రబాబుకి ప్రత్యామ్నాయం లేదన్నారు. బిందు సేద్యం, హంద్రీనీవా, సుజల స్రవంతి వంటి కార్యక్రమాల ద్వారా రాయలసీమను అభివృద్ధి పథంలో నడిపించారని, ఇప్పుడు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో "మిషన్ రాయలసీమ" ప్రారంభించబోతున్నారని తెలిపారు. 2019-2024 మధ్య రాష్ట్రంలో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ, అమర్‌నాథ్ గౌడ్, డాక్టర్ సుధాకర్, సుబ్రహ్మణ్యం, మిస్బా కుటుంబం వంటి సంఘటనలను ఉదాహరణగా పేర్కొంటూ, గత ప్రభుత్వ పాలనలో జరిగిన అన్యాయాలను ప్రజలు మరవలేదన్నారు. "వై నాట్ 175" అన్నవారికి ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేస్తూ తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కొందరు రప్పారప్పా అంటూ హెచ్చరికలు చేస్తున్నారని, చట్టవ్యతిరేక చర్యలను ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.రెడ్‌బుక్ తన పనితానుచేసుకెళుతుందని ఈ సందర్భంగా వక్కాణించారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల్లో వెనుకడుగు వేయలేదన్నారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడులను ఉత్తరాంధ్రకు, క్వాంటం వ్యాలీని కోస్తాంధ్రకు, రాయల్ ఎన్‌ఫీల్డ్, ఫైటర్ జెట్ తయారీ పరిశ్రమలను రాయలసీమకు తీసుకువచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనని చెప్పారు విశాఖ ఉక్కు పరిరక్షణలో ఎన్డీఏ ప్రభుత్వాల పాత్రను గుర్తుచేస్తూ, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి విశాఖ ఉక్కును కాపాడారని తెలిపారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు శాశ్వత అండగా నిలుస్తామని హామీ ఇచ్చామన్నారు. శాశ్వత ఉద్యోగుల కుటుంబాలకు రూ.2 కోట్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు ఒకకోటి చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశం ప్రతిష్ట పెరగడానికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వమే కారణమని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో "డబుల్ ఇంజన్ ప్రభుత్వం" ఉంటే, రాయలసీమకు రాయల్ ఎన్‌ఫీల్డ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, క్యారియర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు రావడం ఎన్డీఏ ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం కొనసాగింపు అవసరమని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష నేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

**జగన్‌కు సీసీడీ జబ్బుందని, జీ అంటే గొడ్డలి**

ప్రతిపక్ష నేత జగన్‌కు సీసీడీ (క్రెడిట్ చోరీ డిజార్డర్) అనే జబ్బు ఉందని లోకేశ్ ఎద్దేవా చేశారు. తాము కష్టపడి గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తే, వాటిని తానే తెచ్చానని ప్రెస్‌మీట్ పెట్టి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. "ఇంకొంత కాలం సమయం ఇస్తే, ఆగస్టు 15న ప్రెస్‌మీట్ పెట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది మా తాతేనని ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమది గూగుల్ అయితే వాళ్లది గొడ్డలని, తమది ఫైటర్ జెట్స్ అయితే వాళ్లది ఫ్యాక్షన్ అని, తమది కియా అయితే వాళ్లది కిడ్నాప్ అని పోల్చారు. త్వరలోనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఐరోపాలో ఇరాన్‌తో డీల్‌పై సంతకాలు

### ఓవల్ ఆఫీసులో ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్,జూన్ 12:** అమెరికా, ఇరాన్‌ల మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెర పడనున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు ఒక గొప్ప ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ ఒప్పందంపై సంతకాలు పూర్తయిన వెంటనే హార్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని, ఇది కొద్ది రోజుల్లోనే జరగవచ్చని ఆయన తెలిపారు. ఓవల్ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్‌తో యుద్ధం విషయంలో మేము ఒక గొప్ప పరిష్కారానికి వచ్చాము. బహుశా ఈ వారాంతంలో ఐరోపాలో ఈ ఒప్పందంపై సంతకాలు జరగవచ్చని ట్రంప్ పేర్కొన్నారు. ఈ శాంతి ఒప్పందంలోని చివరి అంశాలకు ఆమోదం లభించడంతో ఇరాన్‌పై కొత్తగా చేయాలనుకున్న దాడులను రద్దు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## అవాంతరాలులేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త:** ప్రజలకు అవాంతరాలు లేని నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది కృషిచేయాలని సియం ప్రత్యేక ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ పిలుపునిచ్చారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు ఆర్‌డిఎస్ఎస్ నష్టాల తగ్గింపు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఫీడర్ విభజన, అధికలోడ్ ఉన్న ఫీడర్ల విభజన, పాత, శిధిలావస్థకు చేరిన కండక్టర్‌ల మార్పిడి, విద్యుత్ మౌలిక సదుపాయల బలోపేతం వంటి పనులపై త్రేక దృష్టి సారించి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని డిస్కంలలో నమోద వుతున్న భౌతిక, ఆర్థిక పురోగతి, విద్యుత్ నాణ్యత, సరఫరా విశ్వసనీయత, కార్యనిర్వహణ సామర్థ్యాల మెరుగుదలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేరొ ్కన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందిం చేందుకు చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలన్నారు. ఆమోదింపబడిన అన్ని పనులు సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు.


**FORMAT C-7**

**(For Political Party to Publish in website, Newspaper, TV)**

**Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also to why other individuals without criminal antecedents could not be selected as candidates.**

(As per the Commission's directions issued in Pursuance of the order Dt.13.02.2020 of the Hon'ble Supreme Court in Contempt Petition (C) No.2192 of 2018 in WP(C) No.536 of 2011)

Name of the Political Party : **JANASENA PARTY**
Name of Election : **To the Council of States (Rajya Sabha) by the Members of the Legislative Assembly**
Name of State / UT : **Andhra Pradesh**
Name of the Candidate : **Lingamaneni Ramesh**

| | | | |
|---|---|---|---|
| Sl.No | | | |
| 1. | Criminal Antecedents | | |
| A. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.292/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| B. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.294/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| C. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.296/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| D. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.311/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.15836/2024 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.03.01.2025 and extended vide Order Dt.06.05.2026 |
| E. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.313/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| F. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.314/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| G. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.315/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| H. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.345/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.284/2025 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.24.01.2025 and extended vide Order Dt.06.05.2026. |
| I. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.819/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| J. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1160/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| K. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1192/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| 2. | The reasons for the Selection of the Candidate, Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate and not mere winnability at the Polls (Not more than 100 Words) | | Sri.Lingamaneni Ramesh has been selected in recognition of his distinguished achievements as an entrepreneur, institution builder and philanthropist, and for his proven contribution to economic development, infrastructure growth and social welfare. He has consistently supported initiatives in education, healthcare and community development, demonstrating a sustained commitment to public service. Associated with Jana Sena Party since its formative years, he has shown unwavering dedication, integrity and loyalty to its ideals. His extensive experience in industry, governance-related matters and public affairs is expected to contribute valuable practical insights and informed perspectives to the deliberations of the Rajya Sabha. |
| 3. | Reasons as to why other individuals without Criminal antecedents could not be selected as Candidates (Not More than 100 Words) | | Upon a comparative assessment of merit, experience, contribution to public life and suitability for parliamentary responsibilities, Sri.Lingamaneni Ramesh was found to be the most appropriate candidate. The pending cases against him primarily arise from complaints under Section 138 of the Negotiable Instruments Act in connection with his position as Director of a company and do not involve allegations of moral turpitude, violence, corruption or offences against society. Moreover, one of the similar cases has already been quashed by the Hon'ble High Court of Telangana at Hyderabad, while in two other matters, proceedings are presently stayed and orders have been reserved. His distinguished professional achievements, philanthropic contributions and long-standing commitment to the Party's ideals outweighed such considerations. |

**RAM TALLURI, GENERAL SECRETARY, JANASENA PARTY.**


# తిరుమల సమాచారం



తిరుమల ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న హైకోర్టు సిజె గిల్

## శ్రీవారి దర్శనంతో మనసు ఎంతో అనుభూతి

### ● హైకోర్టు సిజె జస్టిస్ లీసా గిల్

**తిరుమల, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవడంతో మనసు అనుభూతి కలిగిందని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ తెలిపారు. సిజెగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆమె కుటుంబంతో కలసి తొలిసారిగా శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చారు. ఆలయ మహద్వారం వద్ద జస్టిస్ లీసా గిల్‌కు టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఒ మురళీకృష్ణ స్వాగతం పలికారు. ఆలయంలో తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. అనంతరం ఆనందనిలయుడ్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. ఆమెకు, కుటుంబసభ్యులకు పండితులు వేదాశీర్వచనం అందించగా ఇఒ, అదనపు ఇఒ తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.

## శ్రీవారి సేవలో ముఖేశ్ అంబానీ



**తిరుమల, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ కుటుంబంతో కలసి శుక్రవారం వేకువజామున తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అంబానీ కుటుంబం తిరుమలేశునికి అత్యంత భక్తివిశ్వాసం కలిగి ఉన్నారు. శుక్రవారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయంలో ముఖేష్ అంబానీ, కుమారుడు అనంత్ అంబానీ, కోడలు రాధికతో కలిసి ఆయన శ్రీవారి అభిషేక సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబానీ కుటుంబం తిరుమల ఆలయం వద్దకు చేరుకోగానే టిటిడి అధికారులు స్వాగతం పలికారు. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి స్వయంగా ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం చెప్పి, శ్రీవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంబానీ కుటుంబం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ మార్గం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదిస్తూ వేద మంత్రోచ్చారణల మధ్య అంబానీ కుటుంబానికి ప్రత్యేక ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

## రాష్ట్రానికి శుభాలు కలగాలని వేడుకున్నా

### ● రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**తిరుమల, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు పూర్తిచేసుకుందని, అభివృద్ధిలో మరింత ముందుకు వెళుతోందని రాష్ట్రసమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తిరుపతిలో జరిగే కార్యక్రమానికి హాజరుకావడానికి తిరుమలకు వచ్చిన ఆయన శుక్రవారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శివయ్య సేవలో బీహార్ డి.సిఎం పూజలు



బీహార్ ఉపముఖ్యమంత్రికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందిస్తున్న ఇఓ

**శ్రీకాళహస్తి, జూన్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని శుక్రవారం బీహార్ ఉపమ్యుమంత్రి విజయ్‌కుమార్ చౌదరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్‌లు పర్యవేక్షించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## అనంత్ అంబానీ రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి, జూన్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను ప్రపంచాన్ని శాసిస్తున్న రిలయన్స్ సంస్థకు చెందిన అనంత్ అంబాని కుటుంబసభ్యులతో కలసి జరిపించుకున్నారు. వారికి ఆలయంలోని స్వామి గర్భగుడి సమీపంలోని సహస్ర లింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. అనంత్ అంబాని కుటుంబసభ్యులతో రాగా వారికి స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్వాగతం పలికారు. దక్షిణ గోపురం వద్ద వారికి ఆలయ మర్యాదలతో ఆలయ ఇఓ బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. వారికి ప్రత్యేక రాహుకేతుదోష నివారణ టిక్కెట్టు కొనుగోలు చేసి ప్రత్యేక వేదపండితులతో పూజలు జరిపించారు.

# రాబోయే మూడేళ్లలో విద్యుత్తు చార్జీలు పెంచం

### ● విధ్వంసమైన విద్యుత్ వ్యవస్థను రెండేళ్లలో గాడిన పెట్టాం ● మంత్రి గొట్టిపాటి



**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు చార్జీలను ఎట్టి పరిస్థితుల్లోను పెంచేది లేదని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో తీవ్రంగా దెబ్బతిన్న విద్యుత్ రంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా పునరుద్ధ రించిందన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థలో సృష్టించిన విధ్వంసాన్ని కేవలం రెండేళ్లలోనే సరిదిద్ది, పట్టాలెక్కించామని పేర్కొన్నారు. గత రెండేళ్లలో విద్యుత్ ఛార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచ లేదన్నారు. రాబోయే మూడేళ్ల లో కూడా విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం వినియోగ దారులపై అదనపు భారం మోపిన ట్రూ అప్ విధానానికి స్వస్తి పలికి, చరిత్రలోనే మొదటిసారిగా ట్రూ డౌన్ విధానాన్ని తీసు కువచ్చామని తెలి పారు. దీని ద్వారా యూనిట్‌కు 13 పైసల చొప్పున ఛార్జీలను తగ్గించి, ప్రజలకు రూ.4,498 కోట్ల మేర ఉప శమనం కలిగించామని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం తన ఐదేళ్ల కాలంలో ఏకంగా తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని మంత్రి ధ్వజమెత్తారు. సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు 6 లక్షల ఉచిత సోలార్ కనెక్షన్లను అందించడానికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. విద్యుత్ ఉత్పాదనను గణనీయంగా పెంచడం ద్వారా, బయటి రాష్ట్రాల నుండి కొనుగోలు చేసే ఖరీదైన విద్యుత్ భారాన్ని తగ్గించామన్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా 160 గిగావాట్ల విద్యుత్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఆర్‌డిఎస్ఎస్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నా మని, విద్యుత్ నష్టాలను తగ్గించేందుకు కొత్త సబ్‌స్టేష న్లు, ట్రాన్స్ మిషన్ లైన్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. దీనితో విద్యుత్ అంతరాయాలు, లోఓల్టేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

# స్మార్ట్‌సిటీలో కుళ్లిన మాంసం

### ● ఆహార పదార్థాలపై ఆకస్మిక తనిఖీల్లో విస్తుబోయే నిజాలు వెలుగులోకి



**తిరుపతి, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం, స్మార్ట్‌సిటీలో కుళ్ళిన మాంసం... వారం పది రోజుల క్రిందట సేకరించిన పొట్టేలు, మేక మాంసంతో బాటు వాటి తలలు, కాళ్ళు కుళ్ళిపోయి విక్రయించే వాటిపై శుక్రవారం మధ్యాహ్నం మెరుపు దాడులు జరిగాయి. పరిశుభ్రతకు మారుపేరుగా నిలవాల్సిన తిరుపతినగరంలో ఈ దారుణం వెలుగుచూడటంతో మాంస ప్రియులకే గాక యాత్రికులు వాంతులు చేసుకునే పరిస్థితి కనిపించింది.

తిరుపతిలో పి.పి. చావడి మాంసం మార్కెట్ కేంద్రంగా జరుగుతున్న కుళ్లిన మేక, గొర్రె తలలు, కాళ్ల సరఫరా ఉదంతం వెలుగు చూడటంతో ఇంతకాలం నడచిన దందాకు చెక్‌పెట్టారు. చెన్నై, హైదరాబాద్ నుంచి కుళ్లిన తలకాయ మాంసం దిగుమతి చేసుకుని ప్రముఖ మెస్‌లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం బయటకు పొక్కింది. దీంతో ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో మరోసారి నకిలీ, నిల్వ ఉంచిన మాంసం కలకలం రేపింది. నగరంలోని పి.పి. చావడి మటన్ మార్కెట్ వేదికగా పెద్ద ఎత్తున సాగుతున్న కుళ్లిన మాంసం నెట్‌వర్క్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు రట్టు చేశారు. చెన్నై, హైదరాబాద్ మహానగరాల్లో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన, పాచిపోయిన మేక, గొర్రె తలలు, కాళ్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి తిరుపతికి తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు వెయ్యి కిలోల (ఒక టన్ను) బరువున్న ఈ పాచిపోయిన, కుళ్లుబట్టి తీవ్ర దుర్వాసన వస్తున్న మాంసాన్ని నగరంలోని పలు హోటళ్లు, మెస్‌లకు సరఫరా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ముఖ్యంగా నగరంలో నిత్యం వేలాదిమంది భోజనం చేసే పలు మెస్‌లు ప్రముఖ తిండి కేంద్రాలకు ఈ నాసిరకం, ప్రమాదకరమైన తలకాయ మాంసం, పాయా (కాళ్లు) సరఫరా అవుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు:** మెట్రో నగరాల్లో విక్రయించకుండా నిల్వ ఉంచిన వ్యర్థాలను, గడువు ముగిసిన మాంసాన్ని రసాయనాలు చల్లి తిరుపతి మార్కెట్‌కు తరలిస్తున్నట్లు అధికారులకు పక్కా సమాచారం అందింది. దీనిపై రంగంలోకి దిగిన మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఫుడ్ సేఫ్టీ అధికారులు పి.పి. చావడి మార్కెట్‌తో పాటు సదరు హోటళ్ల స్టోరేజ్ రూముల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఫ్రీజర్లలో ఎటువంటి లేబుళ్లు, తయారీ తేదీలు లేకుండా కుళ్లిపోయి, రంగు మారిన స్థితిలో ఉన్న తలలు, కాళ్లను స్వాధీనం చేసుకున్నారు. అధికారులు ఈ నమూనాలను సేకరించి తదుపరి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులకు భారీ జరిమానాలు విధించడంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటువంటి కుళ్లిన, బ్యాక్టీరియా (సాల్మొనెల్లా, ఈకోలి) చేరిన మాంసాన్ని తినడం వల్ల తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, గ్యాస్ట్రోఎంటరైటిస్ వంటి జీర్ణకోశ వ్యాధులు వస్తాయని, ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగర ప్రజలు, పర్యాటకులు హోటళ్లలో తలకాయ కూర, పాయా సూప్ వంటి వంటకాలకు దూరంగా ఉండాలని, నమ్మకమైన ప్రదేశాల్లో స్వయంగా చూసి కొనుగోలు చేసుకోవడమే సురక్షితమని అధికారులు సూచిస్తున్నారు.

## బిజెపి ప్రశిక్షణా కార్యక్రమాలకు విశేష స్పందన

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమా లకు పార్టీశ్రేణుల నుండి విశేష స్పందన లభిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాఅభియాన్-26లో భాగంగా జిల్లాలో జరుగుతున్న ప్రశిక్షణ వర్గాల పురోగతిపై శుక్రవారం విజయవాడ లోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, జాతీయత, సుశాసనం, సేవా కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించే వేదికగా ఈ శిక్షణా శిబిరాలు నిలుస్తాయన్నారు. ప్రతిజిల్లాలో నాణ్యతతో కూడిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్థాయి వరకు పార్టీ భావజాలాన్ని తీసుకెళ్ల గల నాయకత్వాన్ని తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రశిక్షణ వర్గాల ద్వారా కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సంస్థాగత నైపుణ్యాలు పెంపొందించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శిక్షణ పొందిన ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కరంలో ముందుండి పనిచేయాలని మాధవ్ సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ, రాష్ట్రప్రధాన కార్యదర్శులు లక్ష్మీ ప్రసన్న, మట్ట ప్రసాద్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు

**తిరుపతి, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్షతోబాటు రూ.3 లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఎడిజె కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పునిచ్చారు.

శేషాచలం అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. 2018 కేసులో ఇద్దరు ముద్దాయిలు తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ ఫారెస్ట్ బీట్ అటవీ పరిధిలోని చామల రేంజ్‌లో అరెస్టయ్యారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Tender Notice No.02/2026-27/CE(GVMC)/SE-GWK/E.E-GWK, Dt:11-06-2026

No. of Works : 1 Nos
Value of Works : Rs.854.62 Lakhs
Down Load Starting Date : 12.06.2026 @ 02.00 P.M.,
Down Load Ending Date : 26.06.2026 @ 03.00 P.M.,
*Note:* Further details @ www.ape.procurement.gov.in
O/o CE (GVMC) or EE-Gwk (Contact No.98489 33235) For Commissioner, (GVMC)



**MUNICIPAL CORPORATION : TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites tenders on the e-Procurement platform from the "Eligible Contrators" for various developmental works under **General Funds and 15th FC Grant** vide IFB Nos: 19 to 38/TPT/26-27/15th FC/TO and IFB Nos: 39 to 57/TPT/26-27/GEN/TO, Dated: 09-06-2026.

**Total No. of Works is 39 with a total ECV of Rs.674.10 lakhs.**

For further particulars please contact Municipal Engineer/ Technical officer during office working hours (or) visit e-Procurement platform: https//tender.apeprocurement. gov.in.

**Commissioner**
**Municipal Corporation, Tirupati**

వార్త


శత్రువుని జయించినవాడు విజేత కాదు, శత్రుత్వాన్ని జయించినవాడే నిజమైన విజేత.

న- స్వామి వివేకానంద

# విస్తరిస్తున్న విద్యావ్యాపారం

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి, పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. ప్రస్తుతం విద్య ఒక వ్యాపార రూపం దాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరించిపోతున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో కాంట్రాక్టర్లు, వ్యాపారాలు చేసేవారితోపాటు అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యం గల అధికారులున్నా రానురాను ప్రభుత్వ విద్య పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిలో వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో అవి సేవలు అందించేవి. నిర్వాహకులుసామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వ రంగంలోని పాఠశాలల్లో కూడా విద్యాబోధన అంతో ఇంతో పటిష్టంగా నడిచేది. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. బీదా, బిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపే మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతిలేని వారు మరో దారి లేనివారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాట పడుతున్నారు. ప్రైవేట్ విద్యావ్యాపారం గ్రామాలకు విస్తరించింది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవలకాలంలో యేడాదియేడాదికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నారు. ఈ యేడాది కూడా రాబోయేవిద్యాసంవత్సరంలో దాదాపు లక్షమందికి పైగా విద్యార్థులు తగ్గిపోయే ప్రమాదం ఉందని సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ తగ్గడం ఇప్పటికిప్పుడు మొదలు కాలేదు. గత ఐదారేళ్లుగా పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నది. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ముప్పైలక్షల డెబ్బైఎనిమిది వేల మందికిపైగా ఉంటే ప్రైవేట్ బడుల్లో ఇరవైఎనిమిది లక్షల అరవైఏడువేల మంది వరకు ఉన్నారు. అయితే 2022-23 విద్యాసంవత్సరం నాటికి ప్రభుత్వ స్కూళ్లో విద్యార్థుల సంఖ్య తగ్గి, ప్రైవేట్ స్కూళ్లల్లో పెరిగిపోయింది. సర్కారు బడుల కంటే ప్రైవేట్ స్కూళ్లల్లో దాదాపు రెండు లక్షల మందికిపైగా అదనంగా అడ్మిషన్ తీసుకున్నారు. 2023-24 సంవత్సరంలో ప్రభుత్వ స్కూల్‌లో చేరేవారి సంఖ్య మరింతగా పడిపోయింది. సర్కారు బడుల్లో ఇరవైఆరు లక్షల ముప్పైఆరువేల ఆరువందల ముప్పైకి పరిమితం కాగా, ప్రైవేట్‌బడుల్లో ముప్పైనాలుగు లక్షలకుపైగా పెరిగిపోయింది. దాదాపు ప్రభుత్వ స్కూళ్ల కంటే ప్రైవేట్ స్కూళ్లల్లో ఏడు లక్షలకుపైగా ఎక్కువ ప్రవేశాలు లభించాయి. ఈ యేడాది పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. దాదాపు సర్కారు స్కూళ్లలో లక్షా ఇరవై వేల మంది తగ్గిపోతున్నట్లు చెప్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ పరిస్థితికి కారకులెవరు? కారణాలు ఏమిటి అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియంది కాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, ప్రోత్సాహకాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. బడి బాట, మధ్యాహ్నభోజన పథకం, ఉచిత పుస్తకాలు లాంటిఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించి ప్రయత్నాలు చేస్తున్నాఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. అన్నిటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. వీటన్నిటి మించి వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడంతో ప్రధానంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావొస్తున్నా అందరికీ విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఆరేళ్ల నుంచి పద్నాలుగేళ్ల బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్య్రం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్, ఎపెప్, సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. కానీ లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వ రంగంలోని విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. ఇప్పటికైనా విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్తులో ఎలాంటి విపరీత ధోరణులు చోటు చేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతున్నాయి. ప్రభుత్వ రంగంలో విద్యాప్రమాణాలు పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి.

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.



అరిస్టాటిల్

విగ్రహాన్ని దేవునిగా తలచి పూజించడం శ్రేష్ఠం. దేవుణ్ణి విగ్రహంగా భావించడం దోషం.



డబ్ల్యు. ఎమర్సన్

## ప్రజావాక్కు



### గ్రామీణంలో సాంకేతికత

ఆధునిక యుగంలో కృత్రిమ మేధస్సు అత్యంత వేగంగా విస్తరిస్తూ, భవిష్యత్తు ఉపాధిప్రపంచంపై పెను ప్రభావం చూపుతోంది. విద్య, వైద్యం, బ్యాంకింగ్ వంటి రంగాల్లో డేటావిశ్లేషణ, పత్రాల నిర్వహణవంటి పనులను యంత్రాలు వేగంగా చేస్తున్నాయి. దీనివల్ల పునరావృత స్వభావం కలిగిన డేటాఎంట్రీ, కాల్‌సెంటర్ వంటి విభాగాల్లో ఉద్యోగ భద్రతపై ఆందోళనలువ్యక్తమవుతున్నాయి. యంత్రాలు మానవ శ్రమను భర్తీ చేస్తాయనే భయం ఉన్నప్పటికీ, ప్రతి సాంకేతిక విప్లవం లాగే ఇది కూడా కొత్త అవకాశాలకు ద్వారాలు తెరుస్తోంది. డేటాసైన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ భద్రత వంటి విభాగాల్లో నైపుణ్యం కలిగిన వారికి డిమాండ్ పెరుగుతోంది. యంత్రాలు తర్కాన్ని అనుసరించగలవు కానీ, మానవీయ కోణం, సృజనాత్మకత నాయకత్వ లక్షణాలు అవసరమైన పనుల్లో మానవుల ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదు.

- సి. రిత్విక్, నల్గొండజిల్లా

### అతివేగం అనర్థదాయకం

నేడు రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. పెరుగుతున్న వాహనాలసంఖ్య, మితిమీరిన వేగం కారణంగా ఎందరో ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయి. రోడ్లను ప్రమాదరహితంగా మార్చడం అనేది కేవలం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యం. రహదారి భద్రత విషయంలోనిర్లక్ష ్యం వహించడంవల్ల కలిగే పరిణామాలు అత్యం త భయంకరంగా ఉంటున్నాయి. ప్రమాదాల నివారణకు రహదారుల రూపకల్పనలో శాస్త్రీయ పద్ధతులు పాటిం చాలి. మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, రాత్రి వేళల్లో తగినంత వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి. గుంతలమయమైనరోడ్లను వెంటనే మరమ్మతు చేయడం ద్వారా చాలా ప్రమాదాలను నివారించవచ్చు.

- పి. రామకృష్ణ, హైదరాబాద్

### చిరు వ్యాపారులను ఆదుకోవాలి

బ్రతుకుబండి పేరుతో జీవనం సాగించే చిరు వ్యాపారులు ఎందరో ఉన్నారు. కొందరు అధికారులు ఇలాంటి వ్యాపారులను లక్ష ్యం చేసుకుని నాణ్యత పేరుతో, ధరల పేరుతోవ్యాపారం సజావుగాసాగకుండా తరచూ ఇబ్బంది పెడుతూబ్రతుకుబండిని సాగనియ్యకుండా చేస్తున్న ఘట న లెన్నో. స్వేచ్ఛగా బ్రతుకుతున్నా వాళ్లను బ్రతకనిదాం.

### ఐరిష్ హాజరు విధానాన్ని రద్దు చేయాలి

ఉపాధి హామీ పథకంలో శ్రామికులకు అమలు చేస్తున్న ఐరిష్ హాజరు విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని పునరుద్ధరణ చేయాలని, విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు, శ్రామికులు కోరుతున్నారు. ఉపాధి శ్రామికులలో ఆర్థిక వెనుకబాటు తనం, సామాజికంగా పనులు లేని కూలీలను గుర్తించి ఆ గ్రూపులకు పనులను కేటాయించాలన్నారు. అలాగే పనులలో వివక్షత చూపకుండా అన్ని వర్గాలకు ఒకే పనిని చూపాలి. రాజకీయ మద్దతు ఉన్న గ్రూపులకుఎక్కువ పనిదినాలు కేటాయించకుండా సామాజిక న్యాయం పాటించాలని వారు కోరుతున్నారు. అలాగే ఒక పూట పని విధానం అమలు చేయాలని, పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంట్, మంచినీరు సరఫరా చేయాలని, సమ్మర్ అలవెన్సులు పునరుద్ధరణ చేయాలని, పలుగు, పార పనిముట్లు ఇవ్వాలి.

- జి.సూర్యనారాయణ, భూపాలపల్లి జిల్లా

### మానవాళికి పెనుముప్పు మారిన ప్లాస్టిక్

ఆధునిక ప్రపంచంలో ప్లాస్టిక్ వినియోగం అనివార్యమైనప్పటికీ, అది 'సూక్ష్మ ప్లాస్టిక్'రూపంలో మానవాళికి పెనుముప్పుగా మారింది. ఐదు మిల్లీమీటర్ల కంటే తక్కువ పరిమాణం ఉండే ఈకణాలు గాలి, నీరు, ఆహారంద్వారా శరీరంలోకి ప్రవేశిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ఉత్పత్తి అవుతుండగా, అందులో గణనీయమైన భాగం వ్యర్థాలుగా మారిపర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో ప్లాస్టిక్ పునర్వినియోగం కేవలం 13 శాతంగానే ఉండటం ఆందోళనకరం. పెద్దప్లాస్టిక్ వస్తువులు ప్రకృతి ప్రభావంతో విచ్ఛిన్నమవ్వడం, కృత్రిమ వస్త్రాల వాడకం వంటి కారణాల వల్ల ఇవి వాతావరణంలో చేరుతున్నాయి. పరిశోధనల ప్రకారం, ఈ కణాలు మానవరక్తం, ఊపిరితిత్తులు, మెదడులోకూడా కనిపిస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### శృతిమించుతున్న హిజ్రాలు

హిజ్రాల ఆగడాలు రోజురోజుకు శ్రుతిమించిపోతున్నాయి. రోడ్డుపై వీరిని చూడగానే బెంబేలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం నుంచి రాత్రి వరకు డబ్బు కోసం వీరి వేధింపులు ఆగడం లేదు. ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. శుభకార్యాల వద్దకువచ్చి అడిగినంత డబ్బు ఇవ్వకపోతే అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. అసభ్యకర ప్రవర్తన, భూతులు మాట్లాడుతూ వారిని కించపరుస్తున్నారు.

- కె. నాగేంద్ర, హైదరాబాద్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# మోసాల సుడిగుండంలో బ్యాంకులు!

**ఇటీవల కాలంలో కూడా బ్యాంకింగ్ వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలు సాధారణ ప్రజల్లో వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఎన్ని చట్టాలున్నా, నిబంధనలను ఎంత కఠినతరం చేసినా, తనిఖీ వ్యవస్థలు వాటిని అమలు చేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు, లక్షలాది రూపాయలు జీతభత్యాల రూపేణా వేతనాలు తీసుకుంటున్నా, అధికారగణం ఉన్నా దోపిడీ మాత్రం ఆగడం లేదు. చట్టాలన్నా, నిబంధనలన్నా జంకుబొంకు లేకుండాపోతున్నాయి. అంతేకాదు అటు దర్యాప్తు అధికారుల పట్ల కూడా పెద్దగా భయభక్తులు కన్పించడం లేదు. క్రర లేని వారిని గొర్రె కూడా కరుస్తుందంటారు అలా ఉంది మన దర్యాప్తు అధికారుల పరిస్థితి.**

దామెర్ల సాయిబాబ

ఒకసారి మోసపోతే దగా చేసినవారి తప్పు. రెండోసారి దగాపడితే మోసపోయినవారిది కూడా తప్పంటారు పెద్దలు. ఒకసారి కాదు, రెండుసార్లు కాదు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి వందలసార్లు మోసపోతూనే ఉన్నాం. అధికారంలో ఎవరున్నా, కారణాలు, కారకులు ఎవరైనా, ఈ దోపిడీ యధేచ్ఛగానే జరుగుతున్నది. ఎన్ని వేల కోట్ల రూపాయలు అక్రమార్కుల పాలయ్యాయో లెక్కలకు అందకపోవచ్చు. బ్యాంకుల్లో ఉన్న ప్రజాసొమ్మును భోంచేయడం, అందులో కొందరు విదేశాలకు పారిపోవడం పరిపాటిగా మారిపోతున్నది. వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ కానీ, అంతకు ముందు పారిశ్రామికవేత్త విజయమాల్యా కానీ బ్యాంకులను వేలాది కోట్ల రూపాయల మోసం చేసి ఇప్ప టికి ఒకటిన్నర దశాబ్దం దాటిపోయినా ఇప్పటివరకు వారిపై నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడం దురదృష్టకరం. వారే కాదు వారి సన్నిహితులు దేశ సరిహద్దులు దాటిపోయిన తర్వాత కానీ సంబంధిత యంత్రాంగం కళ్లు తెరవలేదు. ఇటీవల కాలంలో కూడా బ్యాంకింగ్ వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలు సాధారణ ప్రజల్లో వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఎన్ని చట్టాలున్నా, నిబంధనలను ఎంత కఠినతరం చేసినా, తనిఖీ వ్యవస్థలువాటిని అమలు చేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు, లక్షలాది రూపాయలు జీతభత్యాల రూపేణా వేతనాలు తీసు కుంటున్నా, అధికారగణం ఉన్నా దోపిడీ మాత్రం ఆగడం లేదు. చట్టాలన్నా, నిబంధనలన్నా జంకు బొంకు లేకుండాపోతున్నాయి. అంతేకాదు అటు దర్యాప్తు అధికారుల పట్ల కూడా పెద్దగా భయభక్తులు కన్పించడం లేదు. క్రరలేని వారిని గొర్రె కూడా కరుస్తుందంటారు. అలా ఉంది మన దర్యాప్తు అధికారుల పరిస్థితి. వేల కోట్ల రూపాయలు దగా చేశారని ఆరోపణలు ఎదుర్కొంటూ విదేశాల్లో జల్సాగా జీవనం గడుపుతున్న బడా వ్యాపారి ఒకరు తాను ఏమీ తప్పు చేయలేదని, ఎలాంటి మోసానికి పాల్పడలేదని బహిరంగంగానే గత వారంలో వ్యాఖ్యానించారు. చేసివుంటే ఇప్పటివరకు తనపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేకపోయారన్నట్లుగా మాట్లాడారు. తాను నిజంగా తప్పు చేసి ఉంటే అంతపెద్ద దేశ యంత్రాంగం నుండి తప్పించుకోవడం సాధ్యం కాదన్నారు. ఆయనే కాదు బ్యాంకులను దగాచేసిన వారెందరో అలానే మాట్లాడుతున్నారు. చట్టంలో కూడా కొన్ని లోపాలున్నాయనే వాదన కూడా నిజమే కావొచ్చు. మన రాజ్యాంగ నిర్మాతలు కుల, మత, వర్గ, లింగ భేదాలు లేకుండా అందరికీ సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగాఅమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. ఇక చట్టం అప్పటిపరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలకు కాలానుగుణంగా సవరించాలనే దర్యాప్తు అధికారుల వాదన కూడా సమంజసమే కావొచ్చు. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నది పరిశీలించాల్సిన విషయం. ధనిక, పేద అని తేడా లేకుండా ఉన్న చట్టాలను ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ప్రశ్న. నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారు? వారిని ఏదో నేరంలో అదుపులోకి

ఒక్క మాట

తీసుకున్నప్పుడు ఎలా ప్రవర్తిస్తారు? అలాగే ఘరానా పెద్దల విషయంలో ఎలాంటి ట్రీట్మెంట్ ఇస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. అందుకే వైట్‌కాలర్ నేరాలు పెరిగిపోతున్నాయి. కోట్ల కొద్దీ దోచేస్తున్నారు. మద్యం వ్యాపారి విజయ్‌మాల్యా కేసునే తీసుకుందాం. ఆయన మోసం 2011లో ఆరంభమైంది. అయినా 2016 వరకు ఫిర్యాదు చేయడానికి కూడా బ్యాంకులు ముందుకు రాలేదు. ఆయన వెనుక ఉన్న రాజకీయ శక్తి అలాంటిది. భారతీయ బ్యాంకులకు ఆయన తొమ్మిదివేల కోట్లకుపైగా టోకరా వేశారని అభియోగం. 2016లో కొన్ని బ్యాంకులు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. విదేశాలకు వెళ్లకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరాయి. న్యాయస్థానం స్పందించేలోగా ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. 2017లో లండన్‌లో అరెస్టు అయిన వెంటనే బెయిల్ దొరికింది. భారత్‌కు తీసుకొచ్చేందుకు దర్యాప్తు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటికీ కొలిక్కిరాలేదు. ఇప్పుడు వడ్డీతో కలిపి దాదాపు ఆ అప్పు ఇరవైవేల కోట్లకుపైగా చేరి ఉండవచ్చు. ఆ సంగతి అటుంచితే కేసు దర్యాప్తునకు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారో, ఎంత వ్యయప్రయాసలకు లోనవుతున్నారో లెక్కకు అందదు. ఇక సాఫ్ట్‌వేర్ కంపెనీ సలహాదారుగా పనిచేసిన ఒక ప్రముఖుడు ఆదాయపు పన్ను ఎగవేయడంలో బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్‌లో పెద్దఎత్తున లావాదేవీలు జరిపాడు. భారీ మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆయుధాల వ్యాపారంలో అత్యంత వివాదాస్పదుడిగా పేరొందిన మరొక ప్రముఖుడి ఇంటిపై జరిపిన దాడుల్లో రక్షణ శాఖ కొనుగోలుకు సంబంధించిన అత్యంత రహస్య కీలక సమాచారం లభించింది. అధికారిక రహస్యాల చట్టాల కింద ఢిల్లీలోని న్యాయస్థానం ఆయనను నేరస్తుడిగా ప్రకటించింది. దర్యాప్తు అధికారులు అప్రమత్తం అయ్యేలోపు ఆయనా విదేశాలకు వెళ్లిపోయాడు. ఇలా ఎన్నో కేసులను ఉదహరించవచ్చు. ఇక బినామీ కంపెనీల పేరుతో ఖాతాలు తెరిచి బ్యాంకులను మోసం చేశాడన్న ఆరోపణలపై ఒక బ్యాంకు డైరెక్టర్‌నే అరెస్టు చేశారు. మరొక బ్యాంకు పూణె జోన్ మాజీ అధిపతి దాదాపు ఎనిమిది కోట్ల రూపాయలకుపైగా దగాకు సహకరించాడన్ని సిబిఐ గతంలో అరెస్టు చేసింది. ఈ బ్యాంకు, ఆ బ్యాంకు అని కాదు. అన్ని బ్యాంకులు మోసాలకు గురైపోతున్నాయి. గుజరాత్‌కు సంబంధించిన ఒక షిప్‌యార్డ్ లిమిటెడ్ సంస్థ ఇరవైరెండువేల కోట్ల రూపాయలకుపైగా బ్యాంకులకు ఎగనామం పెట్టింది. ఆ సంస్థ చేతిలో మోసపోయింది ఒకటో, రెండో కాదు. ఏకంగా ఇరవై ఎనిమిది బ్యాంకుల కన్సార్షియంకు కుచ్చుటోపీ పెట్టింది. ఈ దగా ఒకటి, రెండేళ్లు జరగలేదు. ఎన్నో ఏళ్లుగా కొనసాగినా సంస్థలకు బ్యాంకుల నుండి తీసుకున్న డబ్బు మళ్లీస్తున్నా పసిగట్టలేకపోయారంటే ఏమనుకోవాలి. ఇలా చెప్పుకుంటూపోతే గత రెండు, మూడు దశాబ్దాలుగా బ్యాంకులను మోసం చేసే ఘరానా పెద్దలు పెరిగిపోతున్నారు. ఇందులో కొన్ని సందర్భాల్లో ఆయా బ్యాంకులకు సంబంధించిన కొందరు అధికారులు కూడా వారితో చేతులు కలుపుతున్నారనేది కాదనలేని వాస్తవం. కేవలం రెండేళ్ల వ్యవధిలో ఐదువేల మందికి పైగా బ్యాంకు ఉద్యోగులు రకరకాలు మోసాలు చేసినట్లు రిజర్వుబాంకు గతంలో గుర్తించింది. బ్యాంకుల్లో ఇంటి దొంగలను నియంత్రించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. బ్యాంకులకు వెళ్లి అప్పు కావాలంటే సామాన్యులను సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు. నెలల తరబడి బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటారు. ఇచ్చే రుణానికి నాలుగు రెట్లు అదనంగా విలువ ఉన్న ఆస్తులను తనఖా పెట్టుకుంటారు. వాయిదాల ప్రకారం కిస్తీలు కట్టకపోతే ఎన్‌పిఎ అంటూ, ఆస్తుల రికవరీ పత్రికా ప్రకటన ఇచ్చి నానా యాగీ చేస్తారు. ఇటీవల కాలంలో అప్పుల వసూళ్లకు బ్యాంకు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుంటున్నాయి. కొన్ని బ్యాంకులు అయితే ఆ అప్పులను వసూలు చేయడంలో ప్రైవేట్ వ్యాపారులను మించిపోతున్నాయి. కేవలం పది, ఇరవై వేల రూపాయలు కిస్తీ కట్టలేక, బ్యాంకుల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన అన్నదాతలు ఎందరో ఉన్నారు. అదే బ్యాంకు యాజమాన్యాలు పెద్దల విషయంలో ఇందుకు పూర్తివిరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. రాజకీయ పలుకుబడో లేక లక్ష్మీపుత్రులుగా మారితేనో తమను ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని మించి ఒకరు పోటీపడి ఇటు ప్రజలను, అటు బ్యాంకులను మోసంచేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. ఇలాంటి మోసం చేసేవారిపై ఉక్కుపాదం మోపాలి. అవసరమైతే చట్టానికి మరింత పదునుపెట్టాలి.

# కార్మికుల భద్రతకు భరోసా ఏది?

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్యే విశాఖ స్టీల్ ప్లాంట్‌లోని స్టీల్ మెల్టింగ్ షాప్ (ఎస్ఎంఎస్)లో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘోర దుర్ఘటనలో ఐదుగురు ఉద్యోగులతోపాటు ముగ్గురు కార్మికులు మృత్యువాత పడటం, మరో ఆరుగురు తీవ్రంగా కాలిన గాయాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండటం, వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటం అత్యంత బాధాకరం. ఈ ఘోర, పెను ప్రమాదం ఓ హృదయ విదారక ఘట్టంగా, ఎంతటి వారికైనా ఒక్క క్షణం గగుర్పాటుకు గురిచేసే ఈ విషాదకరమైన ఘటన ఎలా సంభవించింది అనే విషయానికి వస్తే 150టన్నుల ద్రవపు ఉక్కును మోసుకెళ్తున్న భారీ లాడేల్ నుంచి ద్రవపు ఉక్కు ఒక్కసారిగా విస్ఫోటకం చెంది పైకి ఎగిసిపడటం, తద్వారా అందులో ఉన్న సలసల కాగే ఉక్కు ద్రవం నేలపై చెల్లాచెదురుగా పడటంతో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. అంతేకాదు లాడేల్ నుంచి ద్రవం తుళ్ళిన వేగానికి, ఉక్కు ద్రవం వేడికి అక్కడ ఉన్న భారీ క్రేన్ కూడా పూర్తిగా దగ్ధమై ఆ ప్రాంతమంతా క్షణాల్లో మంటలు వ్యాపించడంతో ప్లాంట్ ఒక్కసారిగా అగ్నిగుండంగా మారడాన్ని బట్టి ప్రమాదం అనేది ఏ స్థాయిలో ఎంతటి భారీ స్థాయిలో జరిగిందో మనం ఇట్టే ఊహించవచ్చు. అయితే దేశంలోని ఏ స్టీల్ ప్లాంట్‌లోనూ ఈ తరహా ప్రమాదం గతంలో సంభవించలేదని, లాడెల్ నుంచి ద్రవపు ఉక్కు లీకై మాత్రమే ప్రమాదాలు జరిగేవి, కానీ ఈసారి లాడెల్ నుంచి ద్రవపు ఉక్కు చిచ్చుబుడ్డిలా ఎగిసిపడి ఈ దారుణ దుర్ఘటనకు కారణ భూతమవ్వడం అత్యంత దురదృష్టకరమైన విషయం. గత రెండు నెలలుగా లాడెల్స్ నుంచి ద్రవపు ఉక్కు 27సార్లు లీక్‌కాగా పలుమార్లు కార్మికులు పెను ప్రమాదం నుంచి తప్పించుకోగలిగారు. అయితే దేశంలోని స్టీల్ ప్లాంట్‌లలో లాడేల్‌లోని ఉక్కు ఎగిసిపడటం ఇదే ప్రథమమని కార్మిక సంఘాల ప్రతినిధులు చెబుతుండటం, పైగా ప్రాసెసింగ్ కోసం వాడే




రసాయనాలు నాణ్యత లేనివి కావడం వల్లే కెమికల్ రియాక్షన్ జరిగి ఈ తరహా దుర్ఘటన జరిగిందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో వీటివెనుక ఉన్న నిజనిజాలు నిర్ధారణ చేయాల్సిన గురుతర బాధ్యత స్టీల్ ప్లాంట్ యజమాన్యం వారిపై, అదేమాదిరి ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ఆ స్టీల్ ప్లాంట్ యజమాన్యం ఖచ్చితమైన చర్యలు తీసుకునేలా వారిపై తీవ్ర ఒత్తిడి తీసుకురావాల్సిన కనీస బాధ్యత ప్రస్తుత కేంద్ర ఉక్కు శాఖపై ఎంతైనా వుంది. ఏదిఏమైన 20మంది ఉండాల్సిన పనిప్రదేశంలో కేవలం 12మందితో పని చేయించడం దారుణమని, పనికిరాని వ్యక్తులను డైరెక్టర్లుగా నియమించి భద్రతాప్రమాణాలు పాటించకుండా ఉత్పత్తి చేయడంవల్లే ఇలాంటి తీవ్రమైన ప్రమాదాలు జరుగుతున్నాయని విశాఖస్టీల్ ప్లాంట్ యాజమాన్యంపై అత్యంత తీవ్రవిమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో వీటన్నింటిని ఒకటికి రెండుసార్లు క్షుణంగా పరిశీలించి, పర్యవేక్షణ గావించి, తనిఖీ చేసి మరీ ఈపొరపాట్లు మరోసారి పునరావృతంకాకుండా చూసుకోవాల్సిన గురుతర బాధ్యత విశాఖ స్టీల్ ప్లాంట్ యజమాన్యం వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది. ఏమైనా కార్మికుల భద్రతపై ఏమాత్రం దృష్టిసారించకుండా కేవలం ఉత్పత్తి మాత్రమే లక్ష్యంగా కార్మికులపై ఒత్తిడి పెంచడం మూలాన ఇలాంటి ప్రమాదాలు తరచుగా చోటు చేసుకుంటున్నాయని పలువురు కార్మిక అనుబంధ సంఘాల నాయకులు స్టీల్ ప్లాంట్ యజమాన్యంపై తీవ్ర విమర్శలు చేస్తూన్న నేపథ్యంలో వీటన్నింటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత, కర్తవ్యం స్టీల్ ప్లాంట్ యజమాన్యంపై ఎంతైనా వుంది. అన్నింటికి మించి ఇలాంటి పెద్ద పెద్ద స్టీల్ ప్లాంట్ వంటి సంస్థలలో అయా యజమాన్యాలు అధిక లాభాలకు ఇచ్చేప్రాధాన్యత, కార్మిక భద్రతాప్రమాణాలకు ఇవ్వకుండా చేయడం మూలా నే ఇలాంటి గుండెల్ని పిండి చేసే ఘటనలు, కార్మికుల ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయే, దిగ్భ్రాంతికరమైన సంఘటనలు సంభవిస్తూన్నాయి అనేమాట అక్షరసత్యం. కార్మికుల ప్రాణాలు గాలిలో దీపంలా మారుతుండటం, పెద్దపెద్దసంస్థల యజమాన్యాలు మాత్రంకోట్లకు పడగలు ఎత్తుతుండటం ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ఓ తతంగం, ఓ సాధారణ పరిణామం అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు.

# హారిజంటల్ రిజర్వేషన్ల అసలు తత్వం

ఆచార్య దారపురెడ్డి సూర్యచంద్రరావు

డీఎస్సీ నియామకాల నేపథ్యంలో హారిజాంటల్ రిజర్వేషన్లపై ఉద్భవించిన వివాదం కేవలం కొన్ని ఉద్యోగాల కేటాయింపుల గురించినది కాదు. అది భారతదేశంలో రిజర్వేషన్ వ్యవస్థపై ఉన్న అవగాహన లోపాన్ని, సామాజిక న్యాయం గురించి మనం ఇంకా ఎంత పరిమితంగా ఆలోచిస్తున్నామో వెల్లడించింది. రిజర్వేషన్లు అంటే కేవలం శాతం లెక్కలు కాదని, ప్రాతినిధ్యం అనే ప్రజాస్వామ్య విలువను ప్రతిబింబించే వ్యవస్థ అని గుర్తుచేసింది. చాలా మందికి రిజర్వేషన్ అంటే కేవలం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు కేటాయించిన సామాజిక కోటాలు మాత్రమే గుర్తుకు వస్తాయి. కానీ, భారత రాజ్యాంగం ఆశించిన బహుముఖ సామాజిక న్యాయం అంతటితో ముగిసిపోదు. ఒకే సామాజిక వర్గానికి చెందిన మహిళ, వికలాంగుడు, మాజీ సైనికుడు లేదా క్రీడాకారుడు కూడా వ్యవస్థలో సమాన అవకాశాలు పొందాలనే ఉద్దేశంతో రూపొందించబడిన అత్యంత సంక్లిష్టమైన అంతర్గత రక్షణ వలయమే ఈ 'హారిజాంటల్ రిజర్వేషన్లు'. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(1), 16(4) పరిధిని విశ్లేషిస్తే సమానత్వానికి ఉన్న రెండు భిన్న కోణాలు స్పష్టమవుతాయి. చారిత్రకంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక అవకాశాలు కల్పించడం కోసం ప్రవేశపెట్టిన వర్టికల్ (సామాజిక) రిజర్వేషన్లు ఒక ఎత్తయితే, ఆయా వర్గాల లోపల మళ్లీ వెనుకబడిన ఉపవర్గాలకు రక్షణ కల్పించడం మరోఎత్తు. ఉదాహరణకు, ఒక నిర్దిష్ట సామాజిక వర్గంలో పురుషులతో పోలిస్తే మహిళలు, సాధారణ అభ్యర్థులతో పోలిస్తే దివ్యాంగులు మరింత వెనుకబడి ఉంటారు. కేవలం సామాజిక వర్గాల ఆధారంగానే సీట్లు కేటాయించుకుంటూపోతే, ఆయా వర్గాలలోని మహిళలకు, దివ్యాంగుల వంటి బలహీన ఉపవర్గాలకు అవకాశాలు దక్కకుండాపోతాయి. ఈ అంతర్గత అసమానతలను తొలగించేందుకే 'హారిజాంటల్ విధానం' రూపుదిద్దుకుంది. సూక్ష్మ సాంకేతిక వ్యత్యాసం అర్థం కాకపోవడం వల్లే నియామకాల ప్రతిసారీ వివాదాలు, కోర్టు కేసులు ముసురుకుంటున్నాయి. ఈ విషయంలో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులుఅత్యంత స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశించాయి. ముఖ్యంగా 'అనిల్ కుమార్ గుప్తా', 'రాజేష్ కుమార్ దరియా' కేసులలో సుప్రీంకోర్టు హారిజాంటల్ విధానాన్ని 'ఇంటర్లాకింగ్ రిజర్వేషన్'గా అభివర్ణించింది. న్యాయస్థానం నిర్దేశించిన సూత్రం ప్రకారం, ముందుగా ఓపెన్ మెరిట్, ఆ తర్వాత వర్టికల్




(సామాజిక) రిజర్వేషన్ల ప్రకారం ప్రతి కేటగిరీలో పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీచేయాలి. ఆ తర్వాతే, సదరు కేటగిరీలలో మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికుల నిర్దేశితకోటా భర్తీ అయిందో లేదో సరిచూసుకోవాలి. ఒకవేళ భర్తీ కాకపోతేనే చిట్టచివరి అభ్యర్థులను తొలగించి, ఆయా క్షితిజసమాంతర (హారిజాంటల్) అభ్యర్థులతో భర్తీచేయాలి. ఈ విధానం సామాజిక న్యాయంతో పాటు పరిపాలనా పారదర్శకతను కూడా నిర్ధారిస్తుంది. డీఎస్సీ వివాదం బహిర్గతం చేసిన వాస్తవం డీఎస్సీ నియామకాల సందర్భంగా వచ్చిన అపోహాలు కేవలం పోస్టుల లెక్కలకు సంబంధించినది కాదు. అది ప్రజా విధానాలపై అవగాహన ఎంత అవసరమో గుర్తు చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులు, రోస్టర్ విధానం, న్యాయస్థానాల తీర్పులు అన్నీ అందుబాటులో ఉన్నప్పటికీ, అవి సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో చేరడం లేదు. ఫలితంగా నియామకాల ప్రక్రియ పూర్తయిన తర్వాతే సందోహాలు, ఆరోపణలు, అపోహాలు ఉత్పన్నమవుతున్నాయి. నియామక ప్రక్రియలో పారదర్శకత ఎంత ముఖ్యమో, దానిపై ప్రజలకు అవగాహన కల్పించడంకూడా అంతే ముఖ్యం. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థల్లో 'మెరిట్' అనే భావన కేవలం పరీక్షల్లో సాధించే మార్కులకే పరిమితం కాకూడదు. సామాజిక సమగ్రత, వైవిధ్యం కూడా మెరిట్‌లో భాగమేనని న్యాయవ్యవస్థ సైతం పునరుద్ఘాటించింది. హారిజాంటల్ రిజర్వేషన్లు ఈ మెరిట్‌ప్రాతినిధ్యాల మధ్య ఒక సంపూర్ణ సమతుల్యతను సాధిస్తాయి. ఒకవైపు పోటీని కొనసాగిస్తూనే, మరోవైపు మహిళలు, దివ్యాంగులు వంటి వర్గాలు అవకాశాల నుండి దూరం కాకుండా చూస్తాయి. అయితే ప్రభుత్వ ఉత్తర్వులు, నియామక నియమావళి సాధారణ అభ్యర్థులకు అర్థమయ్యే సరళమైన భాషలో అందుబాటులో లేకపోవడం పెద్ద లోపం. ఇకపై ప్రతి ప్రభుత్వ నియామక నోటిఫికేషన్తో పాటు, హారిజాంటల్ రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారో స్పష్టమైన గ్రాఫికల్ చార్టులు, ఉదాహరణలతో కూడిన వివరణలను కూడా అధికారికంగా విడుదల చేయాలి. సామాజిక న్యాయం అనేది కేవలం కాగితాల మీది అంకెల శాతాలతో ముడిపడి ఉన్నది కాదు, అది సమాజంలోని ప్రతి ఉపవర్గానికి సంపూర్ణంగా అందినప్పుడే రాజ్యాంగ ఆశయం నెరవేరుతుంది. భారతదేశం వంటి వైవిధ్యభరిత సమాజంలో సామాజిక న్యాయం అనేది కేవలం శాతం కేటాయింపుల అంశం కాదు. సమాజంలోని ప్రతి వర్గం, ప్రతి ఉపవర్గం, ప్రతి వ్యక్తి అవకాశాల ప్రవాహంలో భాగస్వామి కావడం దాని అసలు లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించడంలో హారిజాంటల్ రిజర్వేషన్లు ఒక కీలక ప్రజాస్వామ్య సాధనం. అందువల్ల వాటిని వివాదాల కళ్లద్దాల ద్వారా కాకుండా, సమగ్ర ప్రాతినిధ్యం రాజ్యాంగ విలువల దృష్టితో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

# కేన్సర్ మందులు, వ్యాక్సిన్‌లపై ధరలు 50శాతం పెంపు

- గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసిన ఎన్‌పిపిఎ
- అంతర్జాతీయ విపణిలో ధరలు పెరుగుదల



**న్యూఢిల్లీ, జూన్ 12:** క్యాన్సర్ మందులు, టెటనస్ సీరం, చిన్నపిల్లల వ్యాక్సిన్‌ల ధరలు 50 వరకు పెరగనున్నాయిపెరుగుతున్న ముడి పదార్థాల ధరలు, సరఫరా ఆందోళనలను కారణంగా చూపుతూ జాతీయ ఫార్మాస్యూటికల్ ధరల నియంత్రణ అథారిటీ; కీలక ఆంకాలజీ మందులు, ఇమ్యునోగ్లోబులిన్ ఇంజెక్షన్లు, వ్యాక్సిన్‌ల గరిష్ట ధరలను సవరించింది పెరుగుతున్న ముడిసరుకుల ధరలు, సరఫరా అంతరాయాల నేపథ్యంలో రెండు కీలక క్యాన్సర్ మందులైన కార్బోప్లాటిన్, సిస్ప్లాటిన్‌ల లభ్యత కొనసాగేలా చూసేందుకు, వాటి గరిష్ట ధరలను ఒకేసారి 50శాతం పెంచడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కార్బోప్లాటిన్, సిస్ప్లాటిన్‌లు వివిధ రకాల క్యాన్సర్ల చికిత్స కోసం విస్తృతంగా ఉపయోగించే తొలిదశ ఆంకాలజీ ఔషధాలు. ఈ మందుల కొరత, సరఫరా అంతరాయాలపై ఆరోగ్య సంస్థలు, ఆంకాలజిస్టులు, తయారీదారులు తమ దృష్టిని ఆకర్షించారని ఎన్‌పిపిఎ తెలిపింది. మందుల కొరత, అధిక యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్ (ఎపిఐ) ధరలు, వాటి తయారీ వాణిజ్యపరమైన లాభదాయకతపై ఆందోళనలకు సంబంధించిన నివేదికలను సమీక్షించిన తర్వాత ఈ చర్య తీసుకున్నట్లు జూన్ 11న జారీ చేసిన ఒక నోటిఫికేషన్‌లో నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) పేర్కొంది. సవరించిన గరిష్ట ధరల ప్రకారం, వర్తించే జీఎస్‌టిని మినహాయించి, కార్బోప్లాటిన్ ఇంజెక్షన్ (10ఎంజి/ఎంఎల్) ధరను ప్రతి ఎంఎల్‌కి రూ.90.74గా, సిస్ప్లాటిన్ ఇంజెక్షన్ (1ఎంజి/ఎంఎల్) ధరను ప్రతి ఎంఎల్‌కి రూ.10.89గా నిర్ణయించారు. ఈ రెండు మందులలో ఉపయోగించే ఎపిఐల ధరలు ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా పెరిగాయని, ఇది వాటి ఉత్పత్తి, సరఫరా సాధ్యతను ప్రభావితం చేస్తోందని అథారిటీ పేర్కొంది. ఈ మందుల లభ్యతలో ఏ మాత్రం అంతరాయం ఏర్పడినా, అది క్యాన్సర్ చికిత్సకు ఆటంకం కలిగించి, రోగులను ఖరీదైన ప్రత్యామ్నాయాల వైపు మళ్లించేలా చేస్తుందని కూడా అది తెలిపింది. ముడి పదార్థాల ధరలలోని హెచ్చుతగ్గులను పరిగణనలోకి తీసుకుని, ఈ సవరించిన గరిష్ట ధరలను ఆరు నెలల తర్వాత లేదా అవసరమైతే అంతకంటే ముందుగానే సమీక్షిస్తారు.

# రాజ్యసభకు 24 మంది ఎంపీలు ఏకగ్రీవం

**న్యూఢిల్లీ,జూన్ 12:** రాజ్యసభ 2026కు సంబంధించిన ఎన్నికలు తాజాగా జరిగాయి. మొత్తం 27 స్థానాలకు నోటిఫికేషన్ వెలువడి ఎన్నిక జరగగా అందులో 24 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచారు. గురువారం ఫలితాలు వెలువడ్డాయి. వీరిలో 19 మంది బీజేపీ (ఎన్‌డీయే) అభ్యర్థులుకాగా, మిగతా ఐదుగురు కాంగ్రెస్ నుంచి గెలిచారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మరోసారి ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్ నుంచి మీనాక్షినటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాల తర్వాత రాజ్యసభలో ఎన్‌డీయే స్థానాలు 3 పెరగగా, కాంగ్రెస్ ఒక సీటు పెంచుకుంది. ఇంతకుముందు ఈ స్థానాల్లో ఎన్‌డీయే 16 రాజ్యసభ సీట్లు కలిగి ఉండేది. ఇప్పుడు 3 సీట్లు పెరిగాయి. ఇంతకుముందు ఇదే స్థానాల్లో కాంగ్రెస్ 4 సీట్లు కలిగి ఉండేది. ఇప్పుడు అదనంగా మరో సీటు గెలుచుకుంది. ఈ ఎన్నికల ద్వారా ఏపీకి చెందిన వైసీపీ మూడు రాజ్యసభ స్థానాల్ని కోల్పోయింది. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఒక సీటును బీజేపీకి కోల్పోవాల్సి వచ్చింది. తాజా ఫలితాల్లో పార్టీ ప్రకారం గెలిచిన సీట్ల వివరాలివి. ఏపీ నుంచి ఎన్‌డీయే కూటమికి చెందిన పార్టీలు టీడీపీ, జనసేనలు 4 స్థానాలు దక్కించుకున్నాయి. ఇందులో మూడు సీట్లు టీడీపీకి, ఒక సీటు జనసేనకు దక్కాయి. భాష్యం రామకృష్ణ (టీడీపీ) చింతకాయల విజయ్ (టీడీపీ), సానా సతీష్ బాబు (టీడీపీ), లింగమనేని రమేష్ (జనసేన), గుజరాత్ నుంచి నాలుగు స్తానాలు బీజేపీకే దక్కాయి. రాజుభాయ్ శుక్లా, మన్షిన్ పర్మార్, ముకేష్‌భాయ్ రత్వా, జితేంద్ర కంజారియాలు బీజేపీ నుంచి గెలిచారు. కర్ణాటకలో ఒక స్థానం ఎన్‌డీయేకు, మూడు స్థానాలు కాంగ్రెస్ (ఇండియా బ్లాక్)కు దక్కాయి. అవి మల్లికార్జున ఖర్గే (కాంగ్రెస్), మన్సూర్ అలీఖాన్ (కాంగ్రెస్), పవన్ ఖేరా (బీజేపీ), ఎం నాగరాజా (బీజేపీ), మధ్యప్రదేశ్ నుంచి 3 సీట్లు ఎన్‌డీయే కూటమికి దక్కాయి. తరుణ్ చుగ్, రాజనీష్ అగర్వాల్, ముకేష్ కేవత్‌లు బీజేపీ నుంచి గెలిచారు. రాజస్తాన్‌లో రెండు సీట్లు ఎన్‌డీయేకు, ఒకటి కాంగ్రెస్‌కు దక్కాయి. సతీష్ పూనియా (బీజేపీ), అల్కా గుర్జార్ (బీజేపీ), నీరజ్ దంగి (కాంగ్రెస్) గెలుపొందారు. తమిళనాడులో ఒక స్తానాన్ని కాంగ్రెస్ దక్కించుకుంది. టీవీకే మద్దతుతో కాంగ్రెస్ గెలిచింది. తమిళనాడు నుంచి కాంగ్రెస్ తరఫున ప్రవీణ్ చక్రవర్తి గెలిచారు. ఇక అరుణాచల్ ప్రదేశ్ నుంచి బీజేపీ తరఫున తాయ్ తగాక్, మణిపూర్ నుంచి అధికారిమయూమ్ శార్దా దేవి (బీజేపీ), మేఘాలయ నుంచి జేమ్స్ కే సంగ్మా (ఎన్‌పీపీ), మహారాష్ట్ర నుంచి రాజేంద్ర జైన్ (ఎన్‌సీపీ), ఒడిశా నుంచి దేవాశిస్ సమంత్ రాయ్ (బీజేపీ) గెలిచారు.

# ఒమన్ తీరంలో మరో భారతీయ నౌకపై అమెరికా దాడి!

**మస్కట్,జూన్ 12:** ఒమన్ తీరంలో భారతీయ నావికులు ఉన్న వాణిజ్య నౌకలపై వరుస దాడులు కొనసాగుతుండటంతో అమెరికా తీరు పట్ల భారత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. గత 48 గంటల్లో రెండోసారి ఢిల్లీలోని అమెరికా సీనియర్ దౌత్యాధికారిని విదేశాంగ శాఖ పిలిపించి అధికారికంగా నిరసన తెలిపింది. ముందురోజు జరిగిన ఘటనలో 20 మంది భారతీయ సిబ్బంది ఉన్న ఓ వాణిజ్య నౌక దాడికి గురికావడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. అమెరికా అధికారి జేసన్ మీక్స్‌ను పిలిపించి భారత విదేశాంగ శాఖ తమ ఆందోళనలను నేరుగా తెలియజేసింది. గత దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మృతి చెందడంతో పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కాయి. ఒమన్ తీర ప్రాంతంలో నాలుగు రోజుల వ్యవధిలో భారతీయ సిబ్బంది ఉన్న మూడు వాణిజ్య నౌకలను అమెరికా నౌకాదళం లక్ష్యంగా చేసుకుందని భారత ప్రభుత్వం వెల్లడించింది. భారత నావికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. సెట్టెబెల్లో నౌకపై దాడి జరిగిన వెంటనే అమెరికా అధికారులకు గట్టి నిరసన తెలిపినట్లు వెల్లడించారు. ఇలాంటి దాడులు వెంటనే ఆగాలని, సమస్యల పరిష్కారానికి యుద్ధం కంటే చర్చలు, దౌత్య మార్గాలే సరైనవని భారత్ స్పష్టం చేసిందన్నారు. ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిలో అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నౌకాయానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని భారత్ కోరింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించేందుకు అన్ని పక్షాలు సంభాషణల బాట పట్టాలని ఢిల్లీ పిలుపునిచ్చింది.

# నేటి నుంచి ప్రధాని విదేశ పర్యటన




## - 18 వరకు ఫ్రాన్స్, స్లోవేకియాలో టూర్ - ఇరు దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు - జి7 సదస్సుకు హాజరు.. ట్రంప్‌తో భేటీ?

**న్యూఢిల్లీ, జూన్ 12:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 13 నుంచి 18 వరకు ఫ్రాన్స్, స్లోవేకియాలలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోలతో ద్వైపాక్షిక చర్చలు జరుపనున్నారు. అలాగే ఫ్రాన్స్‌లో జరిగే జి7 సదస్సులో పాల్గొని, పారిస్‌లో జరిగే వివాటెక్ టెక్నాలజీ ఈవెంట్‌కు హాజరవుతారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, ప్రధాని మోదీ తన పర్యటనను ఫ్రాన్స్‌లోని నైస్‌లో ప్రారంభిస్తారు. అక్కడ ఆయన జూన్ 14న అధ్యక్షుడు మాక్రాన్‌ను కలుస్తారు. భారత్-ఫ్రాన్స్ ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం కింద ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాల పూర్తి స్థాయిని ఈ ఇద్దరు నాయకులు సమీక్షించే అవకాశం ఉంది. భారత్, ఫ్రాన్స్, ఇతర దేశాలకు చెందిన స్టార్టప్‌లు, వెంచర్ క్యాపిటల్ ఫండ్‌లను ఒకచోట చేర్చే 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని కూడా ఈ ఇద్దరు నాయకులు సంయుక్తంగా ప్రారంభిస్తారు. భారత్-ఫ్రాన్స్ ఆవిష్కరణల సంవత్సరంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జూన్ 14 నుంచి 16 వరకు, ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ స్లోవేకియాలో అధికారిక పర్యటన చేపట్టనున్నారు. 1993లో స్లోవేకియాకు స్వాతంత్రం వచ్చిన తర్వాత, ఆ దేశంలో ఒక భారత ప్రధాని పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ పర్యటన సందర్భంగా, ప్రధాని మోదీ ఫికోతో చర్చలు జరిపి, స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రినిని కలుస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆటో మొబైల్ తయారీ, రైల్వే తయారీ వంటి రంగాలలో సహకారాన్ని విస్తరించడంపై ఈ చర్చలు దృష్టి సారించే అవకాశం ఉంది. ఆ తర్వాత ప్రధాని మోదీ, జూన్ 16, 17 తేదీలలో ఫ్రాన్స్‌లోని ఎవి యాన్‌లో జరిగే జి7 సదస్సులో పాల్గొంటారు. అంతర్జాతీయ సహకారం, ఆర్థిక వృద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వంటి అంశాలపై జి7 నాయకులు, భాగస్వామ్య దేశాలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో ఆయన అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంది. ఈ సదస్సు సందర్భంగా, ప్రధాని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సహా పలువురు ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. తన పర్యటన చివరి దశలో, ప్రధాని మోదీ తదుపరి ద్వైపాక్షిక కార్యక్రమాల కోసం, యూరప్‌లోనే అతిపెద్ద టెక్నాలజీ, స్టార్టప్ ఈవెంట్ అయిన వివాటెక్ సమ్మిట్‌లో పాల్గొనడం కోసం జూన్ 18న ప్యారిస్‌కు వెళ్లనున్నారు. ఆయన ఫ్రాన్స్ రాజధానిలోని భారతీయ సమాజ సభ్యులతో కూడా సంభాషించే అవకాశం ఉంది. ఈ పర్యటన ద్వారా ఫ్రాన్స్, స్లోవేకియాలతో భారతదేశ సంబంధాలు మరింత బలపడతాయని, జి7 దేశాలతో సహకారం పటిష్టం అవుతుందని, ఆవిష్కరణ, డిజిటల్ టెక్నాలజీలు, వ్యవస్థాపకత

# రష్యాచమురు కొనుగోలు చేయమని అమెరికానే చెప్పింది!

## ఫిన్‌ల్యాండ్ పర్యటనలో విదేశాంగమంత్రి జైశంకర్



**హెల్సింకి, జూన్ 12:** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడాన్ని విమర్శిస్తున్న పాశ్చాత్య దేశాలపై విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఘాటుగా స్పందించారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా చమురు కొనుగోలు చేయాలని భారత్‌ను స్వయంగా అమెరికానే కోరిందని వెల్లడించారు. ప్రపంచ మార్కెట్లో ధరలు అదుపులో ఉండాలంటే రష్యా చమురు కొనాలని అప్పట్లో అగ్రరాజ్యం సూచించిందని చెప్పారు. ఫిన్లాండ్ పర్యటనలో భాగంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాపై భారత్ మరీ సానుభూతి చూపుతోందని, ఎక్కువగా రష్యా చమురునే కొనుగోలు చేస్తోందని ఓ జర్నలిస్టు ప్రశ్నించచడంతో గట్టిగా బదులిచ్చారు. తాను చమురు కొనేటప్పుడు ధర, లభ్యత మాత్రమే చూస్తానని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తర్వాత అమెరికా సహా పాశ్చాత్య దేశాలు మాస్కోపై ఆంక్షలు విధించాయి. దీంతో యూరప్ దేశాలు పశ్చిమాసియా దేశాల చమురును ఎక్కువగా కొనుగోలు చేయడం ప్రారంభించాయి. అదే సమయంలో భారత్‌కు అందుబాటులో ఉన్న పెద్ద సరఫరాదారు రష్యానే అయిందని జైశంకర్ వివరించారు. పరిస్థితులే భారత్‌ను ఆ దిశగా నడిపించాయని చెప్పారు. రష్యా చమురు విషయంలో అమెరికా వైఖరిని కూడా ఆయన ప్రశ్నించారు. ఓవైపు రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై టారిఫ్‌లు విధించారని తర్వాత వాటినే ఎత్తివేశారని గుర్తుచేశారు. ఇందులో గొప్ప సూత్రాలు ఏమీ లేవని, దీనికి నైతికత ముసుగు వేయడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. గత ఏడాది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం భారత వస్తువులపై 50 శాతం వరకు టారిఫ్‌లు విధించింది. ఇందులో రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తోందంటూ విధించిన 25 శాతం అదనపు సుంకం కూడా ఉంది. అయితే ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రపంచ ఇంధన మార్కెట్‌లో అనిశ్చితి పెరగడంతో ఆ ఆంక్షలను అమెరికా సడలించింది.

యూరప్ దేశాలపై కూడా జైశంకర్ విమర్శలు గుప్పించారు. భారత్‌పై దాడులకు ఉపయోగించే ఆయుధాలను యూరప్ దేశాలు ఎన్నో ఏళ్లుగా విక్రయిస్తున్నాయని చెప్పారు. భారత ఆయుధాలతో యూరప్‌లోని ఏ దేశంపైనా దాడులు జరగలేదని స్పష్టం చేశారు.

# టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీపై కేసు నమోదు



**కోల్‌కత్తా,జూన్ 12:** టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆమెపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. దక్షిణ కోల్‌కతాలోని నేతాజి నగర్ పోలీస్ స్టేషన్‌లో కోల్‌కతాకు చెందిన ఒక వ్యక్తి మమతపై ఫిర్యాదు చేశాడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మమత గత మార్చిలో ధర్మతలలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకవర్గానికి వ్యతిరేకంగా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని ఆమెపై నమోదైన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి మీరు క్షేమంగా ఉన్నారని, లేకుంటే ఒక వర్గం చేతిలో అణిచివేతకు గురయ్యే వారు అంటూ అప్పట్లో మమత వ్యాఖ్యానించినట్లు ఫిర్యాదులో వివరించారు. ఆమె వ్యాఖ్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు, భయం పెంపొందించేలా, ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా మమత వ్యవహరించారని ఫిర్యాదులో వివరించారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు. మే 20న ఈ ఫిర్యాదు దాఖలైంది. శుక్రవారం ఈ ఫిర్యాదుపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన మమతకు తాజా రాజకీయ పరిణామాలు ఇబ్బందిగా మారిన సంగతి తెలిసిందే. పార్టీకి చెందిన మెజారిటీ నేతలు టీఎంసీని వీడుతున్నారు. ఎంపీలు రెబల్స్‌గా ఏర్పడి బీజేపీకి మద్దతు ప్రకటించారు. తమను ప్రత్యేక వర్గంగా చూడాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. మరోవైపు ఎమ్మెల్యేలు కూడా పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారు. దీంతో పశ్చిమ బెంగాల్‌లో ఇప్పుడు టీఎంసీ భవితవ్యంతోపాటు మమత రాజకీయ భవిష్యత్ కూడా ప్రశ్నార్థకంగా మారింది.

# దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడికి 30 యేళ్ల జైలు



**సియోల్, జూన్ 12:** దేశంలో మార్షల్ లా విధించిన కేసులో దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యేల్ ఇప్పటికే జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. కాగా 2024 అక్టోబరులో ఉత్తర కొరియాలోకి డ్రోన్లు పంపినందుకు ఆయనకు మరో 30 యేళ్ల జైలు శిక్ష విధిస్తున్నట్లు దక్షిణ కొరియాలోని కోర్టు తీర్పు వెలువరించింది. కిమ్ సేనను రెచ్చగొట్టేందుకే ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొంది. చట్టవిరుద్ధంగా పార్లమెంట్‌ను తన గుప్పిట్లోకి తీసుకునేందుకు, నేతలను అరెస్టు చేసేందుకు, అనియంత్రిత అధికారాన్ని చెలాయించేందుకు ఆయన విధించిన 'మార్షల్ లా' విఫలమవడంతో ఓ సాకు సృష్టించుకోవడానికి ఈ చర్యలకు పాల్పడినట్లు వెల్లడించింది.

# ఆ పది శాతం సుంకాలకు ఫెడరల్ కోర్టు ఓకే

**వాషింగ్టన్, జనవరి 12:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. ప్రపంచవ్యాప్తంగా దిగుమతి అయ్యే వస్తువులపై ట్రంప్ విధించిన 10 శాతం గ్లోబల్ సుంకాలను వాషింగ్టన్‌లోని ఫెడరల్ సర్క్యూట్ అప్పీల్స్ కోర్టు సమర్థించింది. ఆ సుంకాల వసూలును కొనసాగించవచ్చని కీలక తీర్పునిచ్చింది. గతేడాది భారత్ సహా అన్ని దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. వాటిని ఈ యేడాది ప్రారంభంలో అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆ వెంటనే ట్రేడ్ యాక్ట్ 1974లోని సెక్షన్ 122ను ఉపయోగించి జూలై 24 వరకు అమలులో ఉండేలా 10 శాతం తాత్కాలిక సుంకాలను ట్రంప్ విధించారు. రెండు వ్యాపార సంస్థలు ఇటీవల దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా..

అక్కడ ట్రంప్‌నకు ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం సుంకాలను నిర్ణయించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టు స్పష్టం చేసింది. ట్రంప్ యంత్రాంగం దీనిపై అప్పీల్ చేయగా.. వారికి అనుకూలంగా న్యాయస్థానం తీర్పునిచ్చింది. కాగా.. ఈ కేసుపై సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సంక్షిప్త వార్తలు

## కోమాలో ఉన్న థాయ్ యువరాణి కన్నుమూత



**బ్యాంకాక్, జూన్ 12:** మూడేళ్లుగా కోమాలో ఉన్న థాయ్‌ల్యాండ్ యువరాణి బజ్రకితియాబా కన్నుమూశారు. ఆమె వయసు 47 ఏళ్లు. డిసెంబర్ 2022లో ఆమె స్పృహ కోల్పోయారు. గుండె పనితీరు రెగ్యులర్‌గా లేని కారణంగా ఆమె గుండె కండరాలకు మైక్రోప్లాస్మా ఇన్‌ఫెక్షన్ అయ్యింది. థాయ్‌ల్యాండ్ రాచకుటుంబం యువరాణి మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించింది. రాజు వజిరలాంగ్‌కార్న్ పెద్ద కుమార్తె ఆమె. ఆ రాజుకు ఏడు మంది పిల్లలు ఉన్నారు. 1978లో డిసెంబర్ 7వ తేదీన తొలి భార్యకు ఆమె జన్మించారు. వైద్య బృందం ఆ యువరాణికి ఇంటెన్సివ్ కేర్ చికిత్స అందించింది. కానీ ఆమె క్రమంగా బలహీనమైనట్లు గుర్తించారు. చూలలోంగ్‌కార్న్ ఆస్పత్రిలో ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదరింపు

**లక్నో,జూన్ 12:** ఇండిగో విమానానికి శుక్రవారం బాంబు బెదిరింపు వచ్చింది. లక్నో నుంచి ఢిల్లీ బయల్దేరాల్సిన విమానానికి బాంబు బెదిరింపు వచ్చిందని ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. విమానం టేకాఫ్ కావడానికి కొద్ది నిమిషాల ముందు బాంబు బెదిరింపు వచ్చింది. సమాచారం అందుకున్న భద్రతాదళాలు వేగంగా స్పందించాయి. విమానాన్ని నిలిపివేశారు. విమానంలోని ప్రయాణికుల్ని, సిబ్బందిని దింపివేశారు. దూరంగా నిలిపి తనిఖీలు చేపడుతున్నారు. సీఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్)తోపాటు స్థానిక పోలీసులు ఈ సెక్యూరిటీ ఆపరేషన్స్‌లో పాల్గొంటున్నారు.

## టాటాలను మళ్లీ తీసుకొస్తాం.. సిఎం సువేందు అధికారి



**కోల్‌కత్తా,జూన్ 12:** పశ్చిమ బెంగాల్‌లో పారిశ్రామిక పెట్టుబడులను పెంపొందించే దిశగా నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి అడుగులువేస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాల క్రితం రాష్ట్రం నుంచి తరలివెళ్లిన టాటా గ్రూప్‌ను మళ్లీ వెనక్కి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం కోల్‌కత్తాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "టాటాలను మేము తిరిగి బెంగాల్‌కు తీసుకు వస్తాం" అని ప్రకటించారు. సుమారు 18 ఏళ్ల క్రితం సింగూర్‌లో టాటా నానో కార్ల ఫ్యాక్టరీ ఏర్పాటుపై తలెత్తిన వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

## బంగ్లాలో శ్రీరాముడి విగ్రహ నిర్మాణపనులు నిలిపివేత



**ఢాకా,జూన్ 12:** బంగ్లాదేశ్‌లో నిర్మాణంలో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద శ్రీరాముడి విగ్రహ పనులను అక్కడి అధికారులు నిలిపివేశారు. గైబాంధా జిల్లాలోని పలాష్‌బారి ప్రాంతంలోని శ్రీశ్రీ రాధా గోవింద, కాళీ ఆలయ ప్రాంగణంలో ఈ భారీ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. స్థానిక ఇస్లామిక్ సంస్థలు, మత ఛాందసవాద గ్రూపుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు ఆలయ నిర్వాహకులు ప్రకటించారు. ఈ నిర్ణయం బంగ్లాదేశ్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా చర్చనీయాంశమైంది.

## 160 యేళ్ల బంగ్లాను నివాసంగా ఎంపికచేసుకున్న సిఎం డికె



**బెంగళూరు,జూన్ 12:** కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తన అధికారిక నివాసం విషయంలో సంప్రదాయానికి భిన్నమైన నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా ముఖ్యమంత్రుల కోసం కేటాయించే కృష్ణ, కావేరి, అనుగ్రహ వంటి అధికారిక బంగ్లాలకు బదులుగా, 160 ఏళ్ల సుదీర్ఘ చారిత్రక నేపథ్యం కలిగిన కుమారకృప బంగ్లాను తన నివాసంగా, కార్యాలయంగా ఆయన ఎంపిక చేసుకున్నారు. ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కావేరి బంగ్లాలోనే నివాసం ఉంటుండటంతో, ఇటీవల ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డీకే శివకుమార్ ఈ ప్రత్యామ్నాయాన్ని ఎంచుకున్నారు.

# ఖొమేనీ అంత్యక్రియలు మరోసారి వాయిదా



**టెహ్రాన్,జూన్ 12:** ఇరాన్ సుప్రీం లీడర్ దివంగత అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు మరోసారి వాయిదా పడ్డాయి. అమెరికా ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఖమేనీ అంత్యక్రియలను జూన్ చివరి వరకు లేదా జూలై ఆరంభం వరకు వాయిదా వేస్తున్నట్లు టెహ్రాన్ మేయర్ ప్రకటించారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, భద్రతా కారణాలు, మొహర్రం మాసంలో ప్రజల సంతాప కార్యక్రమాలు ఉన్నందున ఈ అంత్యక్రియలను జూన్ 26 జూలై 5 మధ్య కాలానికి వాయిదా వేస్తున్నట్లు టెహ్రాన్ మేయర్ అలీరెజా జకాని ప్రకటించారు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన ముహర్రం ప్రారంభంలో అంటే జూన్ ఆరంభంలో ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇరాన్ భావించింది. అయితే, కర్బలా యుద్ధంలో (క్రీ.శ. 680) అమరులైన ప్రముఖ షియా నాయకుడు ఇమామ్ హుస్సేన్ స్మారకార్థం భక్తులు జరిపే వార్షిక సంతాప కార్యక్రమాలను పూర్తి చేసుకునేందుకు వీలుగా ముహర్రం తర్వాతే అంత్యక్రియల నిర్వహించాలని నిర్ణయించినట్లు మేయర్ అలీరేజా వెల్లడించారు.

# రాజీపడిన ప్రధాని - భరతమాత ముద్దుబిడ్డలను రక్షించలేరు

## నావికుల మృతికి మోడీపై రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ, జూన్ 12:** వాణిజ్య నౌకపై అమెరికా సైనిక దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. "రాజీపడిన ప్రధాని" భరతమాత ముద్దుబిడ్డలను రక్షించలేరని, ఎందుకంటే వారి ప్రాణాలు తీసిన వారిని ఆగ్రహానికి గురిచేసే ధైర్యం లేదా శక్తి ఆయనకు లేదని రాహుల్ అన్నారు. 'ఎక్స్' వేదికగా ఈ మేరకు పోస్ట్ చేశారు. ఈ విషయంపై ప్రధాని మోడీ మౌనాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ప్రశ్నించారు. "మూడు రోజుల్లో అంతర్జాతీయ జలాల్లో మూడు నౌకలపై జరిగిన అమెరికా దాడుల్లో ముగ్గురు భారతీయులు మరణించారు. కానీ మన 'రాజీపడిన ప్రధాని' మాత్రం... ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఏదైనా విదేశీ శక్తి ఒక భారతీయుడిని చంపినప్పుడు, ప్రధాని తప్పక స్పందించాలి. కానీ ఆయన ఒక్క మాట కూడా మాట్లాడలేరు. వచ్చే వారం జరగబోయే జి7 సమావేశంలో, మన నావికుల హత్య జరిగిన కొద్ది రోజులకే, మోడీ జీ నవ్వుతూ, ఆలింగనం చేసుకుంటూ, ఒప్పందాలపై సంతకాలు చేస్తారు. కానీ ఆ ముగ్గురు భారతీయుల గురించి మాత్రం ఆయన ఒక్క మాట కూడా మాట్లాడరు" అని మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజీపడిన ప్రధాని భరతమాత ముద్దుబిడ్డలను రక్షించలేరు, ఎందు కంటే ఆ బిడ్డల ప్రాణాలు తీసిన వారిని ఎదిరించే ధైర్యం గానీ, శక్తి గానీ ఆయనకు లేవు" అని గాంధీ పేర్కొన్నారు. ఒమన్ గల్ఫ్ లో ప్రయాణిస్తున్న ఎంటీ సెట్టెబెల్లో అనే వాణిజ్య నౌకపై అమెరికా సైన్యం జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మరణించారు. కానీ దీనిపై ప్రధాని మోడీ ఇప్పటి వరకు ఏం మాట్లాడలేదు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇసి-బిజెపి జుగల్‌బందీతోనే సీటు చోరీ.

ప్రధాని మోడీపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షీ నటరాజన్

# ఇరాన్‌తో ఒప్పందం కోసం 'యురేనియం'పై మెట్టు దిగిన ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 12:** ఇరాన్‌తో డీల్ దాదాపు కొలిక్కి వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. గతంలో కూడా ఆయన పలుమార్లు ఇలాంటి ప్రకటనలు చేసినప్పటికీ.. ఈసారి మాత్రం ఒప్పందం ఖరారయ్యే సంకేతాలే కన్పిస్తున్నాయి. ఇందు కోసం ట్రంప్ ఓ మెట్టు దిగి మరీ ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా సంస్థ సంచలన కథనం వెల్లడించింది. ఇరాన్‌లో శుద్ధి చేసిన యురేనియం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ దేశం చేతుల్లో ఉండొద్దని ట్రంప్ గత కొంతకాలంగా డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. దాన్ని అమెరికాకు అప్పగించాలని లేదంటే నాశనం చేయాలని ఆయన అంతకుముందు చెప్పారు. అయితే, తాజా చర్చల్లో దీనిపై ట్రంప్ కాస్త తగ్గినట్లు తెలుస్తోంది. శుద్ధి చేసిన యురేనియంను ఇరాన్‌లోనే ఉంచేందుకు ఆయన అంగీకరించినట్లు సమాచారం. అయితే, అది ఐరాస ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలోనే ఉండాలని మెలిక పెట్టారట. ఇక, అణు కార్యక్రమాలపై టెహ్రాన్ ఎలాంటి చర్యలు చేపట్టాలన్నా.. అది అమెరికాతో రెండో డీల్ కుదిరిన తర్వాతేనని ట్రంప్ షరతు విధించినట్లు తెలుస్తోంది. తాజా అవగాహన ఒప్పందంలో భాగంగా 30 రోజుల్లోపు హార్మూజ్ జలసంధిని ఎలాంటి టోల్ రుసుములు లేకుండా నౌకల రవాణాకు అందుబాటులోకి తేవాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనికి ప్రతిగా.. అమెరికా ఈ జలమార్గంలో నిర్బంధాన్ని ఎత్తివేయనుంది. ఇక, హార్మూజ్‌ను తెరిచిన తర్వాత 60 రోజులపాటు ఇరాన్‌కు అగ్రరాజ్యం ఆంక్షల మినహాయింపు కల్పించనుందని తెలుస్తోంది.



# భోగాపురం విమానాశ్రయం రెడీ

ప్రయాణ సమయాన్ని 45-50 నిమిషాలకు తగ్గించేలా చర్యలు

## విశాఖపట్నం- ఎయిర్‌పోర్టు మధ్య కొత్త రోడ్డు నెట్‌వర్క్

**విజయనగరం జూన్ 12 ప్రభాతవార్త:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం తుది దశకు చేరుకుంటోంది. విశాఖపట్నం- విమానాశ్రయం మధ్య కనెక్టివిటీని బలోపేతం చేయడానికి ప్రధాన రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగంగా జరుగుతున్నాయి. ప్రణాళిక చేయబడిన యాక్సెస్ నెట్‌వర్క్‌లో భాగంగా, అనకాపల్లి–ఆనందపురం ఎన్‌హెచ్–16 బైపాస్‌కు అనుసంధానించే నాలుగు కీలక రోడ్లు వేగంగా అభివృద్ధి చేయబడుతున్నాయి. వాటిలో రోడ్డు నం.5 (నేరెళ్లవలస– తల్లవలస, 3.83 కి.మీ), రోడ్డు నం.12 (సింహాచలం– సొంత్యం, 8 కి.మీ), రోడ్డు నం.14 (వేపగుంట– జుట్టాడ, 6.35 కి.మీ), మరియు రోడ్డు నం.15 (వేపగుంట– పినగాడి, 7.12 కి.మీ) ఉన్నాయి. ఈ కారిడార్లు పూర్తయిన తర్వాత విమానాశ్రయానికి కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడి, విశాఖపట్నం నగరవాసులకు ప్రయాణ సమయం సుమారు 45-50 నిమిషాలకు తగ్గుతుంది. రోడ్డు అభివృద్ధి పనులు సుమారు 98శాతం పూర్తయ్యాయి, ఈ రోడ్లు జూలై నాటికి అందుబాటులోకి వస్తాయని అంచనా.

**మెరుగైన రోడ్డు నెట్‌వర్క్:** ఈ రహదారులతో విజయనగరం, శ్రీకాకుళం వంటి పొరుగు జిల్లాల ప్రయాణికులకు కూడా ఉపయోగపడుతుంది. ఉత్తరాంధ్రలోని ఈ కొత్త విమానయాన కేంద్రానికి ప్రాంతీయ అందుబాటు మెరుగుపడుతుంది. సుస్థిర రవాణాను ప్రోత్సహించడానికి, చివరి మైలు కనెక్టివిటీ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా నిజుఎనేబుల్ ట్రాన్సిట్ కారిడార్లు, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు కూడా ప్రణాళిక చేయబడుతున్నాయి. ఇవి సమర్థవంతమైన, పర్యావరణహిత ప్రయాణ ఎంపికలను అందిస్తాయి. విమానాశ్రయం యొక్క మొదటి దశ వార్షికంగా 60 లక్షల ప్రయాణికుల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇందులో ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు, అధునాతన కార్గో మౌలిక సదుపాయాలు, నిత్యావసర వస్తువుల కోసం కోల్డ్ చైన్ వ్యవస్థలు ఉంటాయి. సుస్థిర కార్యకలాపాలకు మద్దతుగా 5 ఎండబ్ల్యు సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్ కూడా ప్రణాళిక చేయబడిందని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, విశాఖపట్నం ప్రపంచ స్థాయి పెట్టుబడులు, ఉపాధి కేంద్రంగా మారే దిశగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కేవలం రెండేళ్ల వ్యవధిలోనే ఐటీ, ఉక్కు, ఫార్మాస్యూటికల్ వంటి రంగాల నుండి వచ్చిన భారీ పెట్టుబడులు ఈ ప్రాంత రూపురేఖలను మారుస్తూ, మన యువతకు లక్షలాది ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి. గచ్చిబౌలి, హైదరాబాద్ ఐటీ కారిడార్ వంటి ప్రాంతాల అభివృద్ధిని శంషాబాద్ విమానాశ్రయం ఏ విధంగా వేగవంతం చేసిందో, అలాగే రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మలుపుగా (గేమ్‌ఛేంజర్‌గా) నిలవనుంది. ఇది మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయడంతో పాటు, ప్రపంచ స్థాయి పరిశ్రమలను ఆకర్షిస్తుంది. ప్రముఖ ఆర్థిక కేంద్రంగా విశాఖపట్నం స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. త్వరలోనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించబోతున్నామని కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం విజయనగరం విస్తృత ఉత్తరాంధ్ర ప్రాంతం వృద్ధి గమనాన్ని మార్చివేయబోతోంది. విజయనగరానికి కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ విమానాశ్రయం, అతుకులేని కారిడార్ యాక్సెస్, తగ్గిన ప్రయాణ రద్దీ, అప్‌గ్రేడ్ చేయబడిన రోడ్డు నెట్‌వర్క్‌లు మరియు రాబోయే ఈవి-ఎనేబుల్ రవాణా సేవలతో ప్రాంతీయ చలనశీలతను మెరుగుపరుస్తుంది." ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే జిల్లాలో పారిశ్రామిక పెట్టుబడులు, వాణిజ్య కార్యకలాపాలు, ఐటీ విస్తరణ, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధిని ఆకర్షిస్తోంది. కనెక్టివిటీకి మించి, భోగాపురం విమానాశ్రయం విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం మధ్య ఆర్థిక సమైక్యతను వేగవంతం చేస్తుంది. ఉత్తరాంధ్రను ఒక ప్రధాన వృద్ధి కారిడార్‌గా నిలబెడుతుంది. జి.సాంబ శివరావు, ఛైర్మన్ సీఐఐ ఆంధ్రప్రదేశ్ మరియు ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా మాట్లాడుతూ జీఎంఆర్ గ్రూప్ నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర మరియు విశాఖపట్నం ఆర్థిక వృద్ధికి ఒక పరివర్తనాత్మక చోదక శక్తిగా మారుతుంది. సైనిక నియంత్రణలో ఉన్న విమానాశ్రయం వల్ల ఏర్పడే స్లాట్ పరిమితులను అధిగమించి, ఇది 24/7 అంతర్జాతీయ కనెక్టివిటీని సులభతరం చేస్తుంది. ఎయిర్ కార్గో కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది. అధునాతన ఎంఆర్‌ఓ సౌకర్యాలకు అవకాశాలు కల్పించి స్థానిక ఉపాధిని గణనీయంగా పెంచుతుంది. విమానాశ్రయం మాత్రమే కాకుండా, ఇది పర్యాటకం, రియల్ ఎస్టేట్, పారిశ్రామిక ఎగుమతుల్లో ప్రాంతం తదుపరి దశ వృద్ధిని నడిపిస్తుంది. ఎంఎస్‌ఎంఇలను బలోపేతం చేస్తుంది. మహిళలకు ఎక్కువ ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.

## రెండేళ్ల కూటమి పాలనపై వైసిపి నిరసనలు

• నందిగామలో ఆందోళనలో అపశృతి




విజయవాడలో ఆందోళన చేస్తున్న వైకాంగ్రెస్‌పార్టీ శ్రేణులు

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపట్టింది. ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని, సూపర్ సిక్స్ హామీలను గాలికొదిలేసి ప్రజా సంక్షేమాన్ని పణంగా పెట్టిందని వైఎస్సార్‌సిపి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను 'వెన్నుపోటు పాలన'గా అభివర్ణిస్తూ వైఎస్సార్‌సిపి శ్రేణులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు మోసపోయారని మాజీ మంత్రులు, నాయకులు ఆరోపించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వైఎస్సార్‌సిపి ఆందోళనలో చిన్న అపశృతి చోటు చేసుకుంది. వైఎస్సార్‌సిపి కార్యకర్తలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దున్నపోతును తీసుకొచ్చి నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ అరుణ్, మాజీ ఎమ్మెల్యే మొండితోక ఇంటి నుంచి దున్నపోతుతో ర్యాలీ వచ్చారు. ఈ ర్యాలీలో దున్నపోతు బెదిరి పొడవడంతో పలువురికి గాయాలయ్యాయి. ఆర్డీఒ కార్యాలయం వద్ద దున్నపోతుతో నిరసన చేస్తుండగా ఘటన చోటు చేసుకుంది. అయితే అతి ప్రయాసపై దున్నపోతును అదుపు చేసారు. దీంతో ఊపిరి పీల్చుకున్నారు.

**సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నుంచే అవినీతి మొదలు పెట్టారు: సజ్జల**

2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నుంచే కూటమి అరాచకాలకు పాల్పడుతోందని, వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తాడేపల్లి వైసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను దగా చేశారని సజ్జల మండిపడ్డారు. ప్రజలకు హామీలిచ్చి వంచించడమే చంద్రబాబుకు తెలుసని ఎద్దేవా చేశారు. చంద్రబాబు జీవితాంతమంతా ప్రజలను మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు ఇదే లాస్ట్ టర్మ్ రాజకీయాలని జోస్యం చెప్పారు. అవినీతిలో కూటమి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కూటమి పాలనతో విసిగిపోయారని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపు చూస్తున్నారని సజ్జల వ్యాఖ్యానించారు.

# ఐటిఐ కళాశాల కమిటీ సభ్యుడు హుస్సేన్ దారుణహత్య

• ప్రిన్సిపాల్ శేషయ్యకు తీవ్ర గాయాలు • ఆర్థిక వివాదాలే కారణం.. కమిటీ సమావేశంలో రక్తపాతం



**చీరాల, జూన్ 12 ప్రభాతవార్త:** విద్యాబుద్ధులు నేర్పే ఐటీఐ కళాశాల కాస్తా పాతకక్షలు, ఆర్థిక వివాదాల నేపథ్యంలో రణరంగంగా మారింది. బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపాలెంలోని ఎస్.కె బామ్మ నాయుడు మెమోరియల్ ఐటిఐ కళాశాలలో నిర్వహించిన కమిటీ సమావేశం దారుణ రక్తపాతానికి దారి తీసింది. మాజీ ప్రిన్సిపాల్ తన కుమారుడితో కలిసి ముందే ప్లాన్ ప్రకారం కత్తులతో బరితెగించి చేసిన దాడిలో కమిటీ సభ్యుడు హుస్సేన్ (60) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, ప్రస్తుత ప్రిన్సిపాల్ శేషయ్య తీవ్ర గాయాలతో మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ ఘోర హత్యోదంతం చీరాల పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేపింది.

**పదవి తొలగింపు.. ఆర్థిక వివాదాలు:** పోలీసుల సమాచారం ప్రకారం, ఈపురుపాలెంలోని ఐటిఐ కళాశాలలో గతంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన అబ్దుల్ సత్తార్‌ను యాజమాన్యం ఆ పదవి నుంచి తొలగించి, శేషయ్యకు నూతన బాధ్యతలు అప్పగించింది. అయితే అప్పటి నుండి కాలేజీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీల విషయంలో మాజీ ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్‌కు, కళాశాల కమిటీ సభ్యులకు మధ్య తీవ్ర వివాదం, పాతకక్షలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే కళాశాల భవిష్యత్తు, ఆర్థికాంశాలపై చర్చించేందుకు కమిటీ సభ్యులు అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ మీటింగ్‌కు హాజరైన మాజీ ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్ కమిటీ సభ్యులతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. మాట మాట పెరిగి ఘర్షణ తీవ్రం కావడంతో అబ్దుల్ సత్తార్ తన కుమారుడు జిలానితో కలిసి ముందే దాచి ఉంచిన కత్తితో కమిటీ సభ్యులపై విచక్షణారహితంగా దాడికి తెగబడ్డాడు. హాల్లో ఉన్నవారంతా భయంతో పరుగులు తీస్తుండగా కమిటీ మెంబర్ హుస్సేన్‌ను, ప్రిన్సిపాల్ శేషయ్యలపై నిందితులు ఇద్దరూ విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారు.

**చికిత్స పొందుతూ మృతి:** రక్తమడుగులో పడివున్న బాధితులను స్థానికులు, సిబ్బంది కలిసి చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్ర రక్తస్రావం కావడంతో కమిటీ సభ్యుడు హుస్సేన్(60) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ప్రిన్సిపాల్ శేషయ్య తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో అత్యవసర చికిత్స పొందుతున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న చీరాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘాతుకానికి ఒడిగట్టి పరారైన మాజీ ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్, అతని కుమారుడు జిలానిల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ప్రాణాలు తీసిన వివాహిత సంబంధం

• పురుగులు మందు తాగి ఆత్మహత్య • వివాహిత లీలావతి, చిన్నారి మృతి • మహేష్ పరిస్థితి విషమం

**హొలహర్వి, జూన్ 12 ప్రభాతవార్త;** వివాహిత సంబంధం ప్రాణాలు తీసింది. వివరాల్లోకి వెళితే... హొలహర్వి మండలంలోని గూళ్యం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గూళ్యం గ్రామానికి చెందిన మహేష్(46) అనే వ్యక్తి కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా వణేనూరు గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం ఓ యువతిని పెళ్లి చేసుకున్నాడు. ఆ యువతితో కొన్ని రోజులు కాపురం చేసి విడాకులు తీసుకున్నాడు. తరువాత కర్ణాటక బళ్లారి జిల్లా సంగనకల్లు గ్రామంలో ఓ వికలాంగురాలితో రెండో పెళ్లి చేసుకున్నాడు. పెళ్లి చేసుకుని సంగనకల్లు గ్రామంలోనే స్థిరపడ్డాడు. అయితే అదే గ్రామంలో లీలావతి(35) అనే వివాహితతో పరిచయం పెరిగింది. ఆ పరిచయం వివాహిత సంబంధానికి దారితీసింది. ఇలా కొన్ని రోజులపాటు లీలావతి, మహేష్ మధ్య వివాహిత సంబంధం కొనసాగింది. ఈ విషయం లీలావతి భర్తకు తెలియడంతో పలుమార్లు లీలావతి భర్త దండించాడు. ఈ విషయాన్ని లీలావతి తన ప్రియుడు మహేష్‌తో చెప్పింది. తమ ప్రేమకు భర్త అడ్డువస్తున్నాడని లీలావతి, మహేష్ నాలుగు నెలల చిన్నారిని తీసుకుని నాలుగు రోజుల క్రితం గూళ్యం గ్రామానికి వచ్చారు. గూళ్యం గ్రామంలో వారిని ఎవరూ చేరదీయకపోవడంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామశివారులో ఉండే వంకలో లీలావతి, మహేష్, నాలుగు నెలల చిన్నారితో పాటు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలో లీలావతి నాలుగు నెలల చిన్నారి అక్కడికక్కడే మృతిచెందారు. మహేష్ కొన ఊపిరితో ఉన్నాడు. పొలం పనులకు వెళ్లిన రైతులు చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న హొలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. మృతిచెందిన లీలావతిని నాలుగు నెలల చిన్నారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం బళ్లారి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## జులై 11, 12న సాహిత్య సమ్మేళనం

**విజయవాడ, జులై 12 ప్రభాతవార్త ప్రతినిధి:** మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె), సాహితీ స్రవంతి సంయుక్త ఆధ్వర్యాన జులై 11, 12 తేదీల్లో సాహిత్య సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో మీడియా సమావేశంలో సాహితీ స్రవంతి బాధ్యులు సత్యాజీ, వొరప్రసాద్, ఎంబివికె ప్రతినిధులు గుండు నారాయణరావు, కె.స్వరూపరాణి, టి.క్రాంతి పాల్గొని కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ సమ్మేళనంలో యువ కవులు, రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు. రచయితలు సమాజానికి నిజమైన అభివృద్ధి దిశను చూపించాలి. రచయితలు సృజించే సాహిత్యాన్ని చదవడం ద్వారా ప్రజలు సంస్కారం, మానవీయ విలువలను అలవర్చుకుంటారు. ఈ వర్క్‌షాప్‌ను అనుభవం ఉన్న ప్రముఖులు, వర్తమాన రచయితల మేళవింపుగా నిర్వహిస్తున్నాం. తెలుగు కవులు, రచయితలు ఎక్కడివారైనా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని తమ ఆలోచనలు, అనుభవాల ద్వారా ప్రజోపయోగ కరమైన సాహిత్య సృజనకు దోహదకారులు కావాలి అని కోరారు. ఈసందర్భంగా సాహిత్య సమ్మేళనం పోస్టరును విడుదల చేశారు.

## సైన్స్ సిటీ ఆఫ్ ఎపి నిర్వాహక కమిటీ ఏర్పాటు

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సైన్స్ సిటీ ఆఫ్ ఎపి నిర్వాహక కమిటీని పునర్ వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సభ్య కన్వీనర్‌గా సైన్స్ సిటీ ఆఫ్ ఎపి సిఇఒ వ్యవహరించనున్నారు.

## అమెరికా దాడిలో విశాఖ వాసి మరణించడంపై సిఎం చంద్రబాబు విచారం

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికా క్షిపణి దాడితో విశాఖకు చెందిన చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేష్ మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తంచేశారు. సురేష్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని అధికారులకు సిఎం ఆదేశించారు. సురేష్ మృతదేహాన్ని స్వదేశానికి తెచ్చేందుకు భారత రాయబార కార్యాలయం, ఒమన్ అధికారులతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎపి భవన్ ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. ఒమన్ ప్రభుత్వం, భారత ప్రభుత్వం, ఎంబసితో ఎపి భవన్ నిరంతరం సంప్రదింపులు చేస్తోంది. ఒమన్ తీరంలో ఆయిల్ ట్యాంకర్‌పై క్షిపణి దాడి జరగ్గా సురేష్ మృతి చెందినట్టు గుర్తించారు. సురేష్ ప్రయాణిస్తున్న నౌక ప్రస్తుతం ఒమన్ తీరానికి 30 నాటికల్ మైళ్ల దూరంలో నిలిచిపోయినట్టు సమాచారం. నౌకను ఒడ్డుకు తీసుకురావడానికి ఒమన్ అధికారులు చర్యలు చేపట్టారు. నౌక ఈ అర్ధరాత్రికి పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. అధికారిక గుర్తింపు అనంతరం భారత దేశానికి తరలించనున్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఫిర్యాదారుల సామాజిక హోదా గమనించండి

**- డిజిపికి డిప్యూటీ స్పీకర్ ఫిర్యాదు**

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ఎవరైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేస్తే, సదరు ఫిర్యాదుదారుడి ఎస్సీ హోదాను తప్పనిసరిగా పరిశీలించాలని డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు డిజిపిని కోరారు. ఈ మేరకు ఆయన డిజిపికి ఒక లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల ఎస్పీలకు దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అట్రాసిటీ చట్టం దుర్వినియోగం కాకుండా నిరోధించేందుకే ఈ చర్యలు అవసరమని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన ఒక తీర్పును రఘురామ తన లేఖలో ప్రస్తావించారు. ఆ తీర్పు ప్రకారం క్రైస్తవ మతంలోకి మారిన వారు ఎస్సీ హోదాను కోల్పోతారని, వారికి అట్రాసిటీ చట్టం కింద ఎలాంటి హక్కులు వర్తించవని ఆయన గుర్తు చేశారు. అందువల్ల అట్రాసిటీ చట్టం కింద ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు, ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు గానీ, లేదా నమోదు చేసిన వెంటనే గానీ ఫిర్యాదుదారుడి కుల హోదాను క్షుణ్ణంగా ధ్రువీకరించుకోవాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మతం మారి ఎస్సీ హోదా కోల్పోయిన వారి నుంచి అట్రాసిటీ కేసులను స్వీకరించకుండా చూడాలని రఘురామ డిజిపిని కోరారు.

## అగ్రిగోల్డ్ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట కల్పించింది. అగ్రిగోల్డ్ కేసులతో పాటుగా డిపాజిటర్ల కేసుల్ని విచారణ చేసేందుకు ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు సంబంధించి కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ స్పెషల్ కోర్టు కోసం 21 పోస్టులు, నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పోస్టుల్లో జిల్లా జడ్జి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సహా పలు పోస్టులు ఉన్నాయి. కోర్టుకు సంబంధించిన ఖర్చుల కోసం రూ.5లక్షలు.. కోర్టులో లైబ్రరీ, ఫర్నీచర్ కోసం రూ.10 లక్షలు కేటాయించారు. ఈ స్పెషల్ కోర్టులో అగ్రిగోల్డ్ కేసులతో పాటుగా ఎపి డిపాజిటర్ల రక్షణ చట్టం కింద నమోదైన కేసుల్ని విచారణ చేస్తారు. విజయవాడలో కోర్టును ఏర్పాటు చేయనున్నారు.

## డిఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై న్యాయ విచారణ జరిపించాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**



**విజయవాడ, జూన్ 12 ప్రభాత వార్త ప్రతినిధి:** డిఎస్సీ లో స్పోర్ట్స్ కోటా నియామకాలపై తీవ్రమైన ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వారి సర్టిఫికెట్లను బహిరంగ పర్చాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు.

స్పోర్ట్స్ కోటా ఎంపికకు రూపొందించిన జివోలు, వాటి అమలు తీరుపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి స్పందించాలి. విడివిడిగా జరగాల్సిన డిఎస్సీ ప్రశ్నాపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ ఒకే డైరెక్టర్‌కి ఎందుకు అప్పగించారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. ఈ అంశాలపై ప్రభుత్వ అధికారులు వివరణ ఇచ్చిన ప్రతిసారీ మరికొన్ని సందేహాలు తలెత్తుతున్నాయి.

అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో పాల్గొన్న క్రీడా కారుల్లో కొద్దిమంది స్పోర్ట్స్ కోటాకు ఎంపిక కాకపోవడం అనేక అనుమానాలకు తావునిస్తున్నది. డిఎస్సీ ఉద్యోగ నియామకాలలో అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా జరిపేందుకు న్యాయవిచారణకు ఆదేశించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సిపిఐ(యం) కోరుతుందన్నారు.

# ఏం చేశారని విజయోత్సవ సభ

## పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల



**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** సుపరిపాలన సాగుతోందని, అభివృద్ధి, సంక్షేమం పేరిట విజయోత్సవ సభల పెట్టడానికి కూటమి పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. తిరుపతిలో కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభ నిర్వహించడంపై ఆమె ఆగ్రహం వ్యం చేశారు. విజయోత్సవ సభలో అన్నీ అబద్దాలే చెప్పారని మండిపడ్డారు. మొత్తం ఆరు గ్యారంటీలను ఇప్పటివరకూ అమలు చేయలేదని ఆరోపించారు. సూపర్ సిక్స్‌ను సూపర్ ఫ్లాప్ చేసి, సూపర్ హిట్ అని చెప్పుకోవడం చంద్రబాబుకే సాధ్యం. చేసిన వాగ్దాలను విలువలేదు మేనిఫెస్టో 143 హామీల అమలుకు అతి గతి లేదు. మెగా డిఎస్సీ దగా డిఎస్సీ చేసి, జాబ్ క్యాలెండర్‌ను జాబులు లేని క్యాలెండర్‌గా మార్చారు అని షర్మిల వ్యాఖ్యానించారు. 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఉన్న పెన్షన్లనే ఊడపీకారు. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామని మోసం చేశారు. పేదలకు రెండే లేదా మూడు సెంట్ల భూమి ఇస్తామని మాట తప్పారు. పక్కా ఇండ్లు కట్టిస్తామన్న హామీని తుంగలో తొక్కారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల సంక్షేమాన్ని అటెక్కించారు. కౌలురైతులకు కౌలు కార్డులు దిక్కులేదు. ధరల స్థిరీకరణ అమలు జరగలేదు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, పరికరాలు అందలేదు. చివరికి రైతు పండించిన పట నేలపాలైతే పరిహారంలో ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులకు ముట్టుకోలేదు. 30శాతం విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని 15 వేల కోట్ల ఛార్జీల భారాన్ని మోపారు. ఫీజు రీయింబర్స్ కొనసాగిస్తామని 7వేల కోట్ల బకాయిలు పెట్టారు. ఆరోగ్యశ్రీకి 3 వేల కోట్ల బకాయిలు ఇవ్వడానికి మనసు రావడం లేదు అని షర్మిల ఆరోపించారు.

విభజన హామీలను విస్మరించి, కేంద్రం నుంచి దక్కాల్సిన నిధులపై మాట మాట్లాడకుండా ప్రధాని మోడీ భజన చేస్తూ, మతాల మధ్య విభజన తెస్తూ, క్రిస్టియన్ మైనారిటీల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసి, రాష్ట్రాన్ని ఏమో రూ.3.50 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేసిన పెట్టిన కూటమి రెండేళ్ల పాలన రాష్ట్రానికి పట్టిన మరో దౌర్భాగ్యం అని షర్మిల విమర్శించారు.

# కేశినేని బ్రదర్స్ మధ్య ముదిరిన విభేదాలు

**- విజయవాడ ఎంపి చిన్నిపై ఇడికి నాని ఫిర్యాదు**



**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడల రాజకీయాల్లో కేశినేని సోదరుల మధ్య విభేదాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపి కేశినేని నాని తన సోదరుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు, వ్యాపార భాగస్వాములపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు లేఖ రాశారు. తన ఫిర్యాదులో ఎంపి చిన్ని, ఆయన భార్య జానకి లక్ష్మి కుమారుడు వెంకట్ చౌదరి, రాజ్ కెసిరెడ్డి సహా వారి నెట్‌వర్క్‌కు సంబంధించిన పలు అంశాలపై విచారణ జరపాలని నాని కోరారు. ముఖ్యంగా లిక్కర్ స్కామ్‌కేసులో రాజ్ కెసిరెడ్డి అరెస్టు, జానకి లక్ష్మికి జారీ చేసిన సమన్ల నేపథ్యంలో దర్యాప్తును ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నా యంటూ ఆయన ఆరోపించారు. టికెట్ కేటాయింపులో అవినీతి జరిగిందని టిడిపి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చేసిన ఆరోపణలను కూడా దర్యాప్తులో భాగం చేయాలని నాని కోరారు. టికెట్ కోసం రూ.5 కోట్ల వరకు డిమాండ్ చేశారనే ఆరోపణలతో పాటు, సుంకర రామచంద్రారావు మరియు బొల్లినేని మోహన్‌రావు ఖాతాలకు జరిగిన ఆర్థిక లావాదేవీలపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి కేశినేని డెవలపర్స్ చేపట్టి దుండిగల్, కర్తానూర్ – పటాంచేరుకు, గచ్చిబౌలి, బంజారాహిల్స్ శంకరపల్లి ప్రాంతాల ప్రాజెక్టుల్లో ప్రి లాంచ్ దశలోనే భారీ మొత్తాలు వసూలు చేసి కొనుగోలుదారులను మోసం చేశారంటూ నాని ఆరోపించారు. అలాగే సహితి ఇన్‌ఫ్రా స్కామ్‌తో సంబంధాలపై కూడా దర్యాప్తు జరపాలని కోరారు.

## చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనను నిరసిస్తూ కాకాణి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**ముత్తుకూరు (నెల్లూరు), జూన్ 12 ప్రభాతవార్త:** ముత్తుకూరు మండల కేంద్రంలో చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనను నిరసిస్తూ మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం సెంటర్ వరకు, చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, సర్వేపల్లి పరిశీలకులు వీరి చలపతి, వైఎస్‌ఆర్సిపి మండల కన్వీనర్ మెట్టా విష్ణు వర్ధన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలతో కలిసి భారీ నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మండల వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని శాలువాలతో సత్కరించి, గజమాలతో స్వాగతం పలికారు. డీఎస్సీ లో జరిగిన అవకతవకలకు నిరసనగా కాకాణి గోవర్ధన్ రెడ్డి, పూజితమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, నిరుద్యోగులు, యువతతో కలిసి డీఎస్సీ నోటిఫికేషన్ ప్రతులకు నిప్పంటించి, తగులబెట్టారు.

## ఎపి కళాకారులకు కేంద్ర పురస్కారాలు

**గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందనలు**



**విజయవాడ, జూన్ 12 ప్రభాత వార్త ప్రతినిధి:** కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాలను పొందిన రాష్ట్ర కళాకారులకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అభినందనలు తెలిపారు. సంగీత నాటక అకాడమీ నుంచి ప్రతిష్టాత్మక అకాడమీ రత్న ఫెలోషిప్ అవార్డును పొందిన కూచిపూడి గురువు పసుమర్తి రత్తయ్య శర్మకు ఆరంగంలో విశేష కృషి చేశారన్నారు. బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందుకున్న వేదాంతం సిద్ధేంద్ర వరప్రసాద్, పసుమర్తి పావనిలు నేటి తరం సంప్రదాయ కళారూపాలపైనా వాటి సాధనలోనూ ఎటువంటి పరిశ్రమ చేస్తున్నారనడానికి వారికి లభించిన గుర్తింపు తేటతెల్లం చేస్తోందన్నారు. పురాతనమైన తోలుబొమ్మలాట కళా రూపం పరిరక్షణకు సంగీత నాటక అకాడమీ అవార్డును గెలుచుకున్న విద్వాంసులు సింధే చిదంబర రావు మంచి కళాకారుడిగా గుర్తింపు పొందారని ప్రశంసించారు. తెలుగు పద్య నాటక రంగంలో కృషికి గాను, నటన విభాగంలో ప్రతిష్టాత్మక సంగీత నాటక అకాడమీ అవార్డును గెలుచుకున్న ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ రాష్ట్రానికికే గర్వకారణంగా నిలిచారని గవర్నర్ కొనియాడారు. గోపాలకృష్ణ తెలుగు పద్య నాటక రంగంలో నిష్ణాతులని, శాస్త్రీయ నాటక సంప్రదాయాన్ని ప్రోత్సహించడానికి, పరిరక్షించడానికి ఆయన చేసిన కృషికి ఈ అవార్డు ఒక గుర్తింపు అని గవర్నర్ అన్నారు.

# తాడిపత్రిలో రాజకీయ రగడ

**• మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిపై కేసు నమోదు చేయాలి • పోలీస్ స్టేషన్ వద్ద జెసి ప్రభాకర్‌రెడ్డి బైఠాయింపు • స్టేషన్ గేటు వద్ద మంచం వేసుకుని జెసి నిరసన**


టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద మంచం వేసుకుని నిరసన తెలుపుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రి అర్బన్, జూన్ 12 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయ రగడ తారాస్థాయికి చేరింది. వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం టిడిపి మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుటే మంచం వేసుకుని స్నానం చేసి దాదాపు 6 గంటల పాటు నిరసనకు దిగారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు కాపాడుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆందోళన చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేయడంతో జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆందోళన విరమించారు. రెండు రోజుల క్రితం జరిగిన వైఎస్ఆర్‌సిపి సమావేశంలో టిడిపి కౌన్సిలర్లు, నాయకులపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. టిడిపి కౌన్సిలర్లను అవమానించేలా మాట్లాడటమే కాకుండా, హైకోర్టు విధించిన ఆంక్షలను సైతం ఉల్లంఘించారని ఆరోపిస్తూ జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే ఫిర్యాదు చేసినప్పటికీ కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జె.సి ప్రభాకర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్ ఎదుటే మంచం వేసుకుని నిరసన ప్రారంభించారు. సాధారణ వ్యక్తి అయితే వెంటనే కేసు నమోదు చేసే పోలీసులు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి విషయంలో మాత్రం ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని, చట్టం అందరికీ ఒకటే కాదా అని పోలీసులను ప్రశ్నించారు. కేతిరెడ్డిని రాజకీయంగా కాపాడేందుకే కేసు నమోదు చేయడం లేదని ఆరోపణలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేసు నమోదు చేసే వరకు పోరాటం ఆగదని టిడిపి శ్రేణులు స్పష్టం చేశాయి. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై చర్యలు తీసుకోవాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి చేపట్టిన నిరసనతో తాడిపత్రి రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేతిరెడ్డి పెద్దారెడ్డి హైకోర్టు ఆదేశాలను పాటించకుండా తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నా పోలీసులు మిన్నకుండి పోతున్నారన్నారు. తాము ప్రజాస్వామ్య పద్ధతిలో వెళుతున్నా పోలీసులు అప్పుడు ఇప్పుడు తమకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. కేతిరెడ్డి పెద్దారెడ్డిపై బిఎన్ఎస్ యాక్ట్ 196 (1) సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి జె.సి ప్రభాకర్‌రెడ్డికి అందజేసిన తరువాత ఆయన తన అనుచరులతో కలిసి ఇంటికి వెళ్ళిపోయారు.

# వెన్నుపోటు నిరసనకు పోలీసుల పోటు

**• తాడిపత్రికి వేలాదిగా తరలివచ్చిన వైకాపా శ్రేణులు • పెద్దారెడ్డి నిరసన ర్యాలీని అడ్డుకున్న పోలీసులు • ఉన్నత న్యాయస్థానం ఊరటకు పోలీసుల అడ్డుకట్ట**


పోలీసుల చర్యలకు నిరసనగా బైఠాయించిన పెద్దారెడ్డి

**తాడిపత్రి, జూన్ 12 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రిలో శుక్రవారం తలపెట్టిన చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళ కార్యక్రమానికి పోలీసుల పోటు తప్పలేదు. రెండేళ్ల తర్వాత మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్వేచ్ఛగా నియోజకవర్గంలో తిరగొచ్చనే హైకోర్టు తీర్పుతో వైకాపా శ్రేణుల్లో నూతనోత్సాహం పెల్లుబికింది. దీంతో నియోజక వర్గం నలుమూలల నుంచి వేలాది మంది వైకాపా నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఉదయాన్నే భగత్‌సింగ్ నగర్‌లోని పెద్దారెడ్డి ఇంటికి చేరు కున్నారు. నాయకులు, కార్యకర్తలతో కలసి ర్యాలీగా నిరసన వ్యక్తం చేస్తూ పెద్దారెడ్డి తన ఇంటి వద్ద నుంచి వైయస్సార్ సర్కిల్‌కు బయలు దేరారు. ఇంతో సిఐ శివగంగాధర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున పోలీసులు పెద్దారెడ్డి ఇంటికి చేరుకొని అనుమతి లేదంటూ ర్యాలీని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారెడ్డి సారథ్యంలో నాయకులు, కార్యకర్తలకు పోలీసులకు నడుమ తోపులాట చోటు చేసుకుంది. ప్రభుత్వ, పోలీసు వ్యతిరేక నినాదాలతో పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి.

పోలీసుల చర్యలకు నిరసనగా అడ్డుకున్న చోటనే పెద్దారెడ్డి నిరసనకు దిగి బైఠాయించారు. కొద్ది సేపటి తరువాత పెద్దారెడ్డిని పోలీసులు అనంతపురానికి తరలించారు. అనంతపురానికి చేరుకున్న తరువాత ఆయన జిల్లా నాయకులతో కలసి పోలీసు హెడ్ క్వార్టర్స్ ముంగిట ఆందోళనకు దిగారు. వైకాపా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ ఎంపి గోరంట్ల మాధవ్‌తో కలసి కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎస్పీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పేరం స్వర్ణలత, వెన్నపూస వెంకట్రామిరెడ్డి, బోగాతి బ్రహ్మానందరెడ్డి, సజ్జలదిన్నె రాజు, ఆలూరు రామేశ్వరరెడ్డి, ఎద్దుల శరభారెడ్డి, ఆర్సీ ఓబుళరెడ్డి, వేమనాథరెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పెద్దపేట లక్ష్మిదేవి, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దారెడ్డిపై కేసు నమోదు:** వైకాపా నాయకులతో ఈ నెల 9న తాడిపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారనే ఫిర్యాదు మేరకు శుక్రవారం పట్టణ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. రాష్ట్ర టిఎన్‌టియుసి నాయకుడు పరిమి సోమశేఖర్ నాయుడు ఫిర్యాదు మేరకు పోలీసులు 196(1) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. పెద్దారెడ్డిపై కేసు నమోదు చేసిన సిఐ ఆరోహణరావు ఎఫ్ఐఆర్‌ను అందించిన తరువాతనే మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి పోలీసు స్టేషన్ ఎదుట చేపట్టిన ఆందోళనను విరమించారు.

# టిటిడి ఉద్యోగుల గృహ స్థలాల కేటాయింపు

**• జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష • పెండింగ్ సమస్యలపై చర్చ**



**తిరుపతి, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఉద్యోగులకు గృహ స్థలాల కేటాయింపునకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జ్యోతుల నెహ్రూ, కమిటీ సభ్యులు, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డితో శుక్రవారం సాయంత్రం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

వడమాలపేట మండలం పాదిరేడు అరణ్య ప్రాంతం, ఏర్పేడు మండలం పల్లం గ్రామంలో టిటిడి ఉద్యోగులకు గృహ స్థలాల కేటాయింపుకు సంబంధించి తలెత్తిన సమస్యలు, పెండింగ్ అంశాలు, భూసంబంధిత పరిపాలనా అంశాలపై రెవెన్యూ శాఖ అధికారులు, టిటిడి అధికారులు, బోర్డు సభ్యులతో కలిసి సమగ్రంగా చర్చించారు. టిటిడి ఉద్యోగుల ప్రతినిధులు తమ సమస్యలను, గృహ స్థలాల కేటాయింపులో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు.

ఉద్యోగులు వ్యక్తం చేసిన సమస్యలను సానుకూలంగా పరిశీలించి, చట్టబద్ధమైన పరిధిలో వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ హామీ ఇచ్చారు. గృహ స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన పరిపాలనా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్ అంశాల పరిష్కారానికి సమన్వయంతో పనిచేసి, త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.



బాలకార్మిక నిర్మూలన అవగాహనా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా

# బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

**• ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా**

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త:** బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండాలని ఈదిశగా అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్మికశాఖ, వాసవ్య మహిళామండలి, మహిళా శిశుసంక్షేమశాఖ, ఫోరంఫర్ చైల్డ్‌రైట్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం విజయవాడ భవానిపురంలోని పున్నమిఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అవగాహన పోస్టర్‌లను కలెక్టర్ ఆవిష్కరించి, అనంతరం ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ బాల్యంలో ఆటపాటలతో విద్యనేర్చుకోవాల్సిన చిన్నారులు బాలకార్మికవ్యవస్థ కారణంగా వారి హక్కులను కోల్పోవటమే కాకుండా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాల్సిన వీరు తమ బంగారు జీవితాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించటం సమాజంలో ప్రతిఒక్క పౌరుడు తమ బాధ్యతగా గుర్తించి బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే సంబందిత అధికారులకు తెలియచేయాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో కార్మికశాఖ డిప్యూటీ కమీషనర్ జి.ధనలక్ష్మీ, ఐసిడిఎస్ పిడి రుక్సానా సుల్తానాబేగం, ఫోరంఫర్‌చైల్డ్ జిల్లా కోఆర్డినేటర్ అరవ రమేష్, నగరపాలకసంస్థ అదనపు కమీషనర్ చంద్రశేఖర్, పొల్యూషన్‌బోర్డు ఈఈ శ్రీనివాసరావు, పరిశ్రమలశాఖ జిల్లామేనేజర్ యం.మధు తదితరులు పాల్గొన్నారు.

# 17న దుర్గమ్మ గుడిలో ఉచితంగా సామూహిక అక్షరాభ్యాసాలు


క్యూలైన్లలో భక్తుల రద్దీ

**ఇంద్రకీలాద్రి, జూన్ 12 ప్రభాతవార్త:** విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఈనెల 17న నిజ జేష్ఠమాస తదియ తిథినాడు 250 మందికి ఉచితంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిస్తామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. మహా మండపంలోని 6వ అంతస్తులో నిర్వహిస్తున్న అక్షరాభ్యాసాలు పూర్తయిన తరువాత ఆయా పిల్లలు, తల్లిదండ్రులకు రు.300 క్యూలైన్లో ఉచిత దర్శనము, పులిహోరం, శ్రీ అమ్మవారి శక్తికంకణం, రాత పలక, బలపము, పాకెట్ సైజ్ ఫొటో, చక్కెర పొంగలి ప్రసాదంగా అందిస్తామన్నారు. ఆసక్తులు 5 సం. లోపు వయస్సున్న పిల్లల వివరాలతో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. కనకదుర్గమ్మ. ఓఆర్‌జి వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌ల ద్వారా ఈనెల 14 నుండి రిజర్వేషన్లు చేసుకుని ఆ టికెట్‌ను అక్షరాభ్యాసం రోజున తీసుకుని వచ్చి పాల్గొన వచ్చన్నారు.

**దుర్గమ్మ సేవలో కలెక్టర్, సిపిలు:** దుర్గమ్మని శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా దంపతులు, సిపి రాజశేఖర్ బాబు దంపతులు దర్శించుకున్నారు. వారికి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఒ వికె శీనానాయక్‌లు దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**పోటెత్తిన భక్తులు:** దుర్గమ్మ ఆలయంలో శ్రీ అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం, వేసవి సెలవుల సందర్భంగా పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులకు సౌకర్యవంతంగా దర్శనమయ్యేలా ఇఒ చర్యలు తీసుకున్నారు. భక్తులకు మంచినీరు, మజ్జిగ, పిల్లలకు పాలు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టారు.

**నిత్యాన్నదాన పథకానికి భారీ విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఒంగోలుకు చెందిన బబ్బూరి సుబ్బారావు దంపతులు వారి కుటుంబసభ్యులతో కలిసి రు.9 లక్షల విరాళ మందించారు. విజయవాడకు చెందిన ఎం శ్రీనివాసరావు రు.1 లక్ష విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. మరోదాత విజయవాడకు చెందిన సాదు వెంకట సుబ్బారావు గుప్తా దంపతులు రు.1,11,111ల విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. ఆయా దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## యోగ సాధన ఎంతో ప్రయోజనం

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త:** అనునిత్యం యోగసాధన చేయటం వల్ల మనసుకు, శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా విజయవాడ బెరంపార్కు ఆవరణలో శుక్రవారం నిర్వహించి యోగశిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని యోగాసనాలు వేసారు.

ఈసందర్భంగా యోగసాధన వల్ల కలిగే ప్రయోజనాలను కలెక్టర్ వివరిస్తూ ప్రతిరోజూ 45 నిముషాలపాటు యోగసాధన చేయటం వల్ల మనసుకు ప్రశాంతత లభించటమే కాకుండా శరీరం ఉత్తేజితమవుతుందన్నారు. రోజూ యోగసాధన చేయటం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయన్నారు.

ప్రతిఒక్కరూ యోగసాధన చేయాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆయుష్ జిల్లానోడల్ అధికారి డాక్టర్ ప్రియదర్శిని, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ చంద్రశేఖర్, సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా లబ్ధి

**తిరుపతి, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రెండేళ్ళ ఎన్‌డియే కూటమి ప్రభుత్వం పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి సదస్సులో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా తాను పొందిన లబ్దిని, తన అనుభవాన్ని ఉష ఈ సందర్భంగా వివరించారు. ప్రకృతి వ్యవసాయంతో తనకు కలిగిన మేలును చంద్రబాబు అనే రైతు చెప్పారు. తన ఐదుగురు పిల్లలకు తల్లికి వందనం నిధులు తన ఖాతాలో జమ అయ్యాయని, చక్కగా చదువుకుంటున్నారని తల్లికి వందనం లబ్ధిదారు పులిచర్ల నాగమ్మ సంతోషంగా చెప్పారు. తనకు కూటమి ప్రభుత్వం ఇల్లు ఇచ్చిందని నాగమ్మ సభా వేదికగా వెల్లడించింది. రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వీడియోను ప్రజెంట్ చేశారు. రెండేళ్ళ కాలంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు, ప్రాంతాల వారీగా జరిగిన అభివృద్ధిని అద్దం పట్టేలా వీడియోను రూపొందించారు. కేంద్రం అందించిన సాయాన్ని, ప్రధాని మోడీ అందిస్తోన్న సహకారాన్ని వివరిస్తూ వీడియోను ప్రజెంట్ చేశారు. స్వర్ణాంధ్ర సాధన దిశగా సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఎలా పని చేస్తున్నారనే విషయాలను క్రోడికరిస్తూ వీడియో రూపకల్పన చేశారు.

# గంజాయి కూపంలో అందాల మోడల్!

**బ్యాంకాక్ నుంచి తరలిస్తూ ముంబయిలో పట్టుబడిన వైనం**

**గంజాయి విలువ రూ. 11 కోట్లుపైనే**


ముంబయిలో గంజాయితో అధికారులకు పట్టుబడిన మోడల్ హర్షసన్నీ

**హైదరాబాద్ జూన్ 12, ప్రభాతవార్త:** మోడలింగ్‌లో రాణిస్తూ, కేరళ అందాల పోటీల్లో కిరీటం అందుకున్న ఓ యువతి గంజాయి స్మగ్లింగ్ బ్యాచ్ తో చేతులు కలిపి బ్యాంకాక్ నుంచి 11.82 కోట్ల విలువ చేసే నాణ్యమైన ఓజి గంజాయి తరలిస్తూ ముంబయి విమానాశ్ర యంలో కస్టమ్స్ అధి కారులకు దొరికిపోయింది. ఈ ఘటన కేరళలో సంచలనం రేపింది. వివరాలు ఇలావున్నాయి. బ్యాంకాక్‌లో భారత్‌కు చెందిన కొందరు బడా స్మగ్లరు ఏకంగా ఓజిను సాగుచేస్తున్న విషయాన్ని ఈగల్ పోలీసులు రట్టు చేసి దీనిపై ఎన్‌సిఆర్‌బికి సమాచారం ఇచ్చారు. ఈ స్మగ్లర్ల ముఠాలో కే రళకు చెందిన ఓ స్మగ్లర్ హైద రాబాద్‌కు చెందిన మహిళా జూనియర్ ఆర్టి స్టు సూరికళతో ఓజిని తరలించగా శంషా బాద్ విమానాశ్ర యంలో దొ రికిపోవ డం తెలిసిందే. ఈ ముఠాలో మరి కొందరు వున్నట్లు అందిన సమాచారంపై విమానాశ్రయాల్లో కస్టమ్స్ అధికారులు నిఘా వుంచారు. ఈ క్రమంలో కేరళకు చెందిన హర్ష సన్నీ (28) శుక్రవారం ఉదయం ముంబాయి విమా నాశ్రయంలో ఓజి తరలిస్తూ పట్టుబడింది. కేరళలో జరిగిన అనేక అందాల పోటీల్లో పాల్గొని బహుమతులు కూడా అందుకుని. మిసెస్ కేరళ పోటీలో కూడా సన్నీ పాల్గొంది.

కాగా ఇటీవల బ్యాంకాక్ వెళ్లిన సన్నీ అక్కడ గంజాయి బ్యాచ్‌తో చేతులు కలిపిందని సమాచారం రాగా ఆమెపై నిఘా వుంచారు. శుక్రవారం ఉదయం ముంబ యిలోని ఛత్రపతి శివాజి మహారాజ్ అంత ర్జాతీయ విమానాశ్రయంలో సన్నీ దిగింది. అయితే లగేజి క్లియరెన్స్ సమయంలో ఆమె ప్రవర్తనపై కస్టమ్స్ అ ధికారులకు అనుమానం వచ్చింది. దీంతో కస్టమ్స్ అధికారులు ఆమెను పక్కకు పిలిచి ఆమె వద్ద వున్న ట్రావెల్ బ్యాగ్‌తో పాటు ఇతర లగేజిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఒక బ్యాగులో చిన్నపాటి 12 ప్లాస్టిక్ ప్యాకెట్లు కనిపించాయి.

వాటిలో పచ్చటి పదార్థం వుంది. దీంతో కస్టమ్స్ అధి కారులకు అనుమానం వచ్చి ఎన్‌డిపిఎస్ కిట్‌తో వాటిని పరీక్షించగా అత్యంత ఖరీదైన నాణ్యమైన హైడ్రోపోనిక్ మారిజువానా (ఓజి)గా తేలింది. ఈ ఓజి గంజాయి 11 కిలోలు బరువు వుంది. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో 11.82 కోట్ల రూపాయలుగా తేలింది. దీంతో కస్టమ్స్ అధి కారులు సన్నీని అరెస్టు చేసి ఆమెపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలిం చారు. సన్నీ అరెస్టు విషయాన్ని కస్టమ్స్ అధికా రులు తెలంగాణ ఈగల్ పోలీసులతోపాటు కేంద్ర ఎన్‌డిపిఎస్‌కు సమాచారం అందించారు. కాగా సన్నీని మరింతగా విచారించేందుకు కస్టమ్స్ అధికారులు కస్టడీలోకి తీసుకునే వీలుంది.

# ఈగల్ పోలీసులకు పట్టుబడిన అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లర్లు

**రూ.50 లక్షల మెపెడ్రోన్ పట్టివేత**


నిందితుల వద్ద పట్టుబడిన మెపెడ్రోన్. అంతర్జాతీయ సింథటిక్ డ్రగ్స్ స్మగ్లర్లు.

**హైదరాబాద్ జూన్ 12, ప్రభాతవార్త:** ఈగల్ పోలీసులకు మరో ఇద్దరు అంతర్జాతీయ సింథటిక్ డ్రగ్ స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీ రి వద్ద నుంచి 50 లక్షల రూపాయల ఖరీదు చేసే 750 గ్రాముల మెపెడ్రోన్ డ్రగ్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఈగల్ డై రక్టర్ సందీప్ శాండిల్యా శుక్రవారం మీడియాకు వెల్లడించారు. సూర్యాపేట్ జిల్లాకు చెందిన మత్స్యగిరి కేసరి (38), భువనగిరి జిల్లా మోత్కూ రుకు చెందిన నిమ్మల నరేష్ (38)లు 2015 నుంచి సింథటిక్ డ్రగ్స్‌ను దేశ వ్యాప్తంగా అనేక నగరాలకు స్మగ్లింగ్ చేస్తున్నారు. వీరి ముఠాలో గుజరాత్‌కు చెందిన సంతోష్ సింగ్, విజయ్, అశ్విని పాఠక్, ఫయాజ్ అనే స్మగ్లర్లు వున్నారు. తమ వ్యాపారం కోసం కేసరి 2015లో అబ్దుల్లా పూర్‌మెట్‌లోని బాచారంలో సాయి కెమికల్స్ అనే కంపెనీలో కెమిస్ట్‌గా చేరి ఏడాది పాటు పనిచేసి సింథటిక్ డ్రగ్స్ తయారీలో ప్రావిణ్యం సం పాదించాడు. ఈ సమయంలోనే గుజరాత్‌కు చెందిన సంతోష్ సింగ్, విజయ్, అశ్విని పాఠక్, ఫయాజ్‌లు కేసరితో చేతులు కలిపి మెపెడ్రోన్ డ్ర గ్ తయారు చేయడంపై పరిజ్ఞానం సంపాదించాడు. కాగా 2017లో విజయ్, సంతోష్‌లు మధ్యప్రదేశ్‌లో అరెస్టవగా బెయిలుపై వచ్చి మళ్లీ డ్రగ్స్ తయారు చేయసాగారు. దీని తరువాత పలు రాష్ట్రాల్లో ఈ ముఠా సభ్యులు పట్టుబడ్డారు.

తాజాగా కేసరి, నిమ్మల నరేష్‌లు అబ్దుల్లాపూర్ మెట్ వద్ద సొంతంగా ఒక కెమికల్ ఫ్యాక్టరీని స్థాపించి మెపెడ్రోన్‌ను తయారు చేస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులుశుక్రవారం ఉదయం దాడిచేశారు. ఈ సందర్భంగా కేసరి, నరేష్ పట్టుబడగా వారి వద్ద 750 గ్రాముల మెపెడ్రోన్‌తో వుండగా జప్తు చేశారు. అనంతరం వీరు ఏర్పాటు చేసిన కెమికల్ ఫ్యాక్టరీని ధ్వంసం చేసి అందులోని వస్తువులను, ఒక కారును, మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు.

# మేటి షూటర్ జస్పాల్‌రాణా ఆకస్మిక మృతి




**న్యూఢిల్లీ, జూన్ 12:** భారత దిగ్గజ షూటర్ జస్పాల్ రాణా(49) ఆకస్మికంగా కన్నుమూసారు. ఆసియా క్రీడల్లో ఆయన గతంలో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. భారతీయ పిస్తోల్ షూటర్లకు కోచ్‌గా కొనసాగుతున్న జస్పాల్ రాణా అనూహ్య రీతిలో తుదిశ్వాస విడిచారు. గురువారం రాత్రి ఆయన ప్రాణాలు విడిచినట్లు సమీప మిత్రులు, బంధువులు తెలిపారు. జర్మనీలోని మునిచ్ ఇటీవల జరిగిన షూటింగ్ ఈవెంట్‌కు జస్పాల్ రాణా హాజరయ్యారు. అయితే అక్కడ ఆయన అస్వస్థతకు గురయ్యాడు. ఆ ఈవెంట్‌లో భారత షూటర్లు రాణించారు. రెండు గోల్డ్, రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు. జర్మనీ నుంచి వస్తున్న సమయంలో జస్పాల్ రాణా విమానం లోనే తీవ్ర అనారోగ్యానికి లోనయ్యారు. అయితే ఢిల్లీలో దిగగానే ఆయన్ను నేరుగా ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఆయనకు స్టెంట్ వేశారు. కానీ షూటర్ రాణా ఆ చికిత్స నుంచి కోలుకోలేక పోయారు. జస్పాల్ రాణా మృతి భారత షూటర్లకు తీవ్ర నిరాశను మిగిల్చింది. మేటి షూటర్‌గా రాణించడంతో పాటు ఉత్తమ కోచ్‌గా ఆయన అనేక ఆటగాళ్లకు మెంటర్‌గా చేశారు. స్పాల్ రాణా తన కెరీర్‌లో అత్యుత్తమ షూటర్‌గా నిలిచారు. ఆసియా క్రీడల్లో ఆయన గోల్డ్ మెడల్ సాధించారు. ఎన్నో అంతర్జాతీయ టోర్నీల్లోనూ సక్సెస్ అయ్యారు. ఆ తర్వాత కోచ్‌గా కూడా యువతను ఎంతో ప్రోత్సహించారు. 2012లో ఆయన జాతీయ జూనియర్ పిస్తోల్ జట్టుకు కోచ్‌గా నియమితుడయ్యారు. భారత మేటి షూటర్లు అయిన సౌరభ్ చౌదరీ, అనిశ్ భన్వాలా, చింకి యాదవ్‌లకు ఆయనే శిక్షణ ఇచ్చారు. మేటి షూటర్ మనూ భాకర్‌ను కూడా ఆయనే తీర్చిదిద్దారు. ఇక 2025 ఫిబ్రవరిలో ఎన్ఆర్ఏఐ రాణాను హై పర్ఫార్మెన్స్ కోచ్‌గా నియమించింది. 25 మీటర్ల పిస్తోల్ ఈవెంట్‌కు స్పెషలిస్టు కోచ్‌గా చేశారు. ప్రపంచ స్థాయి ఉత్తమ షూటర్లను తీర్చిదిద్దే క్రమంలో ఆయన ప్రాణాలను అర్పించారు. 2020లో షూటర్ జస్పాల్‌రాణాకు ద్రోణాచార్య అవార్డును ఇచ్చి ప్రభుత్వం సత్కరించింది.

**రాణా మృతి పట్ల సిఎం సంతాపం**

భారతదేశంలోని అత్యంత ప్రతిభావంతమైన షూటర్, ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత, భారత క్రీడారంగ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన విశిష్ట కోచ్ జస్పాల్ రాణా మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో జస్పాల్ రాణా సాధించిన విశిష్ట విజయాలు, అలాగే 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం దేశానికి ఎనలేని గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పిస్టల్ విభాగంలో భారత అత్యున్నత ప్రతిభ కనబరిచిన కోచ్‌గా ఆయన యువ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో, దేశ షూటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.

## ఆర్ఎస్ఎస్ చీఫ్ ప్రయాణిస్తున్న రైలుపై రాళ్ల దాడి



**కాన్పూర్, జూన్ 12:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ ప్రయాణిస్తున్న రైలుపై రాళ్ల దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. సంఘటన వివరాల ప్రకారం, ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న స్వర్ణ శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌పై గురువారం రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు రువ్వారు. రైలు కదులుతుండగా జరిగిన ఈ దాడిలో ఏసీ ఫస్ట్ క్లాస్ కోచ్‌లోని ఒక కిటికీ అద్దం దెబ్బతింది. ఇదే కోచ్‌లో మోహన్‌భగవత్ ప్రయాణిస్తున్నారని, అయితే కిటికీకి వేరేవైపు ఆయన కూర్చోవడంతో ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్, స్థానిక పోలీసులు విచారణ ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ముగ్గురు వ్యక్తులు రాళ్లు రువ్వినట్లు గుర్తించారు. వీరిలో ఇద్దరిని అరెస్టు చేశారు. రైలుపై దాడి ఉద్దేశపూర్వకంగా జరిగిందా, రైల్వే ట్రాక్ సమీపంలో దుండగులు చేసిన పనా అనే దానిపై భద్రతా సంస్థలు ఆరా తీస్తున్నాయి.

# భారత్, ఐర్లాండ్ టి20 సిరీస్‌పై అనిశ్చితి





## వేదిక మార్పు లేదా సిరీస్ వాయిదా

**న్యూఢిల్లీ:** బెల్ ఫాస్ట్‌లో కొనసాగుతున్న హింసాత్మక అల్లర్ల కారణంగా భారత్ ఐర్లాండ్ టి20 సిరీస్‌పై అనిశ్చితి నెలకొంది. ఆటగాళ్ల భద్రతపై బిసిసిఐ ఆందోళన వ్యక్తం చేస్తుండగా, వేదిక మార్పు లేదా సిరీస్ వాయిదా అవకాశాలపై చర్చలు జరుగుతున్నాయి. భారత జట్టు రాబోయే రోజుల్లో ఐర్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య ఈ నెల 27, 29 తేదీల్లో బెల్‌ఫాస్ట్ వేదికగానే ఈ రెండు టి20 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. దీనికి సంబంధించి షెడ్యూల్ ఖరారైంది. అయితే ఐర్లాండ్‌లో చెలరేగిన హింసాత్మక అల్లర్లు ఇప్పుడు బిసిసిఐని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. నార్తర్న్ ఐర్లాండ్ రాజధాని నగరమైన బెల్‌ఫాస్ట్‌లో గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నగరంలో జరిగిన ఒక ఘోర హత్యాయత్నం ఉదంతం ఈ అల్లర్లకు కారణమైంది. ప్రస్తుతం అక్కడ శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. సరిగ్గా ఇదే నగరంలో టీమిండియా మ్యాచ్‌లు జరగాల్సి ఉండటంతో బిసిసిఐ పెద్దలు అలర్ట్ అయ్యారు. ఈ ఆందోళనకర పరిస్థితులపై బిసిసిఐ ఇప్పటికే స్పందించింది. పరిస్థితులను చాలా నిశితంగా గమనిస్తున్నామని, తమ ఆటగాళ్లు, కోచింగ్ స్టాఫ్, అధికారుల భద్రతే తమకు అన్నింటికంటే ముఖ్యమని స్పష్టం చేసింది. ఒకవేళ బెల్‌ఫాస్ట్‌లో మ్యాచ్‌లు నిర్వహించడం సాధ్యం కాకపోతే, వేదికలను మార్చే అంశాన్ని పరిశీలించాలని ఐర్లాండ్ క్రికెట్ బోర్డుకు సూచించింది. వేదికల మార్పునకు సంబంధించి ఐర్లాండ్ బోర్డు నుంచి ఎలాంటి ప్రతిపాదన వచ్చినా తాము సానుకూలంగా స్పందిస్తామని, కానీ ప్లేయర్ల భద్రత విషయంలో మాత్రం ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని లీగల్స్ పరంగా క్లారిటీ ఇచ్చింది. మరోవైపు ఐర్లాండ్ క్రికెట్ బోర్డు కూడా అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై స్థానిక ప్రభుత్వంతో కలిసి సమీక్షిస్తోంది. రాబోయే రెండు మూడు రోజుల్లో పరిస్థితులు అదుపులోకి రాకపోతే మ్యాచ్‌లను మరో నగరానికి మార్చడం లేదా సిరీస్‌ను తాత్కాలికంగా వాయిదా వేయడం మినహా మరో మార్గం కనిపించడం లేదు. దీంతో ఈ ప్రతిష్టాత్మక సిరీస్ జరుగుతుందా లేదా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.



## ఫిఫా ప్రపంచ కప్‌లో.. చెక్ రిపబ్లిక్‌పై దక్షిణ కొరియా సంచలన విజయం

**న్యూఢిల్లీ:** ఫిఫా ప్రపంచకప్ గ్రూప్ దశలో దక్షిణ కొరియా అద్భుత ఆటతీరుతో చెక్ రిపబ్లిక్ పై 2-1 తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ మొదట్లో వెనుకబడినప్పటికీ మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలను మార్చుకున్న కొరియా చివరకు విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దీనితో కొరియా 16 ఏళ్ల తర్వాత ఫిఫా ప్రపంచ కప్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. మ్యాచ్ మొదలైనప్పటి నుంచే ఇరు జట్లు అటాకింగ్ కంటే డిఫన్స్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాయి. చెక్ రిపబ్లిక్ డిఫ్ఫెండింగ్ పటిష్టంగా ఉండడంతో కొరియాకు గోల్స్ అవకాశాలు పెద్దగా లభించకపోవడంతో తొలి అర్ధభాగం ఎలాంటి గోల్ నమోదుకాలేదు. రెండో అర్ధభాగంలో మ్యాచ్ పూర్తిగా మారిపోయింది. 59వ నిమిషంలో చెక్ రిపబ్లిక్ కార్నర్ కిక్‌ను సద్వినియోగం చేసుకుని తొలి గోల్‌గా మలిచింది. లాడిస్లావ్ క్రేజ్చి అద్భుత హెడ్డర్తో జట్టుకు ఆధిక్యం అందించాడు. అయితే గోల్ వెనుకబడిన తర్వాత కొరియాకు చెందిన హ్వాంగ్ ఇన్‌బియోమ్ మరింత దూకుడుగా ఆడుతూ చెక్ రిపబ్లిక్ డిఫెన్స్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. ఈ వ్యూహాత్మక మార్పుతో కొరియా పుంజుకుంది. దీనితో 67వ నిమిషంలో బాక్స్ అంచున జరిగిన పాస్‌లతో ఏర్పడిన అవకాశాన్ని హ్వాంగ్ ఇన్‌బియోమ్ గోల్‌గా మలిచి స్కోరును 1-1తో సమం చేశాడు. ఆ తర్వాత 80వ నిమిషంలో మ్యాచ్ నిర్ణయాత్మక మలుపు తిరిగింది. దక్షిణ కొరియా ఓ హ్యోన్‌గ్యులో షాట్తో గోల్ సాధించి జట్టుకు 2-1 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత చెక్ రిపబ్లిక్ సమీకరణ గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేసినా, కొరియా వ్యూహాత్మక మార్పులు విజయానికి ప్రధానంగా నిలిచాయి.

## అంటాల్యా ప్రపంచ కప్‌లో.. పతకం లేకుండా
# భారత్ ఆర్చర్ల నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** భారత కాంపౌండ్ ఆర్చర్లు ఒక్క పతకం కూడా లేకుండానే అంటాల్యా ప్రపంచ కప్-2026ని ముగించారు. టర్కీలో శుక్రవారం జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్‌లో భారత కాంపౌండ్ ఆర్చర్లు ఒక్క పతకం కూడా గెలవలేక తమ పేలవ ప్రదర్శనను కొనసాగించారు.

పోటీలో ఉన్న చివరి నలుగురు వెన్నం జ్యోతి సురేఖ, పర్నీత్ కౌర్, టి. గణేష్ మణిరత్నం, కుశాల్ దలాల్ అందరూ తమతమ వ్యక్తిగత ఈవెంట్లలో రౌండ్ ఆఫ్ 32లోనే నిష్క్రమించారు. అనుభవజ్ఞురాలైన జ్యోతి, డెన్మార్క్‌కు చెందిన సీనియర్ క్రీడాకారిణి తాన్యా గెల్లెన్‌థియన్ చేతిలో 144-146 తేడాతో ఓడిపోయి అరుదైన తొలి రౌండ్ల నుంచే నిష్క్రమించగా, పర్నీత్ స్పెయిన్‌కు చెందిన అలెక్సా ఒలివారెస్ చేతిలో 145-147 తేడాతో ఓటమి పాలైంది. అరంగేట్రం చేసిన టి. గణేష్, ఆస్ట్రియాకు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ నికో వీనర్ చేతిలో 143 -147 తేడాతో ఓడిపోగా, కుశాల్, ఉత్సాహంగా పోరాడినప్పటికీ, టర్కీకి చెందిన ఎమిర్కాన్ హేనీతో జరిగిన హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో 148-149 తేడాతో ఓటమి పాలయ్యాడు. అలాగే పురుషుల రికర్వ్ వ్యక్తిగత ఈవెంట్‌లో ఇటలీకి చెందిన మాసిమిలియానో మాండియాను 6-2 తేడాతో ఓడించిన ధీరజ్ బొమ్మదేవర సెమీఫైనల్‌కు చేరిన ఏకైక భారతీయ ఆర్చర్‌గా నిలిచాడు. మహిళల రికర్వ్ విభాగంలో దీపికా కుమారి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినా, రౌండ్ ఆఫ్ 16లో స్పెయిన్‌కు చెందిన ఎలియా కనాలిస్ చేతిలో 2-6 తేడాతో ఓడిపోయింది. మరోవైపు, ఆసియా క్రీడలకు అర్హత సాధించిన అంకితా భకత్, కుంకుమ్ మొహోద్, కీర్తి శర్మలు రౌండ్ ఆఫ్ 32లో నిష్క్రమించారు.



## తొలి టి20లో.. వెస్టిండీస్ విజయం
### 7 వికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి

**న్యూఢిల్లీ:** మూడు టీ20లో భాగంగా మొదటి మ్యాచ్ చివరి ఓవర్‌లో రోవ్‌మన్ పావెల్ కొట్టిన సిక్స్ కారణంగా వెస్టిండీస్ శ్రీలంకపై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి ఆరు ఓవర్లలో 66 పరుగులు చేసినప్పటికీ, 147/9 లక్ష్య ఛేదనలో చివరిలో నెమ్మదించిన రన్ రేట్‌తో వెస్టిండీస్ మ్యాచ్‌ను రసవత్తరంగా మార్చింది. 20 బంతుల్లో 20 పరుగులు చేయాల్సి ఉండగా, అది తొమ్మిది బంతుల్లో బంతికి ఒక పరుగు అవసరమయ్యే స్థాయికి తగ్గింది. చివరకు, నాలుగు బంతులు మిగిలి ఉండగానే ఆతిథ్య జట్టు 149/3 స్కోరుతో ఉండగా, పావెల్ విజయాన్ని ఖాయం చేశాడు. కెప్టెన్, ఓపెనర్ షాయ్ హోప్ అజేయంగా 65 పరుగులు చేసి కరేబియన్ జట్టుకు నాయకత్వం వహించాడు. శ్రీలంక టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న తర్వాత, కమీందు మెండిస్ 51 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ మరియు ఓపెనర్ కుసల్ మెండిస్ 36 పరుగులు జోడించాడు. జాసన్ హోల్డర్, షమార్ జోసెఫ్ చెరో మూడు వికెట్లతో వెస్టిండీస్ బౌలర్లకు నాయకత్వం వహించారు. చివరి రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయిన తర్వాత, తడి నేలల్లో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను శ్రీలంక 1-0తో గెలుచుకుంది. తొలి మ్యాచ్‌లో శ్రీలంక 41 పరుగుల తేడాతో విజయం సాధించింది.



## ఆస్ట్రేలియన్ ఓపెన్.. సెమీస్‌కు సింధు
### తన్వి ఓటమి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత్ షటర్లు పివి సింధు సెమీఫైనల్స్‌కు చేరగా, తన్వి శర్మ ప్రస్థానం ముగిసింది. సిడ్నీలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో శుక్రవారం మహిళల సింగిల్స్‌లో సింధు రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత క్వార్టర్ ఫైనల్స్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, చైనీస్ తైపీకి చెందిన చెన్ సు యును కేవలం 27 నిమిషాల్లో 21-6, 21-9 తేడాతో ఓడించింది. మూడో సీడ్ అయిన ఆమె, రెండు గేమ్‌లలోనూ ఆధిపత్యం చెలాయించి, చివరి నాలుగు స్థానాల్లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. సెమీఫైనల్ పోరులో సింధు జపాన్‌కు చెందిన టాప్ సీడ్ అకానె యమగుచితో తలపడనుంది. మరోపక్క ఇదే రోజు జరిగిన మరో మ్యాచ్‌లో టీనేజ్ సంచలనం తన్వి శర్మ యమగుచి చేతిలో ఓటమి పాలవ్వడంతో టోర్నమెంట్‌లో ఆమె అద్భుతమైన ప్రస్థానానికి తెరపడింది. ఇప్పటి వరకూ చెప్పుకోదగ్గ విజయాలు నమోదు చేసిన తన్వి 32 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 3 జపనీస్ క్రీడాకారిణి చేతిలో 21-14, 21-14 తేడాతో ఓడిపోయింది. దీంతో మహిళల సింగిల్స్ పోటీలో భారతదేశపు ఆశలు ఇప్పుడు పూర్తిగా సింధుపైనే ఆధారపడి ఉన్నాయి.

# స్టాక్ మార్కెట్లలో జోష్

## తొమ్మిది లక్షలకోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద
### లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబై, జూన్ 12:** అమెరికా- ఇరాన్ మధ్య డీల ఖరారవుతుందన్న అంచనాల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. సుమారుగా రూ.9.7 లక్షలకోట్లు ఇన్వెస్టర్ల సంపద పెరిగినట్లు అంచనా. అన్ని ప్రధాన రంగాల సూచీలు లాభాల్లో ముగియగా, ప్రైవేట్ బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ షేర్లు మార్కెట్లకు బలాన్నిచ్చాయి. సెన్సెక్స్ 1,695.40 పాయింట్లు పెరిగి 75,527.95 వద్ద ముగిసింది. నిఫ్టీ50 461.30 పాయింట్లు పెరిగి 23,622.90 వద్ద స్థిరపడింది. లార్సెన్ అండ్ టుబ్రో 4.87 , హెచ్డీఎఫ్సీ బ్యాంక్ 3.67 , రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.64 షేర్లు నిఫ్టీకి మద్దతుచ్చాయి. బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 2.37 శాతం పెరగగా, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 2.60 శాతం లాభపడింది. బీఎస్ఈలో 3,222 షేర్లు పెరగగా, 1,046 షేర్లు మాత్రమే నష్టపోయాయి. 171 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. 10 ఏళ్ల ప్రభుత్వ బాండ్ రాబడులు 6.897 నుంచి 6.870 కు తగ్గింది. రూపాయి డాలర్తో పోలిస్తే బలపడి 95.19 వద్ద ట్రేడైంది. ఎంసీఎక్స్ బంగారం ఫ్యూచర్స్ 1.05 పెరిగి రూ.1,50,499కు చేరింది. అమెరికా 10 ఏళ్ల బాండ్ రాబడులు 4.452 కు తగ్గింది. బ్రెంట్ ముడిచమురు ధర 3.62 డాలర్లు క్షీణించి బ్యారెల్‌కు 87.11 డాలర్లకు చేరింది. ఇరాన్‌డీల్‌పై ట్రంప్‌ప్రకటనతో ఆసియా, యూరప్ మార్కెట్లు కూడా లాభాల్లో ముగిశాయి. వాల్ స్ట్రీట్ ఫ్యూచర్స్ కూడా బలంగా ట్రేడ్ అయ్యాయి. ఎస్ పీ 500సూచీ 1.75 లాభపడితే నాస్డాక్ 2.54లాభాల్లో ముగిసింది. డౌ జోన్స్ పారిశ్రామిక సగటు 29 పాయింట్లు పెరిగింది. హెక్సాగాన్ న్యూట్రిషన్ షేరు బీఎస్ఈలో రూ.45 ఇష్యూ ధరపై 11.98 శాతం ప్రీమియంతో రూ.50.39 వద్ద ముగిసింది. లిస్టింగ్ రోజునే పెట్టుబడిదారులకు మంచి లాభాలు అందించింది. నెస్లే ఇండియా మ్యాగీకి ఫుడ్ సేఫ్టీ అథారిటీ నోటీసు జారీ చేసినట్లు వార్తలు రావడంతో షేరు 3.23 పడిపోయింది. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ జూలై 1 నుంచి కార్లు, ఎస్యూవీల ధరలను 1.5 వరకు పెంచనున్నట్లు ప్రకటించడంతో షేరు 4.02 ఎగిసింది. యంత్ ఇన్ఫ్రాటెక్ దక్షిణ తూర్పు మధ్య రైల్వే నుంచి రూ.16.54 కోట్ల ఆర్డర్ దక్కడంతో షేరు 17.24 జంప్ చేసింది. జీఎన్జీ ఎలక్ట్రానిక్స్ ప్రమోటర్ వాటాల విక్రయం ద్వారా కనీస నిబంధనలు పాటించడంతో షేరు 3.44 పెరిగింది. పీసీబీఎల్ కెమికల్ గుజరాత్లోని ముంద్రా ప్లాంట్లో కొత్త స్పెషాలిటీ ఉత్పత్తి లైన్ ప్రారంభించడంతో షేరు 4.43 లాభపడింది. హిటాచి ఎనర్జీ ఇండియా వడోదర సమీపంలోని కర్జన్లో భారీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యాక్టరీ కోసం రూ.2,000 కోట్ల పెట్టుబడి ప్రకటించడంతో షేరు 3.31 పెరిగింది. రత్నవీర్ ప్రెసిషన్ ఇంజినీరింగ్ రూ.330 కోట్ల రైట్స్ ఇష్యూ ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలపడంతో షేరు 2.33 లాభపడింది. ఏవీజీ లాజిస్టిక్స్ హల్దీరామ్ నాగ్పూర్ నుంచి దీర్ఘకాలిక రవాణా ఒప్పందం దక్కడంతో షేరు 6.05 పెరిగింది.



## రేజర్‌పే రూ.5,700 కోట్ల ఐపిఒకు సిద్ధం
### వారం రోజుల్లో గోప్య డీఆర్‌హెచ్‌పీ దాఖలు

**బెంగళూరు,జూన్ 12:** డిజిటల్ చెల్లింపుల ఫిన్‌టెక్‌సంస్థ రేజర్‌పే ఐపిఓ జారీద్వారా సుమారు 600 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.5,700కోట్లు సమీకరించే లక్ష్యంతో రహస్య డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ డిఆర్‌హెచ్‌పిని వచ్చే వారం రోజుల్లో దాఖలు చేయనున్నట్లు సమాచారం.ఈ ఐపీఓలో 300 మిలియన్ డాలర్ల విలువైన తాజా ఈక్విటీ షేర్ల జారీతో పాటు, మరో 300 మిలియన్ డాలర్ల మేర ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంటుంది. ప్రస్తుత పెట్టుబడిదారులు తమ వాటాల్లో కొంత భాగాన్ని విక్రయించే అవకాశం పొందనున్నారు. రేజర్‌పే ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా 5 నుంచి 6 బిలియన్ డాలర్ల విలువను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరాంతానికి ముందే దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టింగ్ పూర్తి చేయాలని సంస్థ యోచిస్తున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఐపీఓ నిర్వహణ కోసం యాక్సిస్ క్యాపిటల్, సిటీగ్రూప్, గోల్డ్‌మాన్ శాక్స్, జేపీ మోర్గాన్ మరియు మహీంద్రా క్యాపిటల్‌లను ప్రధాన బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా నియమించింది. భారత్‌లో లిస్టింగ్‌కు మార్గం సుగమందేశీయ మార్కెట్‌లో లిస్టింగ్‌కు అనువుగా ఉండేందుకు రేజర్‌పే 2025 మేలో కీలక నిర్ణయం తీసుకుంది.

అమెరికాలో ఉన్న సంస్థ ప్రధాన కార్యాలయం మరియు కార్పొరేట్ డొమిసైల్‌ను తిరిగి భారత్‌కు మార్చుతూ రివర్స్ ఫ్లిప్ ప్రక్రియను పూర్తి చేసింది. దీంతో భారత స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్‌కు అవసరమైన నియంత్రణ అనుమతుల మార్గం సుగమమైంది. అంతకుముందు ఈ ఏడాది ఏప్రిల్‌లో తాజా ఈక్విటీ షేర్ల జారీ ద్వారా నిధుల సమీకరణకు కంపెనీ వాటాదారుల ఆమోదం కూడా పొందింది.
రేజర్‌పేలో పీక్ ఎక్స్‌వీ పార్ట్నర్స్, జీఐసీ, టైగర్ గ్లోబల్ మేనేజ్‌మెంట్, వై కాంబినేటర్, సేల్స్‌ఫోర్స్ వెంచర్స్, లైట్స్‌పీడ్ వెంచర్ పార్ట్నర్స్ వంటి ప్రముఖ అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ క్యాపిటల్ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. భారత ఫిన్‌టెక్ రంగంలో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఐపీఓలలో రేజర్‌పే పబ్లిక్ ఇష్యూ ఒకటిగా నిలుస్తోంది.

## లక్షకోట్ల డాలర్ల తొలి బిలియనీర్‌గా ఎలాన్ మస్క్





**న్యూయార్క్,జూన్ 12:** ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ మరో అరుదైన రికార్డు సృష్టించారు. 1 ట్రిలియన్ డాలర్లకు పైగా వ్యక్తిగత సంపద కలిగిన తొలి వ్యక్తిగా నిలిచారు. స్పేస్ ఎక్స్ ఐపీఓ విజయవంతం కావడంతో మస్క్ సంపద భారీగా పెరిగింది. ప్రస్తుతం ఆయన నికర ఆస్తుల విలువ 1.1 ట్రిలియన్ డాలర్లను (రూ.94.6 లక్షల కోట్లు) దాట నున్నట్లు అంచనాలు చెబుతున్నాయి. స్పేస్‌ఎక్స్ షేర్లు మార్కెట్లోకి రావడంతో మస్క్ సంపదలో ఒక్కసారిగా భారీ పెరుగుదల నమోదైంది. ఐపీఓకు ముందు ఆయన సంపద సుమారు 780 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఇప్పుడు స్పేస్ ఎక్స్‌లోని వాటా విలువ ఒక్కటే 866 బిలియన్ డాలర్లకు చేరినట్లు తెలుస్తోంది. టెస్లా, ఇతర కంపెనీల్లోని వాటాలను కలుపు కొంటే మొత్తం సంపద 1.1 ట్రిలియన్ డాలర్లను దాటుతోంది. స్పేస్‌ఎక్స్ ఐపీఓకు ముందు కూడా మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు. ఆయన సంపద దాదాపు 971 బిలియన్ డాలర్లుగా ఉండేది. రెండో స్థానంలో ఉన్న గూగుల్ సహ వ్యవస్థాపకుడు ల్యారీ పేజ్ సంపద సుమారు 304 బిలియన్ డాలర్లు మాత్రమే మస్క్ సంపద ఇప్పుడు కొన్ని దేశాల మొత్తం ఆర్థిక వ్యవస్థలనే దాటిపోవడం విశేషం. అంతర్జాతీయ ద్రవ్య నిధి అంచనాల ప్రకారం తైవాన్ జీడీపీ విలువ 976.7 బిలియన్ డాలర్లు. ప్రస్తుతం భారత జీడీపీ సుమారు 4.15 ట్రిలియన్ డాలర్లని అంచనా. మన దేశ జిడిపిలో దాదాపు నాలుగో వంతుకు సమానమైన సంపద ఒక్క మస్క్ వద్దే ఉంది. టెస్లా ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలకు కొత్త దిశ చూపించారు. స్పేస్‌ఎక్స్‌తో అంతరిక్ష రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. న్యూరాలింక్, బోరింగ్ కంపెనీ వంటి సంస్థలను కూడా స్థాపించారు. 2022లో ట్విట్టర్‌ను కొనుగోలు చేసి దానికి ఎక్స్‌గా పేరు మార్చిన సంగతి తెలిసిందే. మస్క్ కంపెనీలకు పెట్టుబడిదారులు ఇస్తున్న ప్రత్యేక విలువను మార్కెట్ విశ్లేషకులు ఎలాన్ ప్రీమియంగా అభివర్ణిస్తున్నారు.

## 114.58 బిలియన్ డాలర్లకు ఆర్బీఐ పసిడి నిల్వలు

**ముంబై, జూన్ 12:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారు నిల్వల విలువ జూన్ 5తో ముగిసిన వారానికి 1.98 బిలియన్ డాలర్లు పెరిగి 114.58బిలియన్ డాలర్లకు చేరింది.విదేశీ మారక నిల్వలు మొత్తం 711 మిలియన్ డాలర్లు తగ్గి 681.61 బిలియన్ డాలర్లకు చేరాయి. ఫారెక్స్ నిల్వల్లో అత్యధిక వాటా కలిగిన విదేశీ కరెన్సీ ఆస్తులు వారాంతంలో 2.70 బిలియన్ డాలర్లు తగ్గి 543.44బిలియన్ డాలర్లకు చేరాయి. ఎఫ్‌సీఏలను అమెరికన్ డాలర్ విలువలో లెక్కిస్తారు. ఇందులో యూరో, పౌండ్ స్టెర్లింగ్, యెన్ వంటి ఇతర విదేశీ కరెన్సీల విలువల్లో చోటుచేసుకునే మార్పుల ప్రభావం కూడా ప్రతిబింబిస్తుంది. గత వారంలో భారత విదేశీ మారక నిల్వలు సుమారు 938 మిలియన్ డాలర్లు పెరిగిన విషయం తెలిసిందే. రూపాయిపై అధిక ఒత్తిడి లేదా విదేశీ మారక మార్కెట్లో తీవ్ర అస్థిరత నెలకొన్నప్పుడు ఆర్బీఐ తన విదేశీ మారక నిల్వలను వినియోగించి జోక్యం చేసుకుంటుంది. అమెరికన్ డాలర్ నిల్వలను మరింత బలోపేతం చేయడంతో పాటు రూపాయి పుంజుకునేందుకు సహాయపడే లక్ష్యంతో ఎఫ్‌సీఎన్ఆర్‌బీ డిపాజిట్ల హెడ్జింగ్ వ్యయాన్ని తామే భరిస్తామని ఆర్బీఐ ఇటీవల ప్రకటించింది. ఆర్బీఐ చేపట్టిన చర్యల ప్రభావంతో భారత రూపాయి ప్రస్తుతం అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 95 స్థాయి వద్ద ట్రేడవుతోంది. ఈ ఏడాది ప్రారంభంలో ఇది 97 స్థాయికి పడిపోయిన సంగతి తెలిసిందే. మార్కెట్ వర్గాల అంచనా ప్రకారం, రానున్న రోజుల్లో రూపాయి 94.70 నుంచి 95.60 మధ్య శ్రేణిలో కదలాడే అవకాశం ఉంది.

## 3.93%కి మేనెల రిటైల్ ద్రవ్యోల్బణం
### ఆహార ఉత్పత్తుల ధరలు పెరుగుదలే ప్రధాన కారణం



**న్యూఢిల్లీ,జూన్ 12:** దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం మే నెలలో 3.48 శాతంనుంచి 3.93 శాతానికి పెరిగింది. ఆహార వస్తువుల ధరలు పెరగడం వల్లే ఈ పెరుగుదల చోటుచేసుకున్నట్లు కేంద్ర గణాంకాలు మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ మోస్పీ శుక్రవారం డేటా విడుదలచేసింది.మే నెలలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, సీఎన్జీ ధరలు పలుమార్లు సవరించబడటంతో ఇంధన వ్యయాలు కూడా పెరిగాయి. మార్కెట్ అంచనా వేసిన 4.02 శాతం కంటే ద్రవ్యోల్బణం కొద్దిగా తక్కువగా నమోదవడం విధాన నిర్ణేతలకు కొంత ఊరటనిచ్చే అంశంగా భావిస్తున్నారు.ప్రస్తుతం నమోదైన 3.93 శాతం ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) మధ్యకాలిక లక్ష్యమైన 4 శాతానికి కాస్త దిగువన ఉంది. మేలో ఆహార ద్రవ్యోల్బణం 4.20శాతం నుంచి 4.78 శాతానికి చేరుకుంది. ఆహార మరియు పానీయాల విభాగంలో ద్రవ్యో ల్బణం 4.0శాతం నుంచి 4.6 శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏప్రిల్లో 3.74 శాతంనుంచి మేలో 4.25 శాతానికి పెరి గింది. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 3.16 శాతం నుంచి 3.53 శాతానికి పెరిగింది. కోర్ ద్రవ్యోల్బణం కూడా పెరుగుదల నమోదు చేసింది. ఏప్రిల్లో 3.4 శాతంగా ఉన్న కీలక ద్రవ్యో ల్బణం మేలో 3.8 శాతానికి చేరింది. రెస్టారెంట్లు మరియు వసతి సేవల విభాగంలో ద్రవ్యోల్బణం 5.8 శాతంగా నమోదయింది. పాన్, పొగాకు మరియు మత్తు పదార్థాల విభాగంలో ద్రవ్యోల్బణం 4.83 శాతంగా నమోదైంది. దుస్తులు, పాదరక్షలు 2.80 నుంచి 2.98 గృహ నిర్మాణం, యుటిలిటీ సేవలు 1.71 నుంచి 1.73 శాతం, ఆరోగ్య సేవల విభాగంలో 1.64 శాతంనుంచి 1.49శాతానికి తగ్గింది.ఇతర విభాగాల్లో విద్యా సేవల ద్రవ్యోల్బణం 2.99 శాతంగా, వినోదం, క్రీడలు, సంస్కృతి విభాగంలో 1.98 శాతంగా, గృహోపకరణాలు మరియు ఫర్నిషింగ్ విభాగంలో 1.90 శాతంగా నమోదయ్యాయి.

## ధరలు పెంచిన టాటా మోటార్స్

**ముంబయి,జూన్ 12:** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ తన ప్రయాణికుల వాహనాల ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. జులై 1 నుంచి కొత్తధరలు అమల్లోకి రానున్నాయి. గరిష్ఠంగా 1.5శాతం వరకు ధరల్ని పెంచుతోంది. ఈ పెంపు ఐసీఈ మోడళ్లతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలకూ వర్తిస్తుంది. పెరుగుతున్న ముడి పదార్థాల వ్యయం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది. ఉత్పత్తి వ్యయాలు గణనీయంగా పెరుగుతున్న ప్పటికీ వాటిలో సింహ భాగాన్ని తామే భరిస్తు న్నామని, కొంత భారాన్ని వినియోగదారులపై మోపక తప్పడం లేదని కంపెనీ పేర్కొంది. ధరల పెంపు అన్ని మోడళ్లపై ఒకేలా ఉండదని తెలిపింది. వాహనం, వేరియంట్‌ను బట్టి మారుతుందని స్పష్టం చేసింది. ఇటీవల ఆటోమొబైల్ రంగంలో ధరల పెంపులు సాధారణంగా మారాయి. గత నెలలో హ్యుందాయ్ కూడా తన వాహనాల ధరలను రూ.12,800 వరకు పెంచింది. ముడి పదార్థాల ధరలు, కమొడిటీ ఖర్చులు, నిర్వహణ వ్యయాలు పెరగడమే కారణమని తెలిపింది. మారుతి సుజుకి జూన్ నుంచి వివిధ మోడళ్లపై రూ.30 వేల వరకు ధరలు పెంచగా మహీంద్రాకూడా ఈ ఏడాది ప్రారంభంలోనే తన ఎస్‌యూవీలు, కమర్షియల్ వాహనాల ధరలను సవరించింది. దీంతో కంపెనీ షేర్లు కూడా మార్కెట్లో స్వల్ప లాభాలతో ట్రేడ్ అయ్యాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రాజమహేంద్రవరం | శనివారం 13 జూన్ 2026 | I

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై గర్జించిన అమలాపురం....

## భారీ బైక్ ర్యాలీ విజయవంతం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి. జూన్12,ప్రభాతవార్త. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు చేసిన అన్యాయాలను మరియు వెన్నుపోటును నిరసిస్తూ ?మాజీ మంత్రి, అమలాపురం పార్లమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్, అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో అమలాపురంలో నిర్వహించిన "భారీ బైక్ ర్యాలీ" కార్యక్రమం విజయవంతం అయ్యింది. ప్రజా గళం నిరసన ర్యాలీలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, విఫలమైన హామీలపై నల్లబెలూనులు, ప్లకార్డులతో గళమెత్తారు. అమలాపురం వీధులన్నీ జనసందోహంగా మారి, ఈ నిరసన ర్యాలీని వందలాది బైక్‌లతో అత్యంత విజయవంతం చేయడం జరిగింది.ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన కూటమి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. ప్రజల పక్షాన మా పోరాటం ఆగదంటూ ఇంచార్జి శ్రీకాంత్ నినదించారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుదుపూడి సూర్య నారాయణరావు,బొమ్మి ఇజ్రాయల్,మాజీ ఎంపీ చింతా అనురాధ,నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్,జిల్లా మహిళా అధ్యక్షురాలు వంగా గిరిజ కుమారి, వంటెద్దు వెంకన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాజమండ్రి పార్లమెంటరీ పరిధిలో

# అనేక అభివృద్ధి కార్యక్రమాలు

## ఎంపీ పురందేశ్వరి



రాజమహేంద్రవరం సిటీ, జూన్ 12(ప్రభాతవార్త) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గత రెండేళ్లలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేపట్టినట్లు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ సభ్యురాలుగా రెండేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వము రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సహకారంతో జిల్లాలో తాగునీరు రైల్వేలు రహదారులు వ్యవసాయం క్రీడలు వైద్యం విద్య తదితర రంగాల్లో వేల కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. జలజీవన్ మిషన్ కింద 324.68 కోట్ల తో ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించినట్లు తెలిపారు. వీటిలో రాజమహేంద్రవరం ప్రాంతానికి 202.02 కోట్లు నిడదవోలుకు 94.35 కోట్లు కొవ్వూరుకు 70.05 కోట్లు మంజూరయ్యాయి అన్నారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ ఆధునీకరణకు 271.43 కోట్లు అనపర్తి స్టేషన్ అభివృద్ధికి 30.95 కోట్లు నిడదవోలు స్టేషన్కు 27.13 కోట్లు కేటాయించినట్లు వివరించారు. రాజమహేంద్రవరం -తిరుపతి రాజమహేంద్రవరం- ముంబై రాజమహేంద్రవరం- న్యూఢిల్లీ విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయని రాజమండ్రి విమానాశ్రయంలో రాత్రి వేళలో ల్యాండింగ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అనపర్తిని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 150 మందికి రెండు కోట్ల 50 లక్షలు ప్రధానమంత్రి జాతీయ కోట్లు ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి 1.25కోట్లు పలు పాఠశాలలకు 30 లక్షలు నిధులు ఇచ్చినట్లు వెల్లడించారు. జాతీయ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యమని గామన్ బ్రిడ్జ్ జంక్షన్ వద్ద 246.79 కోట్లతో రెండు పాయింట్ నాలుగు ఐదు కిలోమీటర్ల ఫ్లైఓవర్ నిర్మాణ పనులు సాగుతుండగా దీవి దీపాల జంక్షన్ అభివృద్ధికి 11.87 కోట్లు మంజూరయ్యాయి అని పేర్కొన్నారు. ఎన్ హెచ్ 16 ఎన్హెచ్ 216ఏ ఎన్ హెచ్ 216 మార్గాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నట్లు తెలిపారు. క్రీడల సాంస్కృతిక విద్యా రంగాలకు కూడా చేయూతను అందిస్తున్నామని అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక శక్తిగా తీర్చి దిద్దాలని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాల వరకు చేరేలా కొనసాగుతున్నాయని ఆమె వివరించారు. ఈ సమావేశంలో ఎం ఎల్ సి సోము వీర్రాజు అనపర్తి ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి బిజెపి టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ప్రసాదం నాణ్యతను పరిశీలించిన ఈవో నల్లం సూర్య చక్రధరరావు



అన్నవరం మే 12 (ప్రభాతవార్త) ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో భక్తులకు అందించే ప్రసాదం తయారీ కేంద్రాన్ని (భాణాళ/పోటు) దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) నల్లం సూర్య చక్రధరరావు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా ఆయన నిన్న తయారు చేసిన ప్రసాదాన్ని, అలాగే ఈరోజు తయారు చేసిన ప్రసాదాన్ని స్వయంగా పరిశీలించారు. నిన్నటి ప్రసాదం నిల్వ ఉన్న తర్వాత కూడా అదే నాణ్యతతో ఉందా లేదా అనే అంశాన్ని నిశితంగా తనిఖీ చేశారు. అనంతరం ప్రసాదం యొక్క తూకాన్ని (బరువు) కూడా చూశారు.



?ఈ సందర్భంగా ఈవో నల్లం సూర్య చక్రధర రావు మాట్లాడుతూ, స్వామివారి ప్రసాదం రోజురోజుకూ ఒకే విధమైన నాణ్యతతో, రుచితో నిలవ ఉండేలా భక్తులకు అందించాలని సూచించారు. ప్రసాదం ఎల్లప్పుడూ ఒకే రకమైన ఉత్తమ ప్రమాణాలను కలిగి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రసాదం సూపరింటెండెంట్ రామకృష్ణకు, గుమస్తా చిక్కాల సాయిబాబుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ?ఈ తనిఖీల్లో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువులు షాపును జిల్లా వ్యవసాయాధికారి తనిఖీ



రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో గల శ్రీ విజయదుర్గ ఎరువుల షాపును పోలవరం జిల్లా వ్యవసాయాధికారి రామ్మోహనరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులను నిబంధనలను అనుసరించి రైతులకు అమ్మకాలు జరిపిన తీరు పరిశీలించారు. ఇ పాస్ ప్రకారం పి. ఓ. ఎస్. ఎం. యం. 2.0 లో నమోదుపై అని స్టాక్ లైసెన్స్ తనిఖీలు చేశారు. ఇ క్రాప్ నమోదు అయిన రైతులకు ఎరువులు నిబంధనలను అనుసరించి డి. ఎ. పి, యూరియా విక్రయాలను చేయాలని డీలర్ కొప్పెల సత్యనారాయణరెడ్డికి సూచించారు. విక్రయాల్లో పాటించాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలను చేశారు. అనంతరం చిలకలపాడు గ్రామంలో ఖేత్ బచావో అభియాన్ ఏ. ఓ ఇద్దర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి ఎస్. జె. వి. రామ్మోహనరావు మాట్లాడుతూ పచ్చి రొట్ట సాగు వల్ల భూమి సారవంతంగా మారుతుందన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంట సాగుకు ఎరువులు వినియోగించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏ. డి. ఏ. కంకిపాటి సావిత్రి, ఏ. ఓ ఇద్దర్, రైతులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు అత్యవసరద్వారం ధమాల్.... రోడ్డుపై మొరాయింపు!!..

### పాఠశాలల మొదటి రోజే బయటపడిన ప్రైవేట్ బస్సుల పనితీరు......

### రవాణా శాఖ తనిఖీలపై ప్రశ్నలు.....



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూన్12,ప్రభాతవార్త. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో పాఠశాలలు ప్రారంభమైన తొలి రోజే ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు రోడ్డుపై మొరాయించి నిలిచిపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సు మధ్యలోనే ఆగిపోవడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.పాఠశాలల పునఃప్రారంభానికి ముందు బస్సుల ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పరిశీలించాల్సిన రవాణాశాఖ అధికారులు తగిన స్థాయిలో తనిఖీలు నిర్వహించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఫిట్‌నెస్ తనిఖీలు ఎక్కువగా ఏ టీ సీ కేంద్రాల్లోనే జరుగుతున్నాయని, వాస్తవంగా రోడ్లపై తిరుగుతున్న ప్రైవేట్ స్కూల్ బస్సుల స్థితిగతులను అధికారులు పరిశీలించడం లేదని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.పాఠశాలలు మొదటి రోజే బస్సు మొరాయించడం వాహనం నిర్వహణలో లోపాలను సూచిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల ప్రాణాలకు సంబంధించిన అంశం కావడంతో జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా బస్సుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులు కోరుతున్నారు

సఖినేటిపల్లి జూన్ 12, ప్రభాత వార్త: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వేదాశీర్వచనం అందించారు. వీరికి శ్రీస్వామివారి దర్శన అనంతరం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మోకా సూర్యనారాయణ ప్రసాద్ స్వామి వారి చిత్రపటం, ప్రసాదములు అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# వాడపల్లి వెంకన్న నిత్యాన్న పథకానికి రూ,50,116/విరాళం.



ఆత్రేయపురం, జూన్ 12,(ప్రభాత వార్త). ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి నిత్యాన్న పథకానికి రావులపాలెం వాస్తవ్యులు మల్లిడి శ్రీనివాసరెడ్డి లోక పుష్పావతి దంపతులు , వారి కుటుంబ సభ్యులు రూ ,50,116/-రూపాయలు అందజేశారు. స్వామివారి దర్శనం అనంతరం వారికి అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా డిప్యూటీ కమిషనర్ ఈఓ నల్లం సూర్య చక్రధరరావు స్వామివారి చిత్ర పటం, ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి శుక్రవారం వేలాది గా భక్తుల తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ గోవిందనామ స్మరణతో మార్మోగాయి . ఏడు వారాల నోము పూర్తయిన భక్తులు అష్టోత్తర శతనామావళి, నిత్య కళ్యాణం, బాల భోగం, గోపూజ నివేదన తదితర కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.



# టిప్పర్లపై రవాణా శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్

## 5 వాహనాలు సీజ్, 4 వాహనాలకు జరిమానా



శంఖవరం జూన్ 12 ప్రభాతవార్త శంఖవరం మండలంలోని కత్తిపూడి, శంఖవరం గ్రామాల్లో రవాణాశాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, 5 వాహనాలు సీజ్ చేసి, 4 వాహనాలకు జరిమానా విధించారు. రవాణాశాఖ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సోనిప్రియ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గౌరీ శంకర్ తొలుత కత్తిపూడిలో వాహనాల తనిఖీ చేపట్టి 2 లారీలు, 2 ట్రాక్టర్లు, 2 చిన్న గూడ్సు వాహనాలపైన కేసులు నమోదు చేసారు. అనంతరం శంఖవరంలో వాహనాలు తనికీ చేయగా 12 చక్రాలు కలిగిన 2 టిప్పర్లు, 10 చక్రాలు గల 1 టిప్పర్ పై కేసు నమోదు చేసారు. వీటిలో 5 వాహనాలు సీజ్ చేయగా, మిగిలిన 4 వాహనాలపై సుమారు 2లక్షల మేర అపరాధ రుసుం విధించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ తనికీల్లో రవాణాశాఖ స్పెషల్ డ్రైవ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో వైఎస్సార్‌సీపీ భారీ నిరసన ర్యాలీ

## హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం - ప్రభుత్వ వైఫల్యాలపై నిప్పులు చెరిగిన సూర్య ప్రకాష్

రామచంద్రపురం మే 12 (ప్రభాతవార్త)



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం రెండేళ్ల వెన్నుపోటు పాలనను నిరసిస్తూ భారీ ఎత్తున పాదయాత్ర ర్యాలీ చేపట్టారు.రామచంద్రపురంలో వైసీపీ ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన"చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు"నిరసన కార్యక్రమం ఘనంగా జరిగింది.నిరసన ర్యాలీలో ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ వైస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు చేశారు.?స్థానిక లారీ యూనియన్ కార్యాలయం వద్ద ప్రారంభమైన నిరసన ర్యాలీ రాజగోపాల్ సెంటర్ వరకు అత్యంత భారీగా సాగింది.ర్యాలీలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,యువత మరియు ప్రజలు తరలివచ్చారు.ప్లకార్డులు చేతబూని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో రామచంద్రపురం ప్రధాన రహదారిలో హోరెత్తాయి.మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఎక్కడ బాబూ,మెగా డీఎస్సీ కాదు..దగా డీఎస్సీ అంటూ ప్లకార్డులతో కార్యకర్తలు ప్రభుత్వ నిలదీతకు దిగారు.?ఈ సందర్భంగా పిల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను,మహిళలను,రైతులను నమ్మించి వంచించిందని సూర్య ప్రకాష్ ధ్వజమెత్తారు.అలాగే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఎటు పోయాయని ఆయన నిలదీశారు.?అదేవిధంగా రామచంద్రపురం నియోజకవర్గానికి గుండెకాయ లాంటి ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయాన్ని ఇక్కడి నుండి తరలిస్తుంటే స్థానిక మంత్రి కనీసం స్పందించకపోవడం అడ్డుకోలేకపోవడం స్థానిక ప్రజలకు చేసిన ముమ్మాటికీ ద్రోహమేనని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని సూర్య ప్రకాష్ మండిపడ్డారు.?అర్హత ఉన్న పెన్షన్ దారులకు ఇప్పటివరకు పెన్షన్లు ఇవ్వలేదని, అన్నదాత సుఖీ భవపేరుతో రైతులను కూడా పూర్తిగా మోసం చేశారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు అని చెప్పి ఊరూర తిరుగుతున్న టీడీపీ నేతలను ప్రజలు మాత్రం తుగ్లక్ పాలనలో విధ్వంసం, వెన్నుపోట్లలో మాత్రమే తొలి అడుగు అని అనుకుంటున్నారని సూర్యప్రకాశ్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రతీ ముఖ్యమంత్రికి ఒక మేలు మలుపు ఉందని, కానీ చంద్రబాబుకు మాత్రం వెన్నుపోటు పొడవటమే పరిపాటిగా మిగిలిందన్నారు. 40 సంవత్సరాల అనుభవం అని చెప్పుకుటున్న చంద్రబాబుకు ఈ రాష్ట్రంలో ఏం మిగిలిందని విమర్శించారు.ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళీ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బంగారుబాబు, బీసీసెల్ కార్యదర్శి గుత్తుల శ్రీను(డ్రీం), రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు గుణ్ణం సూరిబాబు, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు మాదిరెడ్డి ఫద్విరాగ్, ఎంపీపీలు అంబటి భవానీ, పంపన నాగమణి, మాత మురళి, జడ్పిటీసీ సభ్యుడు వనుం వెంకట సుబ్బారావు, వైస్ ఎంపీపీలు శాఖా బాబీ, నరాల రాజ్యలక్ష్మి, ఏపీఈడీసీ మాజీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యాం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పందు గోవిందరాజు,మాజీ కౌన్సిలర్ పెంటపాటి శ్రీనివాసరావు,పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు గాధంశెట్టి శ్రీధర్, పోలినాటి ప్రసాద్, పెట్టా శ్రీనివాసరావు, పితాని కష్ణమూర్తి, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లిడి సాయిలక్ష్మి, పార్టీ అనుబంధవిభాగాల మండల, పట్టణఅధ్యక్షులు, కన్వీనర్లు, మాజీ కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పండుగలు, ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



అమలాపురం కలెక్టరేట్, జూన్ 12: ప్రభాతవార్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా రాబోయే రోజుల్లో వివిధ ప్రాంతాలలో నిర్వహించబోయే పండుగలు, ఉత్సవాలు, మరియు ఊరేగింపులను ఎలాంటి వివాదాలకు తావులేకుండా, అత్యంత ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ?కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి శాంతి కమిటీ( పీస్ కమిటీ)సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీకు చెందిన పోలీసులు, అధికారులు, వివిధ మతాలు, కులాలు మరియు వర్గాల ప్రతినిధులతో కూడిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య సూచనలు చేశారు. ?పరస్పర గౌరవంతో జిల్లాలో శతాబ్దాలుగా ఉన్న మత సామరస్యాన్ని, కుల ఐక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఏ ఒక్కరి మనో భావాలు దెబ్బతినకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు.? ఊరేగింపులు, మైకులు సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసేటప్పుడు సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నిర్దేశిత సమయ పాలన పాటించాలన్నారు స్థానిక ఉత్సవ కమిటీలు పండుగల నిర్వహణలో స్థానిక పోలీసు రెవెన్యూ యంత్రాంగానికి పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. సోషల్ మీడియా లో వచ్చే వదంతులను నమ్మవద్దని సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా లేదా కుల, మత సంఘర్షణలకు దారితీసేలా ప్రవర్తించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.?జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు ఒకరి పండుగలను మరొకరు గౌరవిస్తూ, కోనసీమ సంస్కృతిని చాటి చెప్పాలని, ఏవైనా చిన్నపాటి సమస్యలు తలెత్తితే వాటిని శాంతి కమిటీ సభ్యులు ముందస్తుగా గమనించి అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు.?ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్, వైఖోశీ నైదియాదేవి వివిధ శాఖల ఉన్నతాధికారులు మరియు శాంతి కమిటీ సభ్య లు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ లో 81 వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే అయితాబత్తుల



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూన్12,ప్రభాతవార్త. అమలాపురం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం గా శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు శుక్రవారం ప్రజా దర్బార్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే స్వయంగా 81 వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసు కుని వాటిని త్వరితగతిన పరిష్కరించడానికే ఈ ప్రజా దర్బార్ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి బాధితులకు త్వరలోనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు మరియు అర్జీదారులు పాల్గొన్నారు.

# 'పిల్లి' నోరు అదుపులో పెట్టుకో..

## ఆవాకులు.. చవాకులు పేలితే చూస్తూ ఊరుకోం ఖబర్దార్

- సీఎం చంద్రబాబు పాలనను విమర్శించే అర్హత వైసీపీకి లేదు
- ప్రజా సంక్షేమమే మంత్రి సుభాష్ ధ్యేయం
- రాజకీయ భవిష్యత్తు కోసం స్థాయి మరచి మాట్లాడొద్దు
- ఆధారాలు లేని ఆరోపణలు చేతకానితనం కూటమి పార్టీ నాయకులు





రామచంద్రపురం, జూన్ 12 (ప్రభాత వార్త): నీకు సంస్కారం లేదు.. తండ్రి చాటు బిడ్డవు.. ఏక వచనంతో స్థాయి మరచి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నావ్.. పరిపాలన పై అవగాహన లేదు.. కేవలం వ్యక్తిగత స్వార్థంతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,ఆయన తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాసంశెట్టి సత్యం పై అవాకులు చవాకులు పేలుతున్నావ్.. ఇకపై చూస్తూ ఊరుకోం.. జాగ్రత్త అంటూ కూటమి పార్టీ నాయకులు రామచంద్రపురం వైసీపీ ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ,కంచుమర్తి బాబురావు,దంగేటి గౌరీ శంకర్, కాటే సుబ్రమణ్యం, జాస్తి విజయలక్ష్మి,దొమ్మలపాటి విజయలక్ష్మి, బల్ల లక్ష్మి, వజ్రపు రాజేశ్వరి తదితరులు మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ఇన్‌చార్జి పిల్లి సూర్యప్రకాశ్‌రావు మంత్రి సుభాష్,వాసంశెట్టి సత్యం పై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, ఆరోపణలకు ఆధారాలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు.ప్రతినిత్యం ప్రజలకు సేవ చేసే మంత్రి సుభాష్ కుటుంబం ఎక్కడ.. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసి కేసులు పెట్టించుకున్న మీరు ఎక్కడ అని ప్రశ్నించారు.అవగాహన లేమితో స్వార్థ రాజకీయాలు చేస్తున్నావని దుయ్యబట్టారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన, నియోజకవర్గంలో మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ప్రభుత్వంపై ప్రజల్లో అపోహలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా వైసీపీ పాలనను తిరస్కరించి కూటమికి అధికారం అప్పగించారని, దానిని "వెన్నుపోటు దినం"గా అభివర్ణించడం ప్రజా తీర్పును అవమానించడమేనని అన్నారు. ముందుగా వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మేలు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి హయాంలో జరిగిన "గొడ్డలిపోటు రాజకీయాల" గురించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గత ఐదేళ్లలో కల్తీ మద్యం, అక్రమ మైనింగ్, అప్పుల భారం కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని ఆరోపించారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. ప్రజలు చంద్రబాబు నాయుడు నాయకత్వంపై నమ్మకంతోనే కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని పేర్కొన్నారు. అక్రమాలు మీరు చేస్తూ.. కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదం.నియోజకవర్గ ప్రజలకు సహాయం చేయడం మంత్రి సుభాష్ కుటుంబానికి నిత్యకృత్యమని, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సమాజానికి సేవ చేయని వారు విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా డీఎస్సీ నియామకాలు చేపడుతుంటే వాటిపై కూడా తప్పుడు ఆరోపణలు చేయడం దురుద్దేశపూరిత చర్య అని పేర్కొన్నారు. యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు.గత రెండేళ్లలో రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారు రూ.250 కోట్లతో మంత్రి సుభాష్ అభివృద్ధి చేపట్టినట్లు వివరించారు. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, వైద్య, విద్యా రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని చెప్పారు. అభివృద్ధిపై డిబేటుకు సిద్ధమా అని ప్రశ్నించారు. గ్రామాల్లోకి వచ్చి చూస్తే అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు.ప్రజల తీర్పును గౌరవిస్తూ నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని, ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హితవు పలికారు ప్రజా సేవలో ముందున్న నాయకులను విమర్శించే ముందు తమ గత పాలనపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.ఈ మీడియా సమావేశంలో కూటమి పార్టీ నాయకులు కట్టా నాగేశ్వరరావు,లంక శ్రీను,మురళి, ఏసుదాసు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంతెనల నిర్మాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే...

## బ్రిడ్జి నిర్మాణాలను ప్రతిష్టాత్మకం గా తీసుకున్న ఎంఎల్ఏ ఆనందరావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూన్12,ప్రభాతవార్త. జిల్లా కేంద్రం అమలాపురం పట్టణం లో నానాటికీ పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అడుగులు వేస్తున్నారు.ఇందులో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతున్న వంతెనల (బ్రిడ్జిల) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.మొత్తం 7 వంతెనల నిర్మాణం ?పట్టణ పరిధిలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించడానికి ఎంఎల్ఏ ప్రతిష్టాత్మకంగా మొత్తం ఏడు వంతెనల నిర్మాణాలను ఎంఎల్ఏ చేపట్టారు.విభిన్న శాఖల సమన్వయంతో ఈ పనులు శరవేగంగా జరుగు తున్నాయి.?పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 5 వంతెనలు, రోడ్లు,భవనాల శాఖ ద్వారా 2 వంతెనలు నిర్మిత మవుతున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే ధ్యేయంగా ఈ నిర్మాణాలను చేపట్టడం జరిగిందని, నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ వంతెనల నిర్మాణం పూర్తయితే పట్టణ రూపురేఖలు మారడమే కాకుండా, వాహనదారులకు పెద్ద ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు.

**గాంధీనగర్ రోడ్డు 40 అడుగుల వెడల్పు నిధులు మంజూరు కు కలెక్టర్ అంగీకారం.....**

అమలాపురం పట్టణ పదో వార్డు గాంధీనగర్ రోడ్డు ను బై పాస్ కు అనుసంధానం చేయాల్సిన పరిస్థితి ఉందని అందుకోసం ఈ రోడ్డును నలభై అడుగులు చేయాలని అందుకు అవసరమై న నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆనందరావు కలెక్టర్ ను కోరారు. నిధులు మంజూరుకు కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో ఆక్రమణల తొలగించే ప్రక్రియ మొదలవుతుంది.
?ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో కలెక్టర్,ఎమ్మెల్యేలతో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పిఆర్ ఇఇ పులి రామకృష్ణా రెడ్డి,ఆర్ అండ్ ఇఇ రాము,?ఇరిగేషన్ ఇఇ శ్రీనివాస్ పిఆర్ ఇఇ లు అన్యం రాంబాబు రాజకుమార్,?ఇరిగేషన్ డిఇఇ జనార్ధన్,ఏఇ సత్యనారాయణ, రమేష్ హాజరయ్యారు,?పనుల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని, శాఖల మధ్య సమన్వయం లోపించకుండా చూసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

# గురుకుల పాఠశాల పై ఆందోళన వద్దు

## తెదేపా ఎస్సీ, బీసీ సెల్ నాయకులు స్పష్టం.



తాళ్లరేవు, జూన్ 12( ప్రభాతవార్త): మండలంలోని చొల్లంగి పేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల తొలగింపు పట్ల వస్తున్న వార్తలపై ఆందోళన అవసరం లేదని మండల టిడిపి ఎస్సీ, బీసీ సెల్ నాయకులు స్పష్టం చేశారు. గురుకుల పాఠశాల తొలగించి దాని స్థానంలో ఐఐటీ, నీట్ కోచింగ్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నట్లు వచ్చిన వార్తలు జరుగుతున్న ఆందోళనలపై శుక్రవారం పోలేకురు జక్కల వారి తోటలో లో ఎస్సీ, బీసీ సెల్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు జక్కల ప్రసాద్ బాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు దంగేటి అన్వేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్త భైరవమూర్తి, బీసీ సాధికార సమితి సభ్యులు పిల్లి సత్తిబాబు, మాజీ సర్పంచ్ దడాల బుజ్జిబాబు తదితరులు మాట్లాడారు. గురుకుల పాఠశాల అంశంపై ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తో చర్చించడం జరిగిందని ఆయన కలెక్టర్ తో మాట్లాడి ఎటువంటి ఇబ్బంది లేదని చెప్పారన్నారు. ఈ పాఠశాలపై వస్తున్న వదంతులను తల్లిదండ్రులు నమ్మొద్దని పాఠశాల యధాతథంగా కొనసాగుతుందని తెలిపారు. తమ పిల్లలను పాఠశాలకు ధైర్యంగా పంపించాలని కోరారు. గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ లో ఆర్ట్స్ కోర్సులతో పాటు, ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, ఎంపీఈసీ కోర్సులు ఏర్పాటు చేయడానికి అధికారులు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వాలని దడాల బుజ్జిబాబు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ, బీసీ సెల్ నాయకులు దున్నా మురళి, ఊడా రామకృష్ణ, దున్న ఎల్లారావు, వెంటపల్లి ఉమామహేశ్వరి, గంటా ప్రభావతి, జి. రమేష్ బాబు, కుడుపూడి దుర్గాప్రసాద్, వడ్లమూడి సతీష్, దున్నా సింహాద్రమ్మ, దున్నా గౌతమ్, గంటా గోపి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి మోటార్ సైకిల్ ర్యాలీ.



ముమ్మిడివరంజూన్ 12(ప్రభాతవార్త) ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్సీపీ ముమ్మిడివరం నియోజకవర్గ కోఆర్డినేటర్ పొన్నాడ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. స్థానికయిమ్స్ కాలేజ్ జంక్షన్ నుండి లాంప్ కాలేజ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు.మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలను సరిదిద్దడంతో పాటు అర్హులైన అభ్యర్థులందరికీ వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని ఇచ్చిన హామీని ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. పేదలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలం ఎప్పుడు పంపిణీ చేస్తారని నిలదీశారు. "సంపద సృష్టిస్తాం" అని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, కొత్త సంపద సృష్టించడం పక్కనపెట్టి ప్రజల సంపదను దోచుకుంటోందని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని మరిచిపోయి, అన్నీ అమలు చేశామని చెప్పడం కూటమి ప్రభుత్వ అబద్ధాల పరిపాలనకు నిదర్శనం అన్నారు.ఈ భారీ కార్యక్రమంలో పార్టీ సి ఈ సి మెంబర్ పితాని బాలకృష్ణ, నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్ , ఎస్ ఈ సి మెంబర్ కాశీ బాల మునికుమారి , పెన్మెత్స చిట్టిరాజు , బొంతు సత్య శ్రీనివాస్,నడింపల్లి సూరిబాబు రాజు , వల్లభని దొరబాబు, పెయ్యల చిట్టిబాబు , అక్కల శ్రీధర్ , కాశీ లక్ష్మణస్వామి , ఉంగరాల సంతోష్ , జడ్పీటీసీ సభ్యులు నేల కిషోర్ , కుడిపూడి శంకర్రావు కాడా గోవింద్ కుమార్ , పిన్నమరాజు వెంకటపతి రాజు , బొంతు శ్రీను , నల్లా నరసింహమూర్తి , జగతా బాబ్జి , రాయపు రెడ్డి జానకిరామయ్య, దొమ్మేటి శామ్యూల్ సాగర్ , ఎంపీపీలు కొలా బాబ్జి, మిరియం జ్యోతి, కోలాటి సత్యం కాశీ వెంకటరమణ , కాశీ రామకృష్ణ , గంధి సుధాకర్ కార్యదర్శులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు

**-వై. సి. పి జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ.**



రాజమహేంద్రవరం,జూన్12(ప్రభాత వార్త) కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన సిగ్గు సిగ్గు అని, ఇచ్చిన ఏ హామీ అమలు చేయలేదని ప్రజలు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ,రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డా" గూడూరి శ్రీనివాస్,జిల్లా పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి పేర్కొన్నారు రెండేళ్ల పాలనపై విజయోత్సవాలు చేసుకుంటున్న కూటమి ప్రభుత్వాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్ జంక్షన్ లో జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రూరల్ నియోజకవర్గ భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలు నాయకులు తరలివచ్చి ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వట్టి వాగ్దానాలు తప్ప కూటమి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఏ ఒక్క హామీని అమలు చేయకుండా బూటకపు హామీలతో డైవర్షన్ పాలిటిక్స్ తో నెట్టుకొస్తున్న ఈ ప్రభుత్వం గుట్టు రట్టు అయిందని, కూటమి ప్రభుత్వ డొల్లతనాన్ని ప్రజలు గుర్తించారని,అందుకే వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం పేరిట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుకు విశేష స్పందన లభించిందని వేణు తెలిపారు.


## అడ్డతీగల మండలంలో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి పర్యటన



అడ్డతీగల, జూన్ 12, ప్రభాతవార్త రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సుధాకర్ ప్రశాంత్ కుమార్ శుక్రవారం అడ్డతీగల మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని వీరవరం పంచాయతీ పరిధిలో గల మారకవరం గ్రామంలో పలు అభివృద్ధి పనులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రూ.60 లక్షలతో బహుళ ప్రయోజన భవనం పరిశీలన పీఎం జన్మన్ పథకం ద్వారా మారకవరం గ్రామంలో 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బహుళ ప్రయోజన భవనాన్ని ముఖ్య కార్యదర్శి పరిశీలించారు. ఈ భవనంలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ సెంటర్, సబ్ సెంటర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే, గ్రామస్థులు, మహిళా సంఘాల సభ్యులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు.కేంద్రంలో ఎంతమంది బాలబాలికలు ఉన్నారనే వివరాలను ఆరా తీశారు.ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న పాలు, గుడ్లు, చిక్కీలను లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు అందజేయాలని ఆదేశించారు.పిల్లలకు ఆటపాటలతో పాటు చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు.సబ్ సెంటర్ ద్వారా గ్రామ ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్షించారు.గ్రామంలోని గర్భిణీలు, బాలింతల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, సుఖప్రసవం జరిగేలా ఆశా వర్కర్లు ప్రత్యేక అవగాహన కల్పించాలని ఆదేశించారు.గ్రామంలో మహిళా సంఘాలు ఉన్నాయా, వారు ఎంత మొత్తంలో రుణాలు తీసుకున్నారు, వాటిని సకాలంలో చెల్లిస్తున్నారా లేదా అనే విషయాలపై అధికారులను ఆరా తీశారు.అధికారుల దృష్టికి గ్రామస్తుల సమస్యలు:సమావేశంలో మారకవరం గ్రామస్థులు ముఖ్య కార్యదర్శి దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు.గ్రామంలో నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించాలని, కరెంటు ఉండటంలేదని ఇంటింటికి కులాయి ద్వారా తాగునీరు అందుతుందని తెలిపారు గ్రామంలో హ్యాండ్ బోర్లు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గిరిజనులు చేస్తున్న వ్యవసాయ పనుల గురించి ఆరా తీసిన ముఖ్య కార్యదర్శి, ఈ ప్రాంతంలో రబ్బర్ తోటలు వేసుకోవాలని రైతులకు ఉచితంగా రబ్బర్ మొక్కలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా అందిస్తామని ప్రకటించారు.ఐటీడీఏ ద్వారా పిల్లలందరినీ పాఠశాలలకు పంపాలని, బడివయసు పిల్లలు బడిలోనే ఉండాలని ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించి ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. మౌలిక సదుపాయాల సమస్యలు ఉంటే ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ని సంప్రదించవచ్చని తెలిపారు.ఈ పర్యటనలో ముఖ్య కార్యదర్శి వెంట పిపిఓ, జనరల్ డిఎన్ఏ రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ షరీఫ్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాసరావు, తహసీల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, అర్జున్,ఏడీ ఈ ఈ సుబ్బారావు, శివ, పిఏఓ ఎల్ రాంబాబు, ఏఈఓ ఎస్ శ్రీనివాసరావు, ఏపీఎం అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పాలన ప్రజా దర్బార్ లక్ష్యం

**-వాడపాలెంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు**



కొత్తపేట, జూన్ 12(ప్రభాతవార్త) ప్రజా వినతులను తీసుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ ప్రజల వద్దకే పాలనను తీసుకువెళ్లడమే ప్రజా దర్బార్ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు అన్నారు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తేనే ప్రజల సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు శుక్రవారం వాడపాలెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది ఎమ్మెల్యే బండారు స్వయంగా ప్రజలతో మమేకమై వారి వద్ద నుండి వినతులు అర్జీలు స్వీకరించారు ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరగా ఉంటూ వారి అవసరాలు సమస్యలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో వెంటనే చర్యలు తీసుకోవాలనే సంకల్పాన్ని ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రతిబింబిస్తుందన్నారు కార్యక్రమంలో భాగంగా మొత్తం 24 వినతులు వచ్చాయి

# ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ..ఏఓ



మామిడికుదురు.జూన్ 12(ప్రభాతవార్త)ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా యూరియా మరియు డిఏపి ఎరువులు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి యస్.వి.వి.సత్యనారాయణ పేర్కొన్నారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రైతుల మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖరీఫ్ పంట నమోదు ఆధారంగా యూరియా,డిఏపి ఎరువుల పంపిణీ పై రైతు సంఘాలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, నీటి సంఘాలు,ఆత్మ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఎరువుల పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా రైతులకు అందించడమే ఏపీ ఎయిమ్స్ లక్ష్యమన్నారు.తహసీల్దార్ సీవస్ రాజు మాట్లాడుతూ పంట నమోదుతో పాటు రైతులు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు వివరాలను ఆధారంగా చేసుకుని డి.ఎ.పి, యూరియాలను అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్లు యాలి శ్రీనివాస్, కామిశెట్టి బాబ్జి, నీటి సంఘాల అధ్యక్షులు మద్దాల తమ్మన్న, కడలి కృష్ణ మోహన్, ఆత్మకమిటీ సభ్యులు, సహకార,నీటి సంఘాల సభ్యులు, రైతులు,గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు, ఎరువుల డీలర్లు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా రక్తదాన శిబిరం డాక్టర్ మహేష్ రెడ్డి



అడ్డతీగల, జూన్ 12, ప్రభాతవార్త అడ్డతీగల స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు.డాక్టర్ పి. మహేష్ రెడ్డిఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. మహేష్ రెడ్డి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం ఎంతో దోహదపడుతుందని అన్నారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు, ప్రసవ సమయాల్లో, మరియు అత్యవసర ప్రమాదాలకు గురైన రోగులకు రక్తం సకాలంలో అందడం ప్రాణాధారమని పేర్కొన్నారు.ఈ బ్లడ్ బ్యాంక్ సేవలు ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు.యువత, సామాజిక శ్రేయోభిలాషులు తమ పుట్టినరోజులు లేదా ఇతర శుభకార్యాల సందర్భాల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కనీసం 300 ఎంల్ రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన పిలుపునిచ్చారు.కౌన్సిలర్ నారే వాసుకౌన్సిలర్ నారే వాసు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల్లో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి, అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, నిరంతరం ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆకాంక్షించారు.శిబిరం ముఖ్య విశేషాలు:ఉత్సాహంగా పాల్గొన్న యువత: ఈ శిబిరంలో స్థానిక యువకులు, స్వచ్ఛంద సేవకులు, మరియు ఆసుపత్రి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.సేకరించిన రక్త నిల్వలను సురక్షితంగా రంపచోడవరం బ్లడ్ బ్యాంక్కు తరలించారు.రక్తదాతలందరికీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనూష, డాక్టర్ రేష్మ సుల్తానా, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కె. శేఖర్, ఎస్. పండు, కె. అరుణ, ల్యాబ్ టెక్నీషియన్లు, హాస్పిటల్ స్టాఫ్ నీలిమ, ఊహ, నర్సింగ్ సిబ్బంది, మరియు డి. సత్తిబాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రంలో జరుగుతున్నది ప్రజా పాలన

**-స్వర్ణాంధ్ర దిశగా సాగుతున్న ప్రస్థానం**



కొత్తపేట, జూన్ 12,(ప్రభాతవార్త) రెండేళ్ల క్రితం రాష్ట్రం ఎదుర్కొన్న పరిస్థితికి భిన్నంగా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాపాలన కనిపిస్తోందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి మండల టిడిపి అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు క్లస్టర్ కూ ఇన్చార్జ్ బూస్ భాస్కరరావు టిడిపి నాయకులు అద్దంకి చంటిబాబు లు అన్నారు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చిందన్నారు 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10 090 కోట్లతో తల్లికి వందనం అందించింది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 71 కోట్ల ప్రయాణాలకు అవరైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా రూ.8,985 కోట్లు అందించిందిఎన్టీఆర్ భరోసా కింద రూ.65 వేల కోట్లకు పైగా పింఛన్లు పంపిణీ చేసిందన్నారు 5.5 లక్షల ఇళ్లు పంపిణీ చేసి మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టే దిశగా చారిత్రాత్మక ముందడుగు వేసింది రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిని ఏపీ వైపు మళ్లించింది విశాఖలో గూగుల్ ఏ వన్ డేటా సెంటర్ అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ రాయలసీమలో సెమీకండక్టర్ డిఫెన్స్ పరిశ్రమలకు మార్గం సుగమం చేసిందన్నారు మరెన్నో కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజారంజక పాలన కూటమి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు

## లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం సద్వినియం చేసుకోవాలి.


**-నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా**



రాజమహేంద్రవరం సిటీ, జూన్ 12( ప్రభాతవార్త) అనధికారిక లేఔట్ లో గల ప్లాట్ లో భవన నిర్మాణం అనుమతులు మంజూరు చేయబడవని నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని అనధికారిక లేవట్లో కొనుగోలు చేసిన యజమానులు ప్రభుత్వం కల్పించిన లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పథకాన్ని సద్వినియోగం పరుచుకుని తక్షణమే ఆయా ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాల్సిందిగా కోరారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు పరిష్కారానికి గాను మోరంపూడి ఏవి అప్పారావు రోడ్డు లాలాచెరువు ప్రాంతాల్లో పర్యటించి ఇన్ ప్రిన్సిపల్ లేఅవుట్ పాట్రన్ పరిశీలించారు. ఈయన వెంట సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి ఎసిపి కొండలరావు టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## సూపర్ సిక్స్ అట్టర్ ప్లాప్ అయింది

**- రాష్ట్రంలో జెన్ జీ, కాక్రోచ్ ఉద్యమం ప్రారంభమైంది - అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు ప్రభుత్వం మోసం చేసింది - వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో మాజీ మంత్రి దాడిశెట్టి రాజా**



తుని, జూన్ 12,( ప్రభాతవార్త ) ఎన్నికలు మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని మాజీ మంత్రి,కాకినాడ జిల్లా వైసిపి అధ్యక్షుడు దాడిశెట్టి రాజా విమర్శించారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు చేపట్టిన 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు ' కార్యక్రమం తునిలో మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. తుని పట్టణంలోని రాజా కళాశాల మైదానం నుండి మెయిన్ రోడ్, గొల్ల అప్పారావు సెంటర్ మీదుగా చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, తుని నియోజకవర్గ వైసిపి నేతలు,కార్యకర్తలతో కలిసి దాడిశెట్టి రాజా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి రెండేళ్లు గడిచిందన్నారు. రెండేళ్ల కాలంలో మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని అడిగే ప్రజలను ప్రభుత్వం రెడ్ బుక్ పేరుతో బుకాయించడం, దబాయించడం తప్ప ఏమీ చేయలేదన్నారు. చంద్రబాబుకు, లోకేష్ కు ప్రభుత్వంలో ఉంటే రెడ్ బుక్ ఉంటుందని, 2029 ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడని అప్పుడు చంద్రబాబు రాజ్యాంగం మాటున దాకుంటారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని నిట్ట నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రజల్లో అసహనం పెరిగి జెన్ జీ లు, కాక్రోచ్లు, నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని తుని, తొండంగి, కోటనందూరు మండలాల వైసిపి కార్యకర్తలు, నేతలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో మండల స్థాయి యోగా పోటీలు



రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త రాజవొమ్మంగి సచివాలయం వద్ద శుక్రవారం మండలస్థాయి యోగా పోటీలను ఆయుష్ డా. ప్రసన్న, జడ్పీపాఠశాల పిడిలు పర్యవేక్షణలో నిర్వహించడం జరిగిందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. యోగాలో వివిధ ఆసనాలతో కార్యక్రమం సాగింది. యోగా వల్ల కలిగే ఉపయోగాలపై ప్రజల్లో మరింత అవగాహనను కల్పించాలని ఎంపిడిఓ అన్నారు. ఈ ఫోటీల్లో సచివాలయాల ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి శాంతి కల్యాణం...



సఖినేటిపల్లి జూన్ 12, ప్రభాత వార్త: డా బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం నందు బహుళ ద్వాదశి సందర్భంగా స్వామి వారి శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించినారు. వివాహం ఆలస్యం అవుతున్నవారు, వివాహం, విద్య ఉద్యోగాలు, ఆయురారోగ్యాలు కొరకు శ్రీ స్వామివారి కల్యాణం చేయించుకోవాలని, అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి కళ్యాణ క్రతువు లో పాల్గొని స్వామివారి అనుగ్రహంను పొందారని, ప్రధాన అర్చకులు, భక్తులు తెలిపారు. ప్రధాన అర్చకులు పి శ్రీనివాసకిరణ్ ఆద్వర్యములో పి శ్రీనివాసు నిర్వహణలో విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పాణిగ్రహణం, మాంగళ్య ధారణ, వైభవంగా భక్తుల గోవింద నామాలు మధ్య జరిగింది. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నాగ వరప్రసాద్, ఆచార్య, అర్చక, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు రామ రంగాచార్యులు, మధ్వాచార్యులు, పుల్లయాచార్యులు, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బారులో ప్రతీ సమస్య ప్రాదాన్యత క్రమం పరిష్కారం

**- ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి**



రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త ప్రజాదర్బారులో ప్రతీ సమస్య ప్రాదాన్యత క్రమం పరిష్కారం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం వట్టిగడ్డ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బారు కార్యక్రమంలో ప్రజలు నుండి వినతులను ఎమ్మెల్యే తీసుకొన్నారు. సమస్యలు లేని సమాజం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆమె అన్నారు. పలు సమస్యలపై సంభంధిత అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవీపట్నం, అడ్డతీగల మండలాల్లో లోతట్టు గ్రామంలో విద్యుత్ సరఫరా కల్పించాలని వచ్చిన అర్జీలపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల అనారోగ్యం పాలైన కింద్ర గ్రామానికి చెందిన కిలాడి నూకరాజుకి ముఖ్యమంత్రి సహాయనిధి రూ. 15 వేలు చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, జనసేన మండల అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, టిడిపి నాయకులు వానపల్లి చిట్టిబాబు, గొర్లె సీతాంబరం, తేజ, చలుమర్తి బన్ను, ఊటా చిన్నబాబు, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం..

**-అంబాజీపేటలో వైసీపీ నిరసన ర్యాలీ..**



అంబాజీపేట, జూన్ 12, (ప్రభాతవార్త): హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలు నీటి మీద రాతల్లా చెదిరిపోయాయని వైసిపి నియోజవర్గ సమన్వయకర్త గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు.అంబాజీపేటలో మండలశాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" భారీ నిరసన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మాయమాటలతో యువతను, మహిళలను, నిరుద్యోగులను దారుణంగా వంచించారని ఆరోపించారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ఒక్క రంగంలోనూ ప్రజా రంజక పాలన అందించలేదన్నారు. నియోజకవర్గ పరిశీలకులు చింతలపాటి శ్రీనివాసరాజు, సీఈసీ సభ్యులు పి.కె.రావు, రాష్ట్ర నాయకులు నేలపూడి స్టాలిన్ బాబు, మందపాటి కిరన్ కుమార్, ఎం.ఎం.శెట్టి,జక్కంపూడి వాసు,వాసంశెట్టి తాతాజీ,కొర్లపాటి కోటబాబులు మాట్లాడుతూ ప్రజలకు అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వెన్నుపోటు పొడవడం చంద్రబాబు నైజమన్నారు. వైసిపి రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనపై నిరసన వ్యక్తం చేస్తూ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని, ప్రజలకు మెరుగైన పాలన అదేవరకు వైసీపీ పోరాటం చేస్తుందన్నారు. అనంతరం అయినవిల్లి,మామిడికుదురు, అంబాజీపేట మండలాలకు చెందిన వందలాదిమంది నాయకులు, కార్యకర్తలతో మోటరు సైకిల్తో భారీ ర్యాలీ నిర్వహిస్తూ అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్ మీదుగా పి.గన్నవరం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, దొమ్మేటి సత్యమోహన్, మేడిశెట్టి శ్రీనివాస్, కొమ్ముల రాము, సూదాబత్తుల రాము,చేట్ల రామారావు, మైలా ఆనందరావు, కోట విజయరాజు, కోట బేబిరాణి, కుసుమ వరలక్ష్మి-శ్రీనివాస్, గోసంగి కుమారస్వామి, శీలం మోహనరావు, కుడుపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ లారీలపై కేసులు నమోదు .



రౌతులపూడి, జూన్ 12.(ప్రభాత వార్త) బారీ లోడు లతొ వెళుచున్న లారీలను శుక్రవారం మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించి సీజ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు నిబంధనలు పాటించని 16క్వారీ లారీ లపై కేసులు నమోదు చేసి,3లక్షల 36వేలు జరిమానా విధించినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సోనీ ప్రియ తెలిపారు. ఇదే దినం మైనింగ్ శాఖ అధికారులు నిర్వహించినతనికీ లలో రికార్డులు సక్రమంగా లేని 5వాహనాలు సీజేచేసినట్లు మైనింగ్ శాఖ అధికారి సత్య తేజ తెలియాజేశారు.ఈ కార్య క్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గౌరీ శంకర్,. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు

## బిఎల్వోలు,బిఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి.. తాసిల్దార్ చినబాబు..




అంబాజీపేట,జూన్ 12, (ప్రభాతవార్త): ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో బూత్ లెవెల్ అధికారులు (బీఎల్వో), బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఎ)లు పాత్ర కీలకమైందని, ఇరువురు సమన్వయంతో పని చేయాలని తహసీల్దార్ బి.చినబాబు అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో "సర్" ప్రోగ్రాంపై బీఎల్వోలు,బీఎల్ఎలకు శిక్షణా కార్యక్రమాన్ని ఆర్ఐ కె. ఏడుకొండలు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చినబాబు మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రోగ్రాంలో భాగంగా బీఎల్వోలు, బీఎల్ఎలకు ఈ నెల 14 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటి సందర్శనలు, 21 వరకు ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ,అనంతరం ఆగస్టు 20 వరకు క్లెయిములు, అభ్యంతరాల స్వీకరణ, జూలై 21 నుంచి సెప్టెంబర్ 18 వరకు నోటీసులు, విచారణలు, పరిష్కారాలు జరుగుతాయన్నారు. సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందన్నారు. ఇంటింటా సందర్శనలో బీఎల్వోలు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ, స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను విజయవతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి కో-కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, టిడిపి మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శులు గూడాల ఫణి, రవణం రాము,008 క్లస్టర్ ఇన్చార్జి గణపతి వీర రాఘవులు, వివిధ పార్టీలకు చెందిన బిఎల్ఏలు, బిఎల్వోలు పాల్గొన్నారు.

## తుని పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు పదిమంది కాంట్రాక్టు హోంగార్డులు

**- హోంగార్డుల నిర్వాహణా బాధ్యత తీసుకున్న డెక్కన్ కెమికల్స్ - నియామక పత్రాలు అందించిన ఎమ్మెల్యే దివ్య**



తుని, జూన్ 12,( ప్రభాతవార్త )తుని పట్టణంలో ప్రజల ప్రధాన సమస్యగా మారిన ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రించేందుకు తుని పట్టణ పోలీస్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో పదిమంది కాంట్రాక్టు హోంగార్డులను నియమించారు. తుని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యనమల దివ్య పాల్గొని కాంట్రాక్ట్ హోంగార్డులకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో వాహనాల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రించేందుకు పోలీస్ శాఖ ఉన్నత అధికారులను సంప్రదించి, డెక్కన్ కెమికల్స్ సహకారంతో పదిమంది కాంట్రాక్ట్ హోంగార్డులను నియమించడం జరిగిందన్నారు. పట్టణంలో ప్రధానంగా రద్దీ ఉండే ప్రాంతాలలో వీరితో ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం జరుగుతుందన్నారు. సహకరించిన పోలీసు ఉన్నతాధికారులకు, డెక్కన్ ప్రతినిధులకు ఎమ్మెల్యే దివ్య ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే దివ్య, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండి కె. వి. ఎల్. పి. రాజు, తుని పట్టణ సీఐ గీతా రామకృష్ణ, పట్టణ ఎస్సైలు విజయ్ బాబు, పాపారావు చేతుల మీదుగా కాంటాక్ట్ హోంగార్డులకు యూనిఫామ్ అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు యినుగంటి సత్యనారాయణ, కూసుమంచి శోభారాణి, మళ్ళ గణేష్, డెక్కన్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగుభూమి సంరక్షణతోనే భావితరాలకు నాణ్యమైన దిగుబడులు

**-ఖేత్ బచావో కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల పిలుపు**



కడియం ,జూన్ 12 ( ప్రభాతవార్త) సాగుభూమిని సంరక్షించుకోవడం ద్వారా మాత్రమే భావితరాలకు నాణ్యమైన పంట దిగుబడులు అందించగలమని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు పి.వి. శ్రీనివాస్, డి. సుధీర్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఖేత్ బచావో' కార్యక్రమం కడియం మండలం దుళ్ల రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ అధికారి పి.వి. శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రాంపాల్, మాధవన్, లక్ష్మీపతిలు రైతులకు మట్టి ఆరోగ్యం, పంటల ఉత్పాదకత పెంపుపై అవగాహన కల్పించారు. మట్టి నమూనాల సేకరణ విధానం, పరీక్షల ప్రాముఖ్యత, ఎరువుల వినియోగంపై రైతులకు, వ్యవసాయ విద్యార్థులకు క్షేత్రస్థాయిలో వివరించారు. ఒక హెక్టారు భూమిలో 10 నుంచి 15 ప్రాంతాల్లో జిగ్జాగ్ పద్ధతిలో మట్టి నమూనాలు సేకరించాలని, వరి పొలాల్లో 15 సెంటీమీటర్ల లోతులో 'వి' ఆకారంలో మట్టి తీసుకుని సమగ్ర నమూనాగా 500 గ్రాములు పరీక్షలకు పంపించాలని సూచించారు.మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వినియోగించాలని, మితిమీరిన రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వల్ల పంటలకు మేలు కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. ప్రతి సంవత్సరం మట్టి పరీక్షలు చేయించుకోవడంతో పాటు పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని సూచించారు. భూసారాన్ని పెంపొందించేందుకు సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటి జీవన ఎరువులను అవసరానికి అనుగుణంగా వాడాలని తెలిపారు. హైబ్రిడ్ వంగడాలతో పాటు స్థానిక, దేశీయ వంగడాల సాగు కూడా రైతులు చేపట్టాలని సూచించారు.అనంతరం రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో యూరియా ఎరువుల సరఫరాపై రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దుళ్ల గ్రామ రైతులు మురమండ సొసైటీలో యూరియా పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, గతంలో స్థానిక రైతు సేవా కేంద్రం ద్వారా సరఫరా చేసిన విధానం నిలిచిపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని వాపోయారు.దీనిపై స్పందించిన వ్యవసాయ అధికారి పి.వి. శ్రీనివాస్, ప్రభుత్వం అందించే పథకాలు, ఎరువులు అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సాంకేతిక సమస్యల కారణంగా కొందరు రైతుల వివరాలు ఆన్లైన్లో కనిపించడం లేదని, రెండు రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. అలాగే దుళ్ల రైతు సేవా కేంద్రం ద్వారానే ఎరువుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రపు కొండయ్య, కూటమి నాయకులు సూరపురెడ్డి భరత్, ముమ్మిడీ దేవి, కంటిపూడి శ్రీనివాస్, కాయల సత్యనారాయణ, తోకల రాంబాబు, రైతులు చిట్టూరి వెంకన్న చౌదరి, తోకల చంటి, తోట కుమార్, కంటిపూడి రాము, వారణాసి వెంకయ్య, ఏఈఓలు ప్రేమ్చంద్, కొత్తపల్లి పద్మజ తదితరులు పాల్గొన్నారు.


## వెన్నుపోటుకు రెండేళ్లు..

**-కూటమి ప్రభుత్వ మోసాలపై వైసీపీ నిరసన**




రావులపాలెం, జూన్ 12 (ప్రభాతవార్త) : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు. ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రావులపాలెంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రావులపాలెం డిగ్రీ కళాశాల గ్రౌండ్ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన చేపట్టారు. కార్యక్రమానికి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ మెగా డీఎస్సీ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, రైతులకు పెట్టుబడి సాయం, 50 ఏళ్లకే పెన్షన్ వంటి కీలక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని ఆరోపించారు. అలాగే మద్యం విధానం, గ్యాస్, వంటనూనె, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఇసుక, మట్టి సమస్యల కారణంగా నిర్మాణ రంగం సంక్షోభంలో పడిపోయిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయడానికే ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.

## ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన...




ఆత్రేయపురం, జూన్ 12,(ప్రభాత వార్త)భూసారాన్ని కాపాడుకుంటూ, అవసరానికి తగినట్లు, సరైన పద్ధతిలో రసాయనిక, సేంద్రియ ఎరువులను సమతుల్యంగా వాడటం ద్వార రైతులు అధిక దిగుబడు లు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి జె వి పట్టాభి రామయ్య అన్నారు.ఆత్రేయపురం వ్యవసాయ మందిరంలో శుక్రవారం జరిగిన ఆత్మ, వ్యవసాయ శాఖ సంయుక్తంగా కిసాన్ గోష్టి కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన (ఏపీఎఐఎంఎస్ )ద్వారా యూరియా, డి ఎ పి పంపిణి పై మండల వ్యవసాయ అధికారి జె వి పట్టాభి రామయ్య అవగాహన కల్పించారు. సమగ్ర ఎరువులు వాడకం, పచ్చి రొట్ట ఎరువులు, నానో, జీవన ఎరువులు వాడకం, వాటి ఉపయోగాల గురించి జిల్లా వనరుల కేంద్రం ఎ ఓ మనోహర్ కృష్ణ తెలియచేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆత్మ డైరెక్టర్ కుడప కృష్ణమూర్తి, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సెంట్రల్ డెల్టా నీటి సంఘశీ ఉపాధ్యక్షులు కరుటూరి నరసింహారావు, తహసీల్దార్ ఆర్. డి. రామచంద్ర మూర్తి, వెలిచేరు సొసైటీ అధ్యక్షులు నాగిరెడ్డి సత్యనారాయణ, వద్దిపర్రు సొసైటీ అధ్యక్షులు ముళ్ళపూడి కిషోర్,లొల్ల సొసైటీ అధ్యక్షులు మెడిద సత్తిబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సొసైటీ సి ఈ ఓ లు,రైతులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు 6లో



తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త


## నేడే ప్రభుత్వ యోగాంధ్ర 2026...



సఖినేటిపల్లి జూన్ 12, ప్రభాత వార్త: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది దేవస్థానం గ్రామంలో సముద్ర తీరంన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 2026 యోగాంధ్ర ను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించెదరు. మేనేజ్మెంట్ జిల్లా టూరిజం అధికారి అయోన్ హౌసేన్ పరవేక్షణలో ఈ యోగాంధ్ర కు సుమారు 500 మంది ప్రజలు హాజరవుతారని, వారికి కావలసిన పాయింట్లు ఏర్పాటు చేసినట్లు హౌసేన్ తెలిపారు, క్రిత సం.ల కంటే మిన్నగా యోగాంధ్రను చేయాలని ఎండోమెంట్ జిల్లా కమిషనర్ వి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అయుష్ వైద్యాధికారి శ్యామ్ సుందర్, డి ఎల్ పి ఓ విజయభాస్కర్, అసిస్టెంట్ కమిషనర్ ఎం కె టి వర ప్రసాద్, ఎంపిడిఓ కుమార్, విఆర్ఓ ప్రసాద్, సెక్రెటరీ, వివిధ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండలం ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు పంపిణీ



ఏలేశ్వరం , జూన్ 12, ప్రభాతవార్త: ఏలేశ్వరం మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు అనంతరం పునః ప్రారంభం అయిన సందర్భంగా విద్యా సంవత్సరం -2026 -27 కు సంబంధించి విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించారు.మొదటి రోజే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి చేతుల మీదుగా అందించారు. ఏలేశ్వరం మండలంలోని జె అన్నవరం, సి రాయవరం, తూర్పు లక్ష్మీపురం, లింగంపర్తి, సిరిపురం, పేరవరం, యర్రవరం, తిరుమలి, పెద్దనాపల్లి, గ్రామాలలో 16,జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు ఆయా తరగతుల పాఠ్య పుస్తకాలనుగొల్లపల్లి బుజ్జి, స్థానిక కూటమి నాయకుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్, భధవరం ఎంపీటీసీ , సుంకర సత్యనారాయణ,కొప్పల బుజ్జి, పసల సూరిబాబు, సూతి బాబులు, బస్వా ప్రసాద్, మైరాల కనకారావు, అలకారాజు, పలివెల శ్రీనివాస్, జగతాపు సూరిబాబు, పెంటకోట శ్రీధర్,ఆయా గ్రామాలకు చెందిన ఎన్డీఏ శ్రేణులు, స్కూల్ కమిటీ చైర్మన్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుపై వై సి పి సమరశంఖం

-భారీ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు.



అనపర్తి జూన్ 12 (ప్రభాతవార్త) చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు..! కదంతొక్కిన వై సి పి కార్యకర్తలు,అభిమానులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నియోజకవర్గ ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి భారీ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పిలుపు మేరకు, అనపర్తి నియోజకవర్గం - అనపర్తిలో నిర్వహిస్తున్న "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు భారీ నిరసన ర్యాలీ విజయవంతం అయింది.సూపర్-6 పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను రెండేళ్ళ గడిచినా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నిర్వహిస్తున్న భారీ నిరసన ర్యాలీల్లో భాగంగా అనపర్తి నియోజకవర్గంలోనూ భారీ నిరసన ర్యాలీ కొన సాగింది మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి దేవీచౌక్ వరకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దగాపడ్డ రైతులు...దగాపడ్డ మహిళలు...దగాపడ్డ యువత...దగాపడ్డ విద్యార్థులు...దగాపడ్డ ఉద్యోగులు...దగాపడ్డ పిల్లలు...అంటూ నినాదాలు చేశారు.అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ, చంద్రబాబు ప్రభుత్వం చేసిన వెన్నుపోటు, దగా, స్కాంలు, నెరవేర్చని హామీలపై ప్రజా తిరుగుబాటు గళమెత్తారు. అరెస్ట్ లు చేసినా... అక్రమాల వల్ల అన్యాయానికి గురైన అన్ని వర్గాల ప్రజలకు సంఘీభావం తెలియజేస్తూ నిరసన వ్యక్తం చేశారు.అనపర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేశారు.

## చేయూత రవికుమార్‌కు ఘన సత్కారం



కాకినాడ రూరల్, జూన్ 12 (ప్రభాతవార్త):వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే పురస్కరించుకుని స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్, కాకినాడ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కాకినాడ జిల్లా కలెక్టర్ హరింధ్ర ప్రసాద్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై.డి. రామారావు పాల్గొన్నారు . ఈ సందర్భంగా చేయూత చారిటబుల్ సొసైటీ వ్యవస్థాపకులు చేయూత రవికుమార్ ను సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు, తలసేమియా చిన్నారుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలకు, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు అందిస్తున్న సహాయ సహకారాలకు, అలాగే వ్యక్తిగతంగా 64 సార్లు రక్తదానం చేసినందుకు జిల్లా కలెక్టర్ హరీంధ్ర ప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, సెక్రెటరీ శివ ప్రసాద్ వైద్యులు, స్వచ్ఛంద సేవకులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పారదర్శకతకు రాజకీయ పార్టీలు సహకరించాలి

-తహసీల్దార్ వెంకట భాస్కర్



గొల్లప్రోలు,జూన్ 12 (ప్రభాత వార్త):ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని గొల్లప్రోలు తహసీల్దార్ వెంకట భాస్కర్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్ ప్రక్రియ పై శుక్రవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీలు,బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ వెంకట భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకే భారత ప్రతి ఓటరు విధిగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ పూర్తి చేసుకోవాలని తెలిపారు.జూన్ 15 నుండి జూలై 14 వరకు సెరోగేట్లు పాటు సాగే ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ లు వారి పరిధిలో ప్రతి గృహాన్ని సందర్శించాలని ఆయా రాజకీయ పార్టీల తరుపున వచ్చే బిఎల్ఏలు విరికి సహకారం అందించాలన్నారు. బిఎల్ఓ లు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడంతో వాటిని పూర్తి చేసిన తర్వాత తిరిగి తీసుకోవాలని కోరారు.ఈ ప్రక్రియలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా బి ఎల్ వో లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అర్హత గల ప్రతి ఒక్కరిని కొత్త ఓటర్ గా చేర్పించాలని కోరారు.2022 లో పాటు ప్రస్తుతం 2025 లో ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు నేరుగా సెల్ఫ్ మ్యాపింగ్ తీసుకోవాలన్నారు.మ్యాపింగ్ లో ప్రజలు ఏ విధానం క్రింద కు వస్తారో అవగాహన కల్పించి ప్రజలు సహకరించే విధంగా రాజకీయ పార్టీలు కృషి చేయాలని తహసీల్దార్ కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సాలెట్ రాజు, డిప్యూటీ తాసిల్దార్ సౌజన్య,ఆర్ఐ బాలకృష్ణ, జనసేన పార్టీ నుండి బలిరెడ్డి గంగ బాబు,బస చిట్టిబాబు,మామిడాల సూరిబాబు, జ్యోతుల శ్రీనివాస్,దొడ్డిపట్ల బాబులు,వినుకొండ అమ్మాజీ మేడిశెట్టి నాగమణి,పెనుగొండ సూరిబాబు,టిడిపి నుండి గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు,వైసిపి నుండి గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు చిట్టి మధు పోలారు విఆర్వోలు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరం ఎస్సైగా శ్రీనివాస్ నాయక్



సీతానగరం, జూన్ 12, (ప్రభాతవార్త) : సీతానగరం పోలీస్ స్టేషన్ ఎస్సైగా ఎల్. శ్రీనివాస్ నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనపర్తి నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి రాగా.. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన బి.రామ ప్రసాద్ అనపర్తి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైకు పలువురు నాయకులు, స్థానికులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యకర్తల జోలికొస్తే ఉపేక్షించంమాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



సీతానగరం, (రాజానగరం), జూన్ 12, (ప్రభాతవార్త): కూటమి ప్రభుత్వ నేతలు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలపై వేధింపులను మానుకోవాలని వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా హెచ్చరించారు. శుక్రవారం వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం ముగింపు సందర్భంగా రాజానగరంలో వైకాపా ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. సూర్యారావుపేట దుర్గమ్మ గుడి నుంచి ప్రారంభమైన ర్యాలీ సాయిబాబా ఆలయం, గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా వైఎస్ఆర్ విగ్రహం వరకు సాగింది. ఈ ర్యాలీకి కార్యకర్తలు వేలాదిగా తరలిరావడంతో రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన అబద్ధపు హామీలపై నిరసనగా రాజా ఆధ్వర్యంలో నేతలు జాతీయ రహదారిపై అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఏ విధంగా దోపిడీ చేయాలన్న లక్ష్యంగానే వారు పని చేస్తున్నారని ఆరోపించారు. ఈ దుర్మార్గపు పాలనపై పోరాటం సాగిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రెడ్ బుక్' పేరుతో కార్యకర్తలను వేధిస్తే ఊరుకునేది లేదని, తన సొంత ఆస్తులు అమ్మేసైనా కార్యకర్తలను కాపాడుకుంటానని స్పష్టం చేశారు. అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ వైకాపా పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ.. తాము అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం జనంలోనే ఉంటామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని, కొత్తగా ఎవరికీ పింఛన్లు ఇవ్వలేదన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయనందుకు కూటమి ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు...

-రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు..-సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వరరావు.



ఆత్రేయపురం, జూన్ 12,(ప్రభాత వార్త) ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న చౌక దుకాణాల్లో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో శుక్రవారం రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆత్రేయపురం మండలం సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వరరావు ఆత్రేయపురం గ్రామంలోని చౌక ధరల దుకాణం నెంబర్.1 రేషన్ షాపు, నెంబర్ 2 రేషన్ షాపులలో వీఆర్వో పరంజ్యోతితో కలిసి తనిఖీలు నిర్వహించారు. అనంతరం తాడిపూడి గ్రామంలో గల రేషన్ షాప్ డీలర్ పట్నాల నాగరాజు పిడిఎస్ బియ్యం బయట మార్కెట్ కు తరలిస్తున్నారన్న సమాచారం పై రేషన్ షాప్ లో వీఆర్వోతో కలిసి తనిఖీ చేసారు. స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. ఈ దాడుల్లో వ్యత్యాసలేమి జరగలేదని నిర్ధారించారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్ కు తరలిస్తే డీలర్ల పైన వ్యాపారుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చించారు.

## సూరంపేట మార్గాన్ని తవ్వేసిన రైల్వే శాఖ

-రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు,రైతులు -ప్రత్యామ్నాయం చూపకుండా పనులు చేపట్టడంపై స్థానికుల ఆగ్రహం




గొల్లప్రోలు,జూన్12(ప్రభాత వార్త) మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు పద్దచందాగా ఉంది సూరంపేట వాసుల పరిస్థితి.అసలే సరైన మార్గం లేక పకృతి వైపరీత్యాలతో అవస్థలు పడుతున్న అక్కడి ప్రజలకు రైల్వే ట్రాక్ పనుల పేరుతో దారి మార్గాన్ని తవ్వేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొల్లప్రోలు పట్టణ శివారు సూరంపేట రైల్వే ట్రాక్ అవతల ఉండడంతో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే బ్రిడ్జి (తూము) కింద ఉన్న మార్గం ద్వారానే రాకపోకలు సాగిస్తుంటారు. సూరంపేట ప్రజలతో పాటు సీతానగరం,చేబ్రోలు గ్రామాలకు చెందిన పంట పొలాలకు వెళ్లే రైతులు ఈ మార్గాన్నే వినియోగిస్తారు.తమ పంటను తెచ్చుకునేందుకు కూడా రైతులకు ఏకైక మార్గం ఇదే.మరో మార్గం ఉన్నప్పటికీ రైల్వే గేటు ఉండటంతో అది ఎప్పుడూ మూసే ఉంటుంది. రైతులు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఇటీవల ఆర్ఓబి నిర్మాణానికి రైల్వే శాఖ ప్రతిపాదించింది.ప్రస్తుతం ఇందుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో గొల్లప్రోలు రైల్వే స్టేషన్ సమీపంలో అదనపు ట్రాక్ నిర్మాణం కోసం రైల్వే అండర్ బ్రిడ్జి నుండి సూరంపేటకు వెళ్లే మార్గంలో త్రవ్వకాలు చేపట్టడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రజల ఇబ్బందులను సైతం పట్టించుకోకుండా రైల్వే శాఖ పనులు నిర్వహించడం పై స్థానికులు మండి పడుతున్నారు.ప్రత్యామ్నాయం చూపకుండా మార్గాన్ని తవ్వేయడమేటని ప్రశ్నిస్తున్నారు. మరో మార్గంలో రైల్వే గేట్ ఎప్పుడూ మూసే ఉంటుందని,వాడుకలో ఉన్న దారిని సైతం మూసివేస్తే పట్టణంలోకి ఎలా వెళ్లి రావాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆర్ఓబి నిర్మాణం చేపట్టే వరకు రైల్వే బ్రిడ్జి కింద నుంచి ఉన్న మార్గాన్ని యధావిధిగా పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.కాగా సూరంపేటకు వెళ్లే మార్గంలో రైల్వే శాఖ త్రవ్వకాలు జరుగుతున్న విషయం స్థానికులు జనసేన నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడి సూరిబాబు నేతృత్వంలో పలువురు నాయకులు సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.అయితే దారి మార్గంలో పెద్దపెద్ద గోతులు తవ్వి మెటీరియల్ రహదారికి అడ్డుగా వేయడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.రాత్రి సమయాల్లో అయితే పరిస్థితి ప్రమాదకరంగా ఉందని పలువురు తెలిపారు. మహిళలు,వృద్ధులు అయితే మార్గం ద్వారా వెళ్ళలేని పరిస్థితి ఉందంటున్నారు.

## కాకినాడ రూరల్ లోవైసీపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.




కాకినాడ రూరల్ జూన్ 12 ( ప్రభాతవార్త): మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యారని వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం కాకినాడ గ్రామీణశీలో మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్ళు కార్యక్రమం పేరిట శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను యువత, మహిళలు, రైతులకు చేసిన మోసాలపై తెలియజేశారు. మాజీమంత్రి కురసాల కన్నబాబు సారధ్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు మాజీమంత్రి క్యాంపు కార్యాలయం నుండి నాగమల్లి తోట జంక్షన్,సర్పవరం జంక్షన్ మీదుగా కాకినాడ రూరల్ ఎమ్మార్వో ఆఫీసు వరకు బైక్ ర్యాలీ తో తరలి వెళ్లి నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం వైసీపీ కార్యకర్తలు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్ గా "చందన"



తాళ్లరేవు, జూన్ 12( ప్రభాతవార్త): తాళ్లరేవు మండల డిప్యూటీ తహసీల్దార్ గా ఎన్. చందన శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ రీ సర్వే డీటీగా పనిచేసిన వీరబాబు బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో కాజులూరు మండల రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తున్న చందన ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఇక్కడ డీటీగా పనిచేస్తున్న సూరిబాబు పదోన్నతి పై వెళ్లడంతో ఇన్చార్జి డిటి గా చందన ను నియమించారు. ఈ మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజలకు మెరుగైన సేవలు అందజేయడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె అన్నారు.

## మండలంలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర పథకం



కె.గంగవరం,జూన్ 12, (ప్రభాతవార్త): కె గంగవరం మండలం లో ఉన్నటువంటి 12 హైస్కూలకు 63 ప్రైమరీ పాఠశాలలకు, ఒక అప్పర్ ప్రైమరీ పాఠశాలకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర పథకం ద్వారా 3558 విద్యార్థిని విద్యార్థులకు 19000 అచ్చు పుస్తకములు, నోటు పుస్తకములు మూడు జతల యూనిఫామ్, ఒకటవ తరగతి 216 మంది విద్యార్థిని విద్యార్థులకు విక్టోరియల్ డిక్షనరీలు పంపిణీ జరిగినట్లు ఎంఈఓ నాగరాజు,ఎంఈఓ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఆర్పీలు రమణ, వెంకన్న బాబు, వెంకటేశ్వరరావు,ప్రమీల, శాంతి సుధ,నాగరత్నం, రామకృష్ణ, బాబి,జానకి రామయ్య పామర్రు ప్రధానోపాధ్యాయులు వై ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై ఎమ్మెల్యే నానాజీ సమీక్ష



కాకినాడ రూరల్, జూన్ 12(ప్రభాతవార్త): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ కాకినాడ రూరల్ నియోజకవర్గం బూత్ లెవెల్ ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రూరల్ మండలం తిమ్మాపురం గ్రామం ప్రజ్ఞ ఫంక్షన్ హాల్ లో తిమ్మాపురం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని జనసేన పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ తో సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పంతం నానాజీ పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా హాజరైన బి.ఎల్.ఎ లతో సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా బాధ్యతలు చేపట్టి నేటికి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన అందిస్తున్న ప్రధాని మోదీ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపి గత రెండేళ్లలో రూరల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను వివరించారు. ప్రభుత్వ విజయాలను, ప్రగతిని బూత్ స్థాయిలోకి బలంగా తీసుకెళ్లడంలో బూత్ లెవెల్ ఏజెంట్స్ పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు.రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టబోయే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఎమ్మెల్యే బూత్ లెవెల్ ఏజెంట్లకు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసికట్టుగా సమన్వయంతో పనులు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణకు సంసిద్ధం: తహసీల్దార్ త్రినాధ్



తాళ్లరేవు, జూన్ 12( ప్రభాతవార్త ): కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) (ప్రత్యేక సమగ్ర సవరణ ) ప్రక్రియలో భాగంగా మండలంలో బిఎల్ఓ లను బిఎల్ఓ లను సమాయత్తం చేస్తున్నట్లు తహసీల్దార్ పి త్రినాధ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటికే బిఎల్ఓ లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈనెల 14 వరకు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. శిక్షణ పొందిన బిఎల్వోలు ప్రతి ఓటర్ దగ్గరికి వెళ్లి దరఖాస్తు పూర్తి చేసి ఓటును అప్డేట్ చేస్తారన్నారు. ఈనెల 15వ తేదీ నుండి జూలై 14 వ తేదీ వరకు ఇంటింటి ప్రక్రియ జరుగుతుందన్నారు. జూలై 21వ తేదీన ఓటర్ల జాబితా లిస్టు పోలింగ్ కేంద్రాల వద్ద ఉంచుతామన్నారు. జులై 21 నుండి ఆగస్టు 20 వరకు ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు స్వీకరించి సెప్టెంబర్ 18 వరకు పరిష్కారం చేస్తామన్నారు. సెప్టెంబర్ 22వ తేదీన ఫైనల్ ఓటర్ లిస్ట్ పబ్లిష్ చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు తన ఓటును అప్డేట్ చేయించుకోకపోతే ఓటు కోల్పోయే అవకాశం ఉందని కాబట్టి అప్రమత్తంగా ఉండాలని కోరారు. బిఎల్వోలు నమోదు చేసి అప్డేట్ చేసిన ఓట్లు మాత్రమే ఓటర్ లిస్ట్ లో ఉంటాయన్నారు.

## విద్యామిత్ర కిట్ల ను పంపిణీ చేసిన డీఈవో



కాట్రేనికోన, జూన్ 12 (ప్రభాతవార్త) మన బడి – మన పండుగ కార్యక్రమం లో భాగంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖధికారి పి. నాగేశ్వార రావు కాట్రేనికోన మండలం లోని బ్రహ్మ సమేధ్యం, కందికుప్ప ఉన్నత పాఠశాలలను శుక్రవారం సందర్శించారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్ లను విద్యార్థులకు అయన అందించారు. ఈ సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన బ్రహ్మ సమేధ్యం స్కూల్ హెచ్ఎం, సిబ్బందిని అభినందించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మెనూ ను పరిశీలించి,ఆహారం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.అలాగే చెయ్యేరు హై స్కూల్ లో హెచ్ఎం వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ చెల్లి సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నూతన పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎం.వెంకటరమణ,నంద్యాల సి ఎం,రాజు,మోర్త శ్రీనివాస వర్మ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యానాం డంపింగ్ యార్డ్ వద్దంటూ ఆందోళన



తాళ్లరేవు, జూన్ 12( ప్రభాతవార్త): యానం ఆంధ్ర సరిహద్దు పోలే కుర్రు పంచాయతీ తూర్పు పేట ప్రాంతంలో యానం అధికారులు ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఎస్సీ ,బీసీ సెల్ నాయకులు స్థానికులతో కలిసి ఆందోళన నిర్వహించారు. గ్రామానికి ఆనుకుని డంపింగ్ వ్యర్థాలు వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఈ సందర్భంగా అన్నారు. ఆ సమయంలో అక్కడికి యానం అధికారులు చేరుకోవడంతో గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ఇక్కడ డంపింగ్ వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని పుదుచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావుకు మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జక్కల ప్రసాద్ బాబు, పిల్లి సత్తిబాబు, దడాల బుజ్జిబాబు, ఊడా రామకృష్ణ, వెంటపల్లి ఉమామహేశ్వరి, దున్నా సింహాద్రమ్మ, మోర్త భైరవమూర్తి, దంగేటి అన్వేష్, దున్నా మురళి, గంటా గోపి, కుడుపూడి దుర్గాప్రసాద్, దున్నా ఎల్లారావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఉపాధి శ్రామికులకు మజ్జిగ పంపిణీ...



సఖినేటిపల్లి జూన్ 12, ప్రభాత వార్త: ఉపాధి కూలీ సంఘం ఆధ్వర్యంలో మోరి, మోరిపోడు గ్రామాల ఉపాధి శ్రామిక కూలీలకు ఏపీవో నాగప్రసాద్ చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ జరిగింది. వేసవికాలంలో ప్రభుత్వమే మానవతా దృక్పథంతో ఆలోచించి మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేయాలని, ఉపాధి కూలీలు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పర్తి నాని, కదలి శ్రీను, జనసేన పార్టీ నాయకులు అడ్డాల యేసు, ఉపాధి కూలీ సంఘం నాయకులు ముత్యాల శ్రీనివాస రావు, టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్, ఫీల్డ్ అసిస్టెంట్లు కె. అగస్టీన్ కుమార్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## శ్రీ బాల బాలాజీ స్వామి వారి హుండీ ఆదాయం రూ.49.57 లక్షలు



మామిడికుదురు.జూన్ 12(ప్రభాతవార్త) అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి వారి హుండీల ఆదాయాన్ని శుక్రవారం లెఖించారు. 73రోజులకు గాను హుండీల ద్వారా స్వామి వారికి రూ.49,57,839 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.రాంబాబు రెడ్డి తెలిపారు.దేవాదాయ ధర్మాదాయశాఖ తనిఖీదారు కె.రామలింగేశ్వరరావు పర్యవేక్షణలో హుండీల లెఖింపు కార్యక్రమం జరిగింది.ఆలయ ఉద్యోగులతో పాటు పలువురు సేవకులు పాల్గొన్నారు.

## టాయిలెట్లు, కాంప్లెక్స్ పరిశుభ్రతపై సిబ్బందికి ఆదేశాలు

-ప్రయాణికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న డీఎం-త్వరలోనే అడ్డతీగల రంపచోడవరం షటిల్ సర్వీసులు పునఃప్రారంభం



అడ్డతీగల, జూన్ 12, ప్రభాతవార్త గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సుచరిత మార్గరెట్ శుక్రవారం అడ్డతీగల బస్ కాంప్లెక్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కాంప్లెక్స్ ప్రాంగణాన్ని, ముఖ్యంగా ప్రయాణికుల టాయిలెట్లను స్వయంగా పరిశీలించారు. టాయిలెట్లు శుభ్రంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేసిన ఆమె, బస్ కాంప్లెక్స్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని అక్కడి సిబ్బందిని గట్టిగా ఆదేశించారు.అనంతరం, గోకవరం డిపోకు చెందిన బస్సులు వేళకు వస్తున్నాయా లేదా అని డీఎం స్వయంగా బస్ కాంప్లెక్స్‌లో ఉన్న ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో రంపచోడవరం వెళ్లే ప్రయాణికులు తమ గోడును డీఎం వద్ద వెళ్లబోసుకున్నారు. అమ్మా, మేము రంపచోడవరం వెళ్లడానికి రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. దయచేసి బస్సు సౌకర్యం కల్పించండి అని ప్రయాణికులు ఆమెను కోరారు.డీఎంప్రయాణికుల విజ్ఞప్తిపై డీఎం సుచరిత మార్గరెట్ సానుకూలంగా స్పందించారు. ఇదే విషయాన్ని ఇప్పటికే తాము పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఆమె తెలిపారు. ప్రయాణికుల ఇబ్బందులను తొలగించేందుకు మరికొద్ది రోజుల్లోనే ఆర్టీసీ షటిల్ సర్వీస్ బస్సులను పునఃప్రారంభిస్తామని ఆమె ప్రయాణికులకు హామీ ఇచ్చారు.అడ్డతీగల, రంపచోడవరం పరిసర ప్రాంతాల్లోని నాలుగు మండలాల ప్రజలు తమ జిల్లా కేంద్రమైన రంపచోడవరం వెళ్లడానికి ఈ షటిల్ సర్వీసులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు పేర్కొంటున్నారు. కాబట్టి ఉన్నతాధికారులు కూడా తక్షణమే స్పందించి, నిలిచిపోయిన ఈ బస్సు సర్వీసులను వీలైనంత త్వరగా పునఃప్రారంభించాలని నాలుగు మండలాల ప్రజలు పత్రికా ముఖంగా కోరుతున్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

-ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గాంధీ బాబు



రాజమహేంద్రవరం సిటీ, జూన్ 12( ప్రభాతవార్త) బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సహకరించాలని బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి ప్రధాన అవరోధమని 14 సంవత్సరాల లోపు పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు పి గాంధీ బాబు అన్నారు. శుక్రవారం ప్రపంచ బాల కార్మిక దినోత్సవం పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లోనే ఉందని వారిని పనుల్లో పెట్టుకోకుండా పాఠశాలలో చూడవలసిన బాధ్యత కుటుంబం పై ఉందని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని యజమానులు తల్లిదండ్రులు విద్యాసంస్థలు స్వచ్ఛంద సంస్థలు ప్రజలందరూ కలిసి పనిచేస్తేనే సామాజిక సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. పిల్లల హక్కులను పరిరక్షించడంలో ప్రతి పౌరుడు సామాజిక బాధ్యత అని అన్నారు. సహాయ కమిషనర్ బిఎస్ ఎం వల్లి మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కార్మిక శాఖ నిరంతరం చర్యలు చేపడుతుందని పరిశ్రమలు వ్యాపార సంస్థలు హోటల్ లో వర్క్ షాపు తదితర ప్రాంతాలు తనిఖీలు కొనసాగుతున్న పనిలో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రతినిధులు కార్మిక శాఖ అధికారులు బి కిషోర్ కుమార్ వి శేఖర్, పోలీస్ శాఖ అధికారులు వివిధ ప్రభుత్వ శాఖల ప్రతినిధులు స్థానిక కార్మికులు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల సక్రమ వినియోగానికి ప్రత్యేక యాప్..ఏవో ధర్మ ప్రసాద్..



అంబాజీపేట, జూన్ 12, (ప్రభాతవార్త):ఎరువుల సక్రమ వినియోగానికి సమస్య రాకుండా ప్రత్యేక యాప్ను రూపొందించారని,రాబోయే సార్వ సీజన్కు ఎరువులు బ్లాక్ మార్కెట్కు తరలకుండా జిల్లా వ్యవసాయశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మండల వ్యవసాయాధికారి కె. ధర్మప్రసాద్ అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎరువుల సరఫరా విధానంపై రైతులకు, ప్రజాప్రతినిధులకు, పీఏసీఎస్,ఆర్ఎస్కే సిబ్బందికి శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ ధర్మ ప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీఏఐఎమ్ఎస్ 2.0 యాఫ్ వినియోగం పై డీలర్లకు,సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ లాగిన్లో రైతు సేల్స్ ఆప్షన్ ఆధారంగా ఆధార్ నెంబర్ ఎంటర్ చేయాలన్నారు. ఓటీపీ ద్వారా వారికి యూరియా,డిఎపి ఎన్ని బస్తాల ఎరువులు అవసరం ఉందో దాని ప్రకారం డీలర్లు,ఆయా సొసైటీలు రైతులకు అమ్మకాలు చేయాలన్నారు. దీనిని అతి క్రమిస్తే చర్యలు తప్పవన్నారు. కాంప్లెక్స్ ఎరువులను బహిరంగ మార్కెట్ నుంచే రైతులు కొనుగోలు చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.మమత, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు,కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ గణపతి వీరరాఘవులు, సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబు, ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ పత్తి దత్తుడు,నీటి సంఘం డైరెక్టర్ యర్రా గణపతి, బికేఎస్ నాయకులు ముత్యాల జమీల్, దొంగ నాగేశ్వరరావు,ఉప్పుగంటి భాస్కరరావు, రైతులు దొమ్మేటి సాయికృష్ణ, పితాని ఆనందరావు, అరిగెల వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు బ్రతుకులను మార్చే జీవో. 3పై టిడిపి ప్రభుత్వం మౌనం ఎందుకు...

-ఆదివాసీ గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు



రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త గిరిజన ప్రాంతంల్లోని నిరుద్యోగ యువత భవిష్యత్తును నిర్ణయించే జీవో నెంబర్. 3 పై రెండేళ్ల పరిపాలన కాలంలో టిడిపి ప్రభుత్వం ఎందుకు స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోయిందో మౌనం వెనుక ఆంతర్యం ఏమిటో సమాధానం చెప్పాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు. లోతా రామారావు డిమాండ్ చేశారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మేలిన రమేష్ అధ్యక్షతన గిరిజన సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో మెగా డిఎస్సీలో 15, 941టీచర్ పోస్టులు భర్తీ, 21 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలను కల్పించబోతున్నామని అంటున్న ప్రభుత్వం జీ. వో. 3 పై ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో రెండేళ్ల పాలనలో గిరిజనుల ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెంచడానికి తీసుకొన్న చర్యలపై చెప్పాలన్నారు. జిల్లాలు మారినా ఐ. టీ. డి. ఏ పాలకవర్గ సమావేశాలను ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. గిరిజనులకు వంద శాతం ఉద్యోగ హక్కు కోసం ఏర్పడిన జీ. వో నెంబర్. 3 పై అధికారులు, పాలకులు స్పందించి స్పష్టత ఇచ్చే వరకూ గిరిజన నిరుద్యోగ యువత, ఆదివాసీ మేధావులు ఏకతాటిపై వచ్చిరాజీ లేని పోరాట ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జిల్లా నాయకులు మేలిన రమేష్, మణుగుల రాజు, మండల నాయకులు మేలిన మురళీ, లోతా శ్రీను, పోలిశెట్టి లోవరాజు, యం. వినోద్, యం. సురేష్ పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps